తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం




సంపుటి:02 సంచిక :249 హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి 22 ఆదివారం డిసెంబర్ 2024 పేజీలు : 12 వెల:రూ.5/-

Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur



## కువైట్ ఓ మినీ ఇండియా

### ప్రవాస భారతీయుల సమావేశంలో ప్రధాని మోడీ

**కువైట్,డిసెంబర్21తెలుగు వెలుగు:**

పశ్చిమాసియా దేశమైన కువైట్ లో ఇంత మంది భారతీయులను చూడటం చాలా ఆనందంగా ఉందని, ఇదో 'మినీ ఇండియా' లా కనిపిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. రెండు రోజుల కువైట్ పర్యటనకు వెళ్లిన ప్రధాని.. అక్కడి ప్రవాస భారతీయులతో నిర్వహించిన 'హలా మోదీ' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మీ అందరికీ భారత్ నుంచి ఇక్కడికి రావడానికి 4 గంటల సమయం పడితే.. ఓ భారత ప్రధాని ఇక్కడికి రావడానికి 4 దశాబ్దాల సమయం పట్టిందన్నారు. ప్రతి ఏటా వందలాది మంది భారతీయులు ఇక్కడికి వస్తున్నారని, అలా కువైట్ సమాజానికి భారతీయతను పరిచయం చేశారని మోదీ అన్నారు. భారతదేశ ప్రతిభ, సాంకేతికత, సంప్రదాయాలను మేళవించి కువైట్ నేలను భారతీయ నైపుణ్య రంగులతో నింపారని ప్రశంసించారు.

వివరాలు 2లో

## ఎక్సైజ్ పాలసీలో కొత్త ట్విస్ట్

### కేజ్రీవాల్ విచారణకు ఇడికి గవర్నర్ అనుమతి



**న్యూఢిల్లీ,డిసెంబర్21తెలుగు వెలుగు:**

వివరాలు 2లో

# మళ్లీ జీఎస్టీ బాదుడు..

### 148 పదార్థాలపై ప్రతిపాదిత మార్పులు



● యూజ్డ్ కార్లపై జీఎస్టీ పెంపు! ● పాత కార్ల అమ్మకాలపై 18శాతం జీఎస్టీ బాదుడు ● పాప్‌కార్న్‌పై కొత్త పన్ను రేట్లు..! ● 1,500 వరకు ఉన్న దుస్తులపై 5% జీఎస్టీ ● 1,500 నుండి రూ.10,000 వరకు వస్త్రాలపై 18% జీఎస్టీ ● 10,000 కంటే ఎక్కువ విలువైన బట్టలపై 28% జీఎస్టీ ● షూస్, వాచీలపై పన్ను రేటు 28%కి పెంచాలని సిఫార్సు ● ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ పై 5%కి జీఎస్టీ తగ్గించే యోచన ● సైకిళ్లు, క్యాన్సర్ ఔషధాలపై జీఎస్టీ 5%కి తగ్గించాలని సిఫార్సు ● ఈ ప్రొడక్ట్స్ పై పన్నుల్లో మార్పులు ● పలు వస్తువులపై పెరగనున్న జీఎస్టీ ● బడ్జెట్‌పై కేంద్రం కసరత్తు.. ● 2025-26 సంవత్సరానికి బడ్జెట్ రూపకల్పన ● రాజస్థాన్‌లో నిర్మలా సీతారామన్ అధ్యక్షతన సమావేశం



**న్యూఢిల్లీ,డిసెంబర్ 21తెలుగు వెలుగు:**

రాజస్థాన్ లోని జైసల్మేర్ లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన 55వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో బీమా ఉత్పత్తులకు జీఎస్టీ కి సంబంధించిన నిర్ణయంపై చర్చను వాయిదా వేశారు. అనంతరం పన్నుల ఫ్రేమ్ వర్క్ కు పలు అప్ డేట్స్ ను ప్రవేశపెట్టారు. 55వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో వివిధ రంగాలలో పన్ను రేట్లను సర్దుబాటు చేశారు. యూజ్డ్ కార్లు, ఎలక్ట్రిక్ వాహనాలపై చిన్న పెట్రోల్/డీజిల్ వాహనాలు, ఎలక్ట్రిక్ వాహనాలతో సహా పాత, ఉపయోగించిన కార్ల అమ్మకాలపై జీఎస్టీని 12 శాతం నుంచి 18 శాతానికి పెంచడానికి కౌన్సిల్ ఆమోదం తెలిపింది ఉప్పు, మసాలాలతో కూడిన పాప్ కార్న్ (అన్ ప్యాకేజ్డ్ అయితే) 5% జీఎస్టీని, ప్రీ-ప్యాకేజ్డ్ పాప్ కార్న్ పై 12% జీఎస్టీ, క్యారమెల్-కోటెడ్ పాప్ కార్న్ పై 18% పన్ను విధించాలని నిర్ణయించారు. ఫోర్టిఫైడ్ రైస్ కెర్నల్స్ తుది వినియోగంతో సంబంధం లేకుండా జీఎస్టీ రేటును మునుపటి 18% నుండి 5% కు తగ్గించారు. ఆటోక్లేవ్డ్ ఏరేటెడ్ కాంక్రీట్ (ఎసిసి) బ్లాక్స్: 50% కంటే ఎక్కువ ఫ్లై యాష్ ఉన్న ఏసీసీ బ్లాకులపై ఇప్పుడు జీఎస్టీ ని 18% నుండి 12 శాతానికి తగ్గించారు. వివిధ వస్తువులపై పన్ను రేట్లను హేతుబద్ధీకరించాలని %+ూవీ% సిఫార్సు చేసింది.

వివరాలు 2లో



## 24 గంటలు ఉచిత కరెంట్ ఇస్తే రాజీనామా చేస్తా

### మాజీ మంత్రి కేటీఆర్

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కేటీఆర్‌ల మధ్య మాటల యుద్ధం



**హైదరాబాద్,డిసెంబర్ 21 తెలుగు వెలుగు:**

శాసనసభలో రైతుభరోసాపై స్వల్ప కాలిక చర్చ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ మధ్య మాటల యుద్ధం చోటు చేసుకుంది. 24 గంటల విద్యుత్‌పై ఇద్దరి మధ్య తీవ్ర చర్చ జరిగింది. సభ వాయిదా వేసి అందరం నల్గొండ పోదాం.. ఈ రోజు ఒక్క లాగ్ బుక్కులో అయినా.. 24 గంటల కరెంట్ ఇస్తున్నట్లు చూపెడితే.. బీఆర్ఎస్ శాసనసభా పక్షం మొత్తం రాజీనామా చేస్తామని మంత్రి కోమటిరెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు. గతంలో 24 గంటల విద్యుత్ ఇవ్వలేదని మంత్రి కోమటిరెడ్డి సభను తప్పుదోవ పట్టించడం సరికాదు. బీఆర్ఎస్ పాలనలో సగటున 19.2 గంటల విద్యుత్ ఇచ్చినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కనే చెప్పారు. ఈ విషయాన్ని ఆయనను అడగాలని కాంగ్రెస్ సభ్యులకు సూచిస్తున్నాను. సభ వాయిదా వేసి నల్లగొండ జిల్లాకు వెళ్లి విద్యుత్ పరిస్థితులు పరిశీలిద్దాం. మంత్రి కోమటిరెడ్డి కోరినట్లు ఎలక్ట్రిసిటీ, మిషన్ భగీరథపై చర్చ పెట్టండి.. చర్చించడానికి సిద్ధంగా ఉన్నాం. నల్లగొండ జిల్లా అభివృద్ధిపై కూడా చర్చించేందుకు సిద్ధంగా ఉన్నాం. మరో పది రోజులు సమావేశాలు పొడిగించాలని కోరుతున్నాను. గతంలో జరిగిన తప్పులు ఎత్తిచూపితే మీకు ఇబ్బందిగా ఉంది. గతంలో చేపట్టిన ప్రాజెక్టులకు మాత్రం డబ్బా కొట్టడం సబబా..? అని కేటీఆర్ ప్రశ్నించారు.

### రైతులకు అండగా

## కాంగ్రెస్ ప్రభుత్వం

### అర్హులైన భూమి ఉన్న వారికే రైతుభరోసా

సంక్రాంతి తరవాత రైతుభరోసా అమలు చేస్తాం

గతంలోల ఆగా రాళ్లూ రప్పలకు, రోడ్లకు ఇవ్వలేం

బిఆర్ఎస్ హయాంలో 22,600కోట్లు అనర్హులకు చెల్లింపు

అసెంబ్లీలో వెల్లడించిన సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,డిసెంబర్21తెలుగు వెలుగు:**

రైతులకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. గతంలో మాదిరిగా కాకుండా అర్హులైన రైతులందరికీ భరోసా కల్పిస్తామని ప్రకటించారు. రైతు భరోసా అమలు విషయంలో ఎవరికీ ఎలాంటి అనుమానాలు వద్దన్నారు. రైతు భరోసా అంశంపై అసెంబ్లీలో జరిగిన స్వల్పకాలిక చర్చలో ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంతో ప్రేమ ఉందన్నారు. భూమి చుట్టూనే రైతు జీవితం, వారి కుటుంబాలు ఆధారపడి ఉన్నాయన్నారు. భూమినే నమ్ముకుని.. భూమినే అమ్మగా భావించి జీవనాధారం సాగిస్తున్నారన్నారు సీఎం రేవంత్ రెడ్డి. పెట్టుబడి సాయం కింద రైతును ఆదుకోవాలనే ఉద్దేశంతోనే రైతు భరోసా తెస్తున్నామన్నారు. గత ప్రభుత్వం.. బీఆర్ఎస్ పార్టీ హయాంలో... సాగులో లేని భూములు, రియల్ ఎస్టేట్ వెంచర్లు, రాళ్లు, రప్పలు, జాతీయ రహదారుల కింద పోయిన భూములు.. పరిశ్రమల్లోని భూములు ఇలాంటి వాటన్నింటికీ రైతు బంధు కింద.. అనర్హులకు కూడా డబ్బులు ఇచ్చారన్నారు. కేసీఆర్ హయాంలో 72 వేల కోట్లు రైతు బంధు కింద చెల్లిస్తే.. అందులో 22 వేల 606 కోట్ల రూపాయలు అనర్హులకే చెల్లించారన్నారు. ఈ 22 వేల 606 కోట్ల రూపాయలు బీఆర్ఎస్ పార్టీ నేతలు దోచుకున్నారన్నారు. ఇలాంటి తప్పిదాలు అన్నింటినీ సవరించి.. కొత్త విధానాలు రూపొందించి.. అర్హులకే రైతు బంధు సాయం అందించే విధంగా ప్రణాళిక రచిస్తున్నామన్నారు

వివరాలు 12లో

### రైతులకు సంకెళ్లు వేసిన

## చరిత్ర మీది

### కెటిఆర్‌పై మంత్రి సీతక్క విమర్శలు

**హైదరాబాద్,డిసెంబర్21తెలుగు వెలుగు:**



రైతులకు సంకెళ్లు వేసిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీదని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క మండిపడ్డారు. అసెంబ్లీలో రైతు బంధుపై చర్చ సందర్భంగా కౌలు రైతులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఆమె స్పందిస్తూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. అ÷-దదె ఇంట్లో ఉంటున్న వ్యక్తి యజమాని అయితే కౌలు రైతులకు రైతుబంధు ఎందుకు ఇవ్వాలి.. కౌలు రైతులకు రైతుబంధు ఇస్తామని నాడు మాట్లాడిన బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు

వివరాలు 12లో

### రైతుబంధుపై

## వాడీవేడీ చర్చ

### కెటిఆర్ తీరుపై విరుచుకుపడ్డ అధికార ఎమ్మెల్యేలు

పాలమూరును ఎండబెట్టిన ఘనులని జూపల్లి విమర్శలు

అభివృద్ధి నిరూపిస్తే రాజానామాకు సిద్ధమని సవాల్



**హైదరాబాద్,డిసెంబర్21తెలుగు వెలుగు:**

పాలమూరు ప్రాజెక్టులపై గత బిఆర్ఎస్ అబద్దాలుచెబుతోందని, ఒక్కరాకు నీరందించినట్లు నిరూపించినా రాజకీయ సన్యాసం తీసుకుంటానని మంత్రి జూపల్లి కృష్ణారావు హెచ్చరించారు.

వివరాలు 2లో

### ఫడ్నవీస్ వద్దే హోం..

## ఏక్ నాథ్ షిండేకు పట్టణాభివృద్ధి..!

తెలుగు వెలుగు ప్రతినిధి



మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ తన క్యాబినెట్ సహచరులకు శాఖల కేటాయింపు ప్రక్రియ పూర్తి చేశారు. రాష్ట్ర పాలనా వ్యవహారాల్లో కీలకమైన హోంశాఖ, లా అండ్ జ్యుడిషియరీ శాఖలను తన వద్దే ఉంచుకున్నారు. డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండేకు పట్టణాభివృద్ధి, గృహ నిర్మాణ శాఖలను కేటాయించారు.

వివరాలు 2లో

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిబింబం ప్రజల పక్షం

# సంపాదకీయం

### ఇ.వి.ఎం లు కాదు ..అసలు సమస్య

## తెలుసుకోవాలి

ఇ.వి.ఎంలపై సుప్రీంకోర్టులో మరో వ్యాజ్యం దాఖలయింది. దీనిపై జనవరి 20వ తేదీతో ప్రారంభమయ్యే వారంలో విచారణ జరగనుంది. న్యాయమూర్తి జస్టిస్ దీపాంకర్ దత్తా ఆధ్వర్యంలోని బెంచ్ విచారణ జరుపుతుందని శుక్రవారం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌ల ధర్మాసనం ప్రకటించింది. ఇదే తరహా ఉపశమనం కోరుతూ దాఖలైన పిటిషన్‌లను కోర్టు గతంలో తిరస్కరించిన విషయం తెలిసిందే. ఎన్నికల్లో తిరిగి బ్యాలెట్ పత్రాలను ప్రవేశపెట్టాలన్న పిటిషన్‌ను జస్టిస్ సంజీవ్‌ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం ఏప్రిల్‌లో తిరస్కరించిన సంగతి కూడా తెలిసిందే. మరోవైపు, ఎన్నికల విధానాలు, ఈవీఎంల స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రోసీజర్లలో అవకతవకలు జరిగాయని కాంగ్రెస్ పార్టీ, దాని మిత్రపక్షాలు ఆరోపిస్తున్నాయి. వాస్తవానికి, ఎన్నికల్లో ఓడిపోయిన ప్రతిసారి కాంగ్రెస్ పార్టీ ఈ అంశాన్ని తెరమీదకు తెస్తోంది. ఇటీవల హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా పరాజయం పాలైన తర్వాత కూడా అదే జరుగుతోంది. ఇ.వి.ఎం గురించి తన ఆందోళనా స్వరాన్ని పెంచింది. అయితే, ఎన్నికల సమగ్రతకు సంబంధించి ఈవీఎం అంశం ఒక్కటే లేదు. ఇంకా చాలా అంశాలున్నాయని కాంగ్రెస్ తెలుసుకోవాలి. వాటి పట్ల భారత ఎన్నికల సంఘం స్వచ్ఛంగా వుండాల్సిన అవసరముంది. వీటిపై మాట్లాడాల్సిన అవసరం చాలా ఉంది. వాస్తవానికి ఇ.వి.ఎం లను ఎలక్ట్రానిక్ ట్యాంపరింగ్ చేసే ముప్పు ఈ జాబితాలోకి రాదు. కాంగ్రెస్ ఓ తప్పుడు అంశంపై గొంతెత్తుతోంది. అది కూడా ఎంపిక చేసుకున్న అంశాలపైనే, అందులోనూ ఓడిపోయిన వాటిపైనే మాట్లాడుతోంది. ఇ.వి.ఎం లకు సంబంధించి అవకతవకల ముప్పు వుందని సూచించేలా పరోక్షంగా లేదా ముందుగానే ప్రోగ్రామింగ్ చేయడం ద్వారా ట్యాంపరింగ్ జరిగి వుంటుందన డానికి ఎలాంటి ఆధారాలు లేవని కాంగ్రెస్ నేతలే కొందరు బహిరంగంగా అభిప్రాయపడ్డారు. ఇద్దరు ప్రతిపక్ష నేతలు నేషనల్ కాన్ఫరెన్స్ నేత, జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, తృణమూల్ కాంగ్రెస్ నేత అభిషేక్ బెనర్జీ కూడా ఈ ఆరోపణలతో తమకు సంబంధం లేదని విడగొట్టుకున్నారు. ఇ.వి.ఎం లలో చాలా కచ్చితంగా, తెలివిగా అవకతవకలకు పాల్పడ్డారని భావించేందుకు వీల్లేదు. ఎందుకంటే, కొన్ని రాష్ట్రాల్లో బిజెపి విజయం సాధించింది, మరికొన్ని రాష్ట్రాల్లో ఓడిపోయింది. కాబట్టి ఇక్కడ ఆ లాజిక్ పని చేయడం లేదు. ఇదంతా కాకపోయినా 2024 సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి సంపూర్ణ మెజారిటీని సాధించలేకపోయింది. పైగా, ఈ ఫలితాలన్నీ మరీ ముఖ్యంగా హర్యానా, మహారాష్ట్ర, జార్ఖండ్ ఫలితాలు సామాజిక, రాజకీయ సమీకరణలు ఎలా పనిచేసినవో సరిగానే వివరించాయి. ఇ.వి.ఎం లలో అవకతవకల గురించి పదే పదే లేవనెత్తడం ద్వారా ఎన్నికల సమగ్రతకు సంబంధించిన నిజమైన, తీవ్రమైన అంశాలు వెనక్కి పోతున్నాయి. ప్రతిపక్షాల పోలింగ్ ఏజెంట్లు లేని పోలింగ్ బూత్‌లలో, ఒక పార్టీ ఆధిపత్యమే వున్న చోట ఇ.వి.ఎం లను ఎత్తుకుపోవడానికి గల అవకాశాలనేవి వాటిలో ఒకటి. పోలింగ్ ముగిసే సమయంలో చాలా చోట్ల పెద్ద ఎత్తున ఓటింగ్ శాతం నమోదు కావడంపై ప్రశ్నలు తలెత్తుతున్న నేపథ్యంలో ఇది సందర్భోచితమైన అంశంగా వుంది. ఈ ధోరణిని ఎన్నికల కమిషన్ సంతృప్తికరమైన రీతిలో వివరించడం లేదు. దీనికి తోడు పెద్ద ఎత్తున ఓటర్ల పేర్లు నమోదు కావడం, తొలగించడమనేది కూడా ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తోన్న ధోరణిగా వుంది.

ఎన్నికల కమిషన్ దీన్ని పెద్దగా పట్టించుకోనట్లు కనిపిస్తోంది. ఫిబ్రవరిలో ఎన్నికలు జరగనున్న ఢిల్లీలో, ముస్లిం ఓటర్ల పేర్లను ఎంపిక చేసి మరీ తొలగించినట్లు ఆరోపణలున్నాయి. యు.పి ఉప ఎన్నికల్లో, బిజెపికి వ్యతిరేకంగా ఓటు వేస్తారని ఊహించిన ఓటర్లను నిలువరించేందుకు పోలీసులు పక్షపాతంతో వ్యవహరించడం వివాదాస్పదమైంది. ఇక ఎన్నికల షెడ్యూలు అనేది మరో తీవ్రమైన అంశం. ఎన్నికల కమిషన్ దీనిపై పారదర్శకంగా వ్యవహరించడం లేదు. దేశంలో, రాష్ట్రాల్లో ఒకేసారి ఎన్నికలను నిర్వహించేందుకు సమాయత్తమవుతున్న దేశం ఇటీవల మూడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను రెండు విడతలుగా నిర్వహించింది. దీనివల్ల లబ్ధి పొందింది బిజెపి మాత్రమే. ఈ అంశాల్లో కొన్ని స్థానికమైనవి, మరికొన్ని బిజెపి, ప్రతిపక్షం మధ్య గల సామర్థ్య అంతరం భారీగా వుండడానికి సంబంధించినవి. మరికొన్ని ఎన్నికల కమిషన్ కోర్టులో వున్నవి. ఎన్నికల సమగ్రతకు సంబంధించిన వాస్తవిక అంశాలపై ప్రతిపక్షం దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరం వుంది. అంతేకానీ ఇ.వి.ఎం లపై భయాలు ఈ వాస్తవిక అంశాలను మరుగుపరిచేవిగా వుండకూడదు.

# మళ్లీ జీఎస్టీ బాదుడు..

మొదటి పేజీ తరువాయి

హానికరమైన పానీయాలు, పొగాకు ఉత్పత్తులపై పన్ను రేటును 28% నుంచి 35%కి పెంచాలని ప్రతిపాదించింది. అదేవిధంగా దుస్తులపై ప్రతిపాదిత కొత్త రేట్లు ఈ కింది విధంగా ఉండనున్నాయి. రూ. 1,500 వరకు ఉన్న దుస్తులపై 5% జీఎస్టీ, రూ.1,500 నుండి రూ.10,000 వరకు వస్త్రాలపై 18% జీఎస్టీ, రూ.10,000 కంటే ఎక్కువ విలువైన బట్టలపై 28% జీఎస్టీ, రూ.1,500 పైబడిన షూస్, రూ.25,000 పైబడిన వాచీలపై పన్ను రేటును 18% నుంచి 28%కి పెంచాలని సిఫార్సు చేసింది. నిత్యావసర వస్తువులపై పన్ను భారాన్ని తగ్గించాలని కూడా జీఓఎం సిఫార్సు చేసింది. ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ (20 లీటర్లు లేదా అంతకంటే ఎక్కువ)పై జీఎస్టీని 18% నుంచి 5%కి తగ్గించాలని ప్రతిపాదించారు. అదనంగా, రూ. 10,000 కంటే తక్కువ ఉన్న సైకిళ్లు, క్యాన్సర్ ఔషధాలపై జీఎస్టీ రేట్లను 12% నుండి 5%కి తగ్గించాలని సిఫార్సు చేసింది. విటమిన్లు, మినరల్స్ యాడ్ చేసిన బలవర్ధకమైన బియ్యం పై పన్ను రేటును 5 శాతానికి తగ్గించారు. తుది వినియోగంతో సంబంధం లేకుండా ఈ నిర్ణయం తీసుకున్నారు. స్విగ్గీ, జొమాటో వంటి ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్‌లపై పన్ను భారం తగ్గించారు, దీనివల్ల ప్రజలకు మరింత తక్కువ ధరలో ఆహార పదార్థాలు అందుబాటులోకి వస్తాయి. ఈ ప్లాట్‌ఫామ్‌లపై ప్రస్తుతం విధిస్తున్న 18 శాతం జీఎస్టీని (ఇన్‌పుట్ ట్యాక్స్ (క్రెడిట్‌తో కూడిన) 5 శాతానికి (ఇన్‌పుట్ ట్యాక్స్ (క్రెడిట్ లేకుండా) తగ్గించేందుకు ఫిట్‌మెంట్ కమిటీ ప్రతిపాదించింది. దీనిపై ఈ సమావేశంలో చర్చ జరుగుతుంది. 55వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశం: రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ అధ్యక్షతన, 55వ వస్తు సేవల పన్ను మండలి సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. బలవర్ధకమైన బియ్యం (ఫోర్టిఫైడ్ రైస్), ఫ్లేవర్డ్ పాప్‌కార్న్ వంటివాటిపై మొదట నిర్ణయాలు వెలువడ్డాయి. 50% కంటే ఎక్కువ ఫ్లై యాష్ కంటెంట్ ఉన్న ఆటోక్లేవ్ ఏరేటెడ్ కాంక్రీట్ బ్లాక్‌లపై జీఎస్‌టీని 18 శాతం నుంచి 12 శాతానికి తగ్గించారు. ఎలక్ట్రిక్ వెహికల్స్ సహా పాత ఉపయోగించిన కార్ల విక్రయాలపై జీఎస్‌టీ రేటును 12 శాతం నుంచి 18 శాతానికి పెంచడానికి కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. విటమిన్లు, మినరల్స్ యాడ్ చేసిన బలవర్ధకమైన బియ్యం పై పన్ను రేటును 5 శాతానికి తగ్గించారు. తుది వినియోగంతో సంబంధం లేకుండా ఈ నిర్ణయం తీసుకున్నారు. రెడీ-టు-ఈట్ పాప్‌కార్న్‌పై పన్నును కూడా కౌన్సిల్ సవరించింది. నాన్‌కీన్‌ల తరహాలో ఉప్పు, మసాలాలు కలిపిన పాప్‌కార్న్‌ను ప్యాకింగ్ లేబుల్ లేకుండా సరఫరా చేస్తే 5 శాతం చెల్లించాలి. అదే ఫుడ్‌ను ప్యాక్ చేసి లేబుల్‌తో సరఫరా చేస్తే 12 శాతం కట్టాలి. పంచదారతో కలిపిన పాప్‌కార్న్, కారామెల్ పాప్‌కార్న్‌లో ఉపయోగించే చక్కెర వల్ల ఈ రకాలను మిఠాయి కిందకు తీసుకువచ్చారు, 18 శాతం విధించారు. స్విగ్గీ, జొమాటో వంటి ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్‌లపై పన్ను భారం తగ్గించారు, దీనివల్ల ప్రజలకు మరింత తక్కువ ధరలో ఆహార పదార్థాలు అందుబాటులోకి వస్తాయి. ఈ ప్లాట్‌ఫామ్‌లపై ప్రస్తుతం విధిస్తున్న 18 శాతం జీఎస్టీని (ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌తో కూడిన) 5 శాతానికి (ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ లేకుండా) తగ్గించేందుకు ఫిట్‌మెంట్ కమిటీ ప్రతిపాదించింది. దీనిపై ఈ సమావేశంలో చర్చ జరుగుతుంది. దేశవ్యాప్తంగా ప్రజలు ఎదురు చూస్తున్న బీమాపై పన్ను రేటు తగ్గింపు అంశాన్ని కౌన్సిల్ మరోమారు వాయిదా వేసింది, ప్రజలను నిరాశకు గురి చేసింది. ఈ అంశంపై మంత్రుల బృందం భేటీలో ఏకాభిప్రాయం లేకపోవడంతో తదుపరి పరిశీలన కోసం బీమా అంశాలపై నిర్ణయాన్ని కౌన్సిల్ పోస్ట్‌పోన్ చేసింది. వాస్తవానికి, టర్మ్ పాలసీలు సహా వయోజనులు తీసుకునే ఆరోగ్య బీమా పాలసీలపై ట్యాక్సు రద్దు చేసేందుకు మంత్రుల బృందం ఓకే చెప్పింది. సాధారణ ప్రజలు తీసుకునే రూ.5 లక్షల లోపు హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీలపైనా జీఎస్టీని రద్దు చేయాలని, రూ.5 లక్షలు దాటిన హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీలకు ప్రస్తుతం ఉన్న 18 శాతం జీఎస్టీని కొనసాగించాలని నిర్ణయించింది. దీనిపై కౌన్సిల్ మీటింగ్ ప్రారంభంలోనే చర్చ జరిగినప్పటికీ, మరింత లోతైన చర్చ కోసం వాయిదా వేసింది. తీ గడియారాలు, పెన్నులు, బూట్లు, దుస్తులు వంటి విలాసవంతమైన వస్తువులపై ట్యాక్స్ పెంపు సహా 148 వస్తువులపై పన్ను రేట్ల హేతుబద్ధీకరణ ప్రతిపాదనలు చేశారు. ప్రస్తుతం 5 శాతం, 12 శాతం, 18 శాతం, 28 శాతంగా ఉన్న జీఎస్టీ శ్లాబ్‌లతో పాటు 35 శాతం ట్యాక్స్ స్లాబ్‌ను కూడా ప్రవేశపెట్టడం, హానికర ఉత్పత్తులకు 35 శాతం ట్యాక్స్ స్లాబ్‌ను వర్తింపజేయడంపై చర్చించారు. కూల్‌డ్రింక్స్‌తో పాటు దుస్తులపైనా పన్ను రేట్లలో మార్పులు చేసే ప్రతిపాదన కౌన్సిల్ దగ్గర ఉంది. రూ.1500 వరకు ఉండే రెడీమేడ్ దుస్తులపై 5%, రూ.1500- 10,000 విలువైన దుస్తులపై 18%, రూ.10,000 కంటే ఎక్కువ ధర ఉన్న దుస్తులపై 28% జీఎస్‌టీ విధించాలని ప్రతిపాదనపై, గడియారాలు, పెన్నులు, బూట్లు, దుస్తులు వంటి విలాసవంతమైన వస్తువులపై ట్యాక్స్ పెంపు సహా 148 వస్తువులపై పన్ను రేట్ల హేతుబద్ధీకరణ ప్రతిపాదనలు చేశారు. ప్రస్తుతం 5 శాతం, 12 శాతం, 18 శాతం, 28 శాతంగా ఉన్న శ్లాబ్‌లతో పాటు 35 శాతం ట్యాక్స్ స్లాబ్‌ను కూడా ప్రవేశపెట్టడం, హానికర ఉత్పత్తులకు 35 శాతం ట్యాక్స్ స్లాబ్‌ను వర్తింపజేయడంపై, కూల్‌డ్రింక్స్‌తో పాటు దుస్తులపైనా పన్ను రేట్లలో మార్పులు చేసే ప్రతిపాదన కౌన్సిల్ దగ్గర ఉంది. రూ.1500 వరకు ఉండే రెడీమేడ్ దుస్తులపై 5%, రూ.1500-10,000 విలువైన దుస్తులపై 18%, రూ.10,000 కంటే ఎక్కువ ధర ఉన్న దుస్తులపై 28% జీఎస్‌టీ విధించాలని ప్రతిపాదన చేశారు.కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరితో పాటు పలు రాష్ట్రాల, కేంద్రపాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు, ఆర్థిక మంత్రులు, కేంద్ర పరోక్ష పన్నులు, కస్టమ్స్ బోర్డు అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మంత్రుల బృందం మధ్య చర్చల తరువాత మరింత సమీక్ష అవసరమని పేర్కొంటూ బీమా సంబంధిత జీఎస్టీ మార్పులకు సంబంధించిన నిర్ణయాలను వాయిదా వేయాలని కౌన్సిల్ నిర్ణయించినట్లు వివిధ మీడియా నివేదికలు తెలిపాయి. దీనిపై మరింత చర్చ జరగాల్సిన అవసరం ఉందని కొందరు సభ్యులు చెప్పారు. మేము జనవరిలో మళ్లీ సమావేశమవుతాము" అని బీమాపై జీవోఎంకు నేతృత్వం వహిస్తున్న బీహార్ ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి చెప్పారు. శనివారం జరిగిన 55వ సమావేశంలో జీవిత, ఆరోగ్య బీమా ప్రీమియంలపై పన్ను రేట్లను తగ్గించే నిర్ణయాన్ని జీఎస్టీ కౌన్సిల్ వాయిదా వేసింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మరిన్ని సాంకేతిక చర్చలు అవసరమని కౌన్సిల్ సభ్యులు అంగీకరించారు. దీనిపై అదనపు చర్చల కోసం మంత్రుల బృందం ను నియమించింది. కాగా సమావేశానికి ఏపీ ఆర్కిక మంత్రి పయ్యావుల కేశవ్ కూడా హాజరయ్యారు. రాష్ట్ర ఆర్థిక అవసరాలు, ప్రాధాన్యతా రంగాలకు అవసరమైన నిధులు అంశంపై కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ కు పయ్యావుల వివరించారు. నదుల అనుసంధానం, పూర్వోదయ వంటి స్కీమ్ ల కేటాయింపుల్లో ఏపీకి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. "ఏపీలో రెండు వేల టీఎంసీల నీరు సముద్రం పాలవుతోంది. నీటిని సద్వినియోగం చేసుకుని రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడానికి ఏపీ సీఎం చంద్రబాబు పట్టిసీమ ద్వారా కృష్ణా-గోదావరి నదుల అనుసంధానం చేపట్టారు. ఇప్పుడు కృష్ణా-పెన్నా నదుల అనుసంధానం చేయాల్సి ఉంది. నదుల అనుసంధానం ద్వారా రాయలసీమ ప్రాంతానికి నీరు అందుతుంది. దేశంలోనే అతి తక్కువ వర్షపాతం నమోదయ్యే అనంతపురం జిల్లా రాయలసీమలోనే ఉంది. జైసల్మేర్ కంటే అనంతపురంలో తక్కువ వర్షపాతం నమోదవుతుంది. కేంద్రం కూడా నదుల అనుసంధానం పైన దృష్టి పెట్టింది. దీనిలో భాగంగా ఏపీలో నదుల అనుసంధానానికి నిధులు కేటాయించాలి. పూర్వోదయ స్కీంలో భాగంగా ఏపీ ప్రాజెక్టుల ద్వారా ఏపీకి రాయితీలు అందివ్వాలి. మౌలిక సదుపాయాలు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, మెట్రో రైలు వంటి ప్రాజెక్టులకు నిధులను ఈఏపీ ప్రాజెక్టులతో అనుసంధానించాలి. 90:10 పద్ధతిన పూర్వోదయ స్కీం నిధులను అందివ్వాలి.గ్రీన్ ఫీల్డ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యూనివర్సిటీ, ఏవియేషన్ యూనివర్సిటీ, సంప్రదాయేతర ఇంధన వనరులపై ప్రత్యేక యూనివర్సిటీ ఏర్పాటుకు రూ. 100 కోట్లు ఇవ్వాలి. రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు విభజన చట్టం మేరకు ఆర్థిక సాయం అందివ్వాలి. ఏపీలో చేనేత కార్మికులు ఎక్కువగా ఉన్నారు. ఐదు టెక్స్ టైల్ క్లస్టర్ల ఏర్పాటుకు నిధులివ్వాలి" అని పయ్యావుల కేశవ్ ఈ సమావేశంలో నిర్మలా సీతారామన్ కు విజ్ఞప్తి చేశారు.

## కువైట్ ఓ మినీ ఇండియా

మొదటి పేజీ తరువాయి

ఈ దేశ వైద్యరంగానికి భారతీయ వైద్యులు, పారామెడికోలే ప్రధాన బలమన్నారు. 'కువైట్ భవిష్యత్ తరాలను తీర్చిదిద్దడంలో భారతీయ ఉపాధ్యాయుల పాత్ర కీలకంగా మారింది. ఈ దేశ నేతలతో ఎప్పుడు మాట్లాడినా భారతీయుల గురించి ప్రశంసిస్తూనే ఉంటారు. రెమిటెన్సులను (విదేశీ కరెన్సీ) స్వీకరించడంలో భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా ఉంది. మీరంతా కష్టపడి పని చేయడం వల్లే ఈ ఘనత సాధ్యమైంది. భారత్, కువైట్ దేశాల అధికారిక సమ్మిళితానికి ఇరువైపులా ఉన్నాయి. ఈ రెండు దేశాలు కేవలం దౌత్యసంబంధాలే కలపడం లేదు. హృదయ సంబంధాలు కూడా దగ్గర చేస్తున్నాయి. ఇప్పుడే కాదు.. గతంలోనూ రెండు దేశాల మధ్య సంబంధాలు బాగుండేవి. కువైట్‌కు అవసరమైన మానవ వనరులు, నైపుణ్యం, సాంకేతికతను అందించడం లో భారత్ ముందంజలో ఉంది. రాబోయే కాలంలో ఈ రెండు దేశాలు కేవలం వాణిజ్యపరంగానే కాకుండా పరస్పర శ్రేయస్సు కోరుకునే భాగస్వాములు కూడా అవుతాయి. భారతదేశంలోని స్టార్టప్‌లు, సాంకేతిక కువైట్ అవసరాలకు అత్యాధునిక పరిష్కారాలను చూపించగలవు' అని మోదీ అన్నారు. కోవిడ్ -19 మహమ్మారి సమయంలో భారతకు లిక్విడ్ ఆక్సిజన్‌ను సరఫరా చేసిన కువైట్ ప్రభుత్వానికి ఈ సందర్భంగా మోదీ కృతజ్ఞతలు తెలిపారు.

## ఫడ్నవీస్ వద్దే హెూం..
## ఏక్ నాథ్ షిండేకు పట్టణాభివృద్ధి..!

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పన, పట్టణాభివృద్ధి ప్రణాళికలో ఈ రెండు శాఖలు కీలకం కానున్నాయి. అయితే, సీఎంగా తప్పుకున్నందుకు హోంశాఖ తనకు ఇవ్వాలని ఏక్ నాథ్ షిండే కోరినట్లు వార్తలొచ్చాయి.మరో డిప్యూటీ సీఎం, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) నేత అజిత్ పవార్‌కు ఆర్థిక అండ్ ప్లానింగ్, ఎక్సైజ్ శాఖలను కేటాయించారు. రాష్ట్ర ద్రవ్య విధానం, వనరుల సమీకరణలో ఈ శాఖలు కీలకం. అధికార మహాయుతి భాగస్వామ్య పక్షాలు బీజేపీ, శివసేన (ఏక్ నాథ్ షిండే), ఎన్సీపీ (అజిత్ పవార్) నేతలతో సంప్రదింపుల తర్వాత మంత్రులకు సీఎం ఫడ్నవీస్ శాఖలు కేటాయించారు. చంద్రశేఖర్ బావాంకులేకు రెవెన్యూశాఖ, రాధాకృష్ణ విఖే పాటిల్‌కు జల వనరులు, హసన్ ముష్రిఫ్‌కు వైద్య విద్యాశాఖ కేటాయించారు.

## ఎక్సైజ్ పాలసీలో కొత్త ట్విస్ట్

మొదటి పేజీ తరువాయి

వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎక్సైజ్ పాలసీ కేసులో ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను విచారించడానికి ఇడి కి ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా అనుమతి మంజూరు చేశారు. ఈ కేసులో కేజ్రీవాల్ విచారణకు అనుమతించాలని డిసెంబర్ 5న ఇడి గవర్నర్‌ని కోరింది. తాజాగా శనివారం గవర్నర్ సక్సేనా ఇడికి అనుమతిని మంజూరు చేశారు. కాగా, లిక్కర్ పాలసీలో ఆప్ నేతలు అవినీతికి పాల్పడ్డారని బిజెపి నేతలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఈ కేసుకు సంబంధించి ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియాలు జైలుకి వెళ్లారు. తిరిగి బెయిల్‌పై బయటకు వచ్చిన సంగతి తెలిసిందే. ఇక ఈ కేసులో కేజ్రీవాల్, సిసోడియా దాఖలు చేసిన పిటిషన్‌కు సమాధానమివ్వడానికి ఇడికి ఢిల్లీ హైకోర్టు శుక్రవారం అదనపు సమయం ఇచ్చింది.

## రైతుబంధుపై వాడీవేడీ చర్చ

మొదటి పేజీ తరువాయి

అబద్ధాలు చెప్పడంలో బీఆర్ఎస్ నేతలు ఆరితేరారని మండిపడ్డారు. నిజాలు చెప్పడానికి ధైర్యం కావాలన్నారు. పాలమూరును ఎండబెట్టి ఇవ్వాళ్ల నీతులు చెబుతున్నారని అన్నారు. దమ్ముంటే నిరూపిస్తే తాను రాజీనామా చేస్తానని అన్నారు. రైతులను మోసం చేసే వారి గురించి మాట్లాడుతున్నారని అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు కూడా కేటీఆర్ లక్ష్యంగా విమర్శలు గుప్పించారు. కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వలేమని చెప్పిన కెసిఆర్ ఇప్పుడు వారి గురించి కెటిఆర్ కన్నీరు ఒలకబోస్తున్నారని పెద్దపల్లి ఎమ్మెల్యే మండిపడ్డారు.కౌలురైతుల గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. మరో ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ కాళేశ్వరం పేరుతో కేసీఆర్ కుటుంబం దోచుకున్నారని, ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు గతంలో కట్టిన ప్రాజెక్టులే శరణ్యమయ్యాయని అన్నారు. అంతకుముందు రైతుభరోసాపై కెటిఆర్ మాట్లాడగా పలువురు సభ్యులు తీవ్ర విమర్శలు గుప్పించారు. కెసిఆర్ పాలనపై మండిపడ్డారు. సాగు విస్తీర్ణం పెరగాలనే ఉద్దేశంతోనే రైతుబంధు ఇచ్చామని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. శాసనసభలో ఆయన మాట్లాడుతూ.. '201920లో సాగు విస్తీర్ణం 141 లక్షల ఎకరాలుంది. 2020-21లో సాగు విస్తీర్ణం 204 లక్షల ఎకరాలని నివేదికలో చెప్పారు. రైతుబంధు ఇవ్వడం వల్లే సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. ఇదే విషయాన్ని ప్రభుత్వం ఇచ్చిన నోట్ స్పష్టం చేస్తోంది. 4.50 లక్షల మంది గిరిజనులకు పోడు పట్టాలు ఇచ్చాం. పోడు పట్టాలున్న గిరిజనులకు రైతుబంధు ఇస్తారా?. లేదా ప్రభుత్వం చెప్పాలి. రైతుబంధుకు కోతలు పెట్టే ఉద్దేశం ప్రభుత్వానికి ఉంది. లేకపోతే.. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి గురించి మంత్రి చెప్పేవారు కాదు. తెలంగాణలో పీఎం కిసాన్ సమ్మాన్ 20 శాతం మంది రైతులకే వస్తోంది. రైతుబంధు యథాతథంగా ఇస్తామంటే.. ఈ చర్చ ఎందుకు? పత్తి, కంది 8 నెలల పంట.. ఆర్థిక సాయం ఒక పంటకు ఇస్తారా? రెండు పంటలకు ఇస్తారా అనేది ప్రభుత్వం చెప్పాలి. పామాయిల్, మామిడి, ఉద్యాన పంటలకు రైతుభరోసా ఇస్తారా? 3 పంటలు సాగు చేసే రైతులకు మూడు విడతలుగా ఇస్తారా? మూడో పంటకు ఇవ్వాలని గతంలో రేవంత్ అన్నారు.అసెంబ్లీ సమావేశాలు పది రోజులు పొడిగించాలి. ఎలక్ట్రిసిటీ, ఇరిగేషన్, మిషన్ భగీరథపై చర్చ చేపట్టాలి. నల్గొండ జిల్లా అభివృద్ధిపై కూడా ఒకరోజు చర్చ చేపట్టాలి. గతంలో జరిగిన తప్పులు ఎత్తిచూపితే మీకు ఇబ్బందిగా ఉంది. గతంలో చేపట్టిన ప్రాజెక్టులకు మాత్రం డబ్బు కొట్టడం సబబా? భారాస హయాంలో 24 గంటల విద్యుత్ ఇవ్వలేదని తప్పుదోవ పట్టిస్తున్నారు. భారాస పాలనలో సగటున 19.2 గంటల విద్యుత్ ఇచ్చినట్లు ఉప ముఖ్యమంత్రి చెప్పారు. కాంగ్రెస్ పాలనలో 24 గంటలు ఇస్తున్నట్లు ప్రకటనలు గుప్పిస్తున్నారు. సభ వాయిదా వేసి నల్గొండ జిల్లాకు వెళ్లి పరిస్థితులు పరిశీలిద్దాం. 24 గంటల విద్యుత్ ఇస్తున్నట్లు చూపెడితే భారాస శాసనసభాపక్షం మొత్తం రాజీనామా చేస్తుంది. రైతుబంధు మీద కాంగ్రెస్ విపరీతమైన దుష్ప్రచారం చేసింది. రైతు బతుకును మార్చిన గేమ్ ఛేంజర్ రైతుబంధు' అని కేటీఆర్ అన్నారు.

# బిఆర్ఎస్ నాయకుల్లారా ఖబడ్దార్..!

**మంత్రి పొన్నం పై విమర్శలు మానుకోవాలి..**

**గుర్రం వాసు,జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్..**

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 21**

మంత్రి పొన్నం ప్రభాకర్ పై నిన్న బిఆర్ఎస్ నాయకులు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ నేడు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం లో జిల్లా యువజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గుర్రం వాసు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గుర్రం వాసు మాట్లాడుతూ.. పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ పారిపోలేదని కరీంనగర్ పార్లమెంటు పరిధిలో ఎక్కడైనా పోటీ చేసి గెలిచే దమ్ము ఉన్న వ్యక్తి అని నిరూపించిన గొప్ప వ్యక్తి అని అన్నారు. శాసనసభ లో కరీంనగర్ ఎంఎల్ఏ గంగుల కమలాకర్ మొదటిసారి అనే పదాన్ని ప్రస్తావించడం వారి రాజకీయ దిగజారుడు తనానికి నిదర్శనం అన్నారు. ఆనాడు మొదటిసారి ఎంపీ గా గెలిచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎంపీల ఫోరం కన్వీనర్ గా,ఈనాడు మొదటిసారి ఎంఎల్ఏ గా గెలిచి ప్రభుత్వంలో కీలక మంత్రి గా మరియు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కి ఇంచార్జి మంత్రిగా స్థానం పొందారు అంటే వారి పట్ల అధిష్టానానికి ఉన్న విధేయత, గౌరవం, గుర్తింపు అని అన్నారు. దీన్ని తోటి కరీంనగర్ బీసీ బిడ్డగా గర్వపడాల్సింది పోయి,అభినించాల్సింది పోయి ఓర్వలేని తనం తో విమర్శలు చేస్తున్నారన్నారు. ఎంపీ గా పొన్నం ప్రభాకర్ జిల్లాకి తిరుపతి రైలు, పాసుపోర్టు కేంద్రం, శాతవాహన యూనివర్సిటీ, కేంద్రీయ విద్యాలయం లాంటి అనేక అభివృద్ధి సాధించి పెడితే నాలుగు సార్లు గెలిచిన అని చెప్పుకొనే గంగుల కమలాకర్ ఈ నియోజకవర్గనికి ఒకటైన సాధించి పెట్టిందా అని ప్రశ్నించారు. బీసీ మంత్రిగా,పౌరసరఫరాల మంత్రిగా ఆనాటి ప్రభుత్వంలో గంగుల ఏ రోజైనా సొంతగా ఒక రివ్యూ కార్యక్రమం చెపిట్టిందా అని ప్రశ్నించారు. కరీంనగర్ పార్లమెంటు ఇంచార్జి గా పొన్నం ప్రభాకర్, ముందుండి నాలుగు ఎంఎల్ఏ సీట్లు సాధిస్తే, జిల్లా మంత్రిగా గంగుల ఉన్న దాంట్లో నుండి నాలుగు కోల్పోయే పరిస్థితి తీస్కొచ్చారన్నారు. అధికారం కోల్పోయిన నిరాశ లో టిఆర్ఎస్ నాయకులు ఏం మాట్లాడుతున్నారో వారికే సోయి లేదన్నారు. ఇకనైనా ఇలాంటి విమర్శలు మానుకోకపోతే జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ ఎంఎల్ఏ లను, నాయకులను తిరుగనియకుండా యువజన కాంగ్రెస్ తరుపున అడ్డుకుంటామని హెచ్చరించారు.కార్యక్రమం లో యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి శ్యామ్ సుందర్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శులు తాల్లపెల్లి శ్రీకాంత్, ఊకంటి అన్వేష్, కరీంనగర్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు అఖిలేష్, మనకొండూర్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు తొర్తి అరవింద్, కరీంనగర్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ బుర్ర రాహుల్, తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ అభివృద్ధిపై దమ్ముంటే చర్చకు రావాలి

**- మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి**

**- ప్రెస్ మీట్ లో బీఆర్ఎస్ నాయకులకు కాంగ్రెస్ నాయకుల ఓపెన్ సవాల్**

**తెలుగు వెలుగు ప్రతినిధి**

బొల్లారం అభివృద్ధిపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలను ఖండిస్తూ నేడు చర్చకు సిద్ధమేనా అంటూ బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి గారు ఓపెన్ సవాల్ విసిరారు. శనివారం బొల్లారంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, నాయకులతో కలిసి ఆయన ప్రెస్మీట్లో మాట్లాడారు. బీఆర్ఎస్ నాయకులు ఇటీవల ప్రెస్ మీట్ పెట్టి చేస్తున్న వ్యాఖ్యలను బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు తిప్పికొట్టే ప్రయత్నం చేశారు. మున్సిపాలిటీలో హరితహారం మొక్కలు ఎక్కడ నాటారని ప్రశ్నించారు. ఎంతమందికి పెన్షన్లు, రేషన్ కార్డులు అందించారని చెప్పాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీలో జరుగుతున్న రోడ్ల నిర్మాణ పనులు కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే జరుగుతున్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం కోల్పోయి సంవత్సరం గడిచిన స్థానిక బిఆర్ఎస్ నాయకులు అదే భ్రమలో ఉన్నారని ఎద్దేవా చేశారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని తెలుసుకోవాలన్నారు. అధికారం కోసమే రాజకీయాలు చేసే నాయకులని మండిపడ్డారు. అందుకోసం అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీలో మారడం స్థానిక నాయకులకు అలవాటేనన్నారు. ఇక మీ పప్పులు ఉడకవని హెచ్చరించారు. మూడో వార్డులో ఎక్కడ అభివృద్ధి జరిగిందో చెప్పాలని కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. వార్డులోని సమస్యలు కళ్ళకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. అస్తవ్యస్తంగా ప్రణాళిక లేకుండా రోడ్లను తవ్వి ఇష్టారాజ్యంగా వేస్తున్నారని ఎద్దేవా చేశారు. మున్సిపల్ అభివృద్ధిపై దమ్ముంటే రేపు ఉదయం తొమ్మిది గంటలకు పాత మున్సిపల్ కార్యాలయం ఎదుట గాంధీ చౌరస్తాలో చర్చకు రావాలని బీఆర్ఎస్ నాయకులకు సవాల్ విసిరారు. అనంతరం కౌన్సిలర్లు, మున్సిపల్ నాయకులు మాట్లాడుతూ... గత 30 సంవత్సరాల క్రితం ఏర్పడిన బీసీ కాలనీలో ఇప్పటివరకు అభివృద్ధికి నోచుకోలేదని స్పష్టం చేశారు. పది సంవత్సరాలుగా అభివృద్ధిలో ఉన్న పాలకులు వార్డు అభివృద్ధిపై దృష్టి పెట్టక పక్షపాత ధోరణి అవలంబించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం ఇప్పటివరకు మిషన్ భగీరథ పైప్లైన్ కనెక్షన్లు ఇవ్వకపోవడంలో ఆంతర్యం ఏమిటని సూటిగా ప్రశ్నించారు. సమస్యల నిలయాలుగా ప్రతి కాలనీ లో దయనీయ పరిస్థితులు నెలకొన్నాయని వాపోయారు. వీటికి బాధ్యులు ఎవరని





సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎస్సీ కాలనీ, బీసీ కాలనీ, గాంధీ నగర్, పోచమబస్తీ, జ్యోతి నగర్ కాలనీలలో మౌలిక వసతుల ఏర్పాటులో మున్సిపల్ పాలకవర్గం చిన్న చూపు చూసిందని ఆరోపించారు. రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. పాలకవర్గం అవలంబిస్తున్న తీరుపై ప్రజలు సరైన బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గోపాలమ్మ గారు, చంద్రయ్య గారు, నర్సింహారాజు గారు, నాయకులు లక్ష్మా రెడ్డి గారు, సంపత్ రెడ్డి గారు, శ్రీధర్ రెడ్డి గారు, మాజీ ఎంపీటీసీ రాజు గారు, రాజ్ గోపాల్ గారు, చంద్రారెడ్డి గారు, మాజీ వార్డ్ మెంబర్ భాస్కర్ గారు, చక్రపాణి గారు, రవీందర్ రెడ్డి గారు, శేఖర్ గారు, యువజన నాయకులు అబ్దుల్ బషీర్ గారు, ఇమ్రాన్ గారు, ప్రవీణ్ గారు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే తొలగించాలి

**కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలి..**

**ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్...**

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 21**

బిబీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే తొలగించాలని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి,ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నివాసంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై గొంతెత్తిన కేటీఆర్ పై కక్షగట్టి కేసులు పెట్టడాన్ని ఖండిస్తున్నామని ఆయన తెలిపారు. ప్రజా సమస్యలపై కొట్లాడే వారిపై కుట్ర పూర్వకంగా కేసులు పెట్టడం ప్రభుత్వానికి సంమజసం కాదన్నారు. మాజీ సీఎం కేసీఆర్ రైతులను రాజులను చేశాడని ఇప్పటి ప్రభుత్వం అందుకు భిన్నంగా ప్రవర్తిస్తుందన్నారు. లగచర్ల రైతులకు సంకెళ్లు వేయడం సోచనీయమన్నారు. లగచర్ల రైతులు భూములు ఇవ్వమని చెప్పినందుకే కక్షపూరితంగా కేసులు పెట్టి 35 రోజులపాటు జైల్లో పెట్టి ప్రభుత్వం వేదిస్తుందన్నారు. గురుకులాల్లో విషపూరిత ఆహారం వల్ల నిత్యం ఎక్కడో ఒకచోట విద్యార్థులు బలవుతున్నా, ప్రభుత్వం పట్టనట్టుగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఎన్నికల సమయంలో ప్రజలకు ఆరు గ్యారెంటీలు, 420 హామీలు ఇచ్చి ఏడాది పూర్తయిన నెరవేర్చకుండా సంబరాలు ఎందుకు నిర్వహిస్తున్నారని ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. ప్రజాపాలన సంబరాల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని అన్నారు. కేటీఆర్ ను అక్రమంగా అరెస్టు చేస్తే రాష్ట్రంలో కాంగ్రెస్ నేతలను ఒక్కరిని కూడా తిరగనియ్యమని శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్పర్సన్ గండె రాధిక శ్రీనివాస్, కౌన్సిపర్లు మారపెల్లి సుశీల, కేసిరెడ్డి లావణ్య, ముక్క రమేష్, మక్కపల్లి కుమార్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సంగెం ఐలయ్య, బిఆర్ఎస్ నాయకులు చింత శ్రీనివాస్, తొగరు శివ, సంపంగి రాజేందర్, కుమార్ యాదవ్, రమేష్ యాదవ్, దిల్ శ్రీనివాస్, మోరే మధు, రేణుక తదితరులు పాల్గొన్నారు.



# ఐకెపి ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ..

**మొక్కలు నాటుతున్న సీసీ జనాబాయ్ సి ఏ సంజీవరెడ్డి...**

**తెలుగు వెలుగు ప్రతినిధి టేక్మాల్ మండల్ డిసెంబర్ 21**

మెదక్ జిల్లా టేక్మాల్ మండల్ పరిధిలోని ఏలుపేట్ గ్రామపంచాయతీ లో నా మొక్క నా బాధ్యత కార్యక్రమంలో భాగంగా డాక్టర్ మహిళలకు మామిడి మొక్కలు ఇవ్వడం జరిగింది.ఎల్లుపేట వివో లో నా మొక్క నా బాధ్యత మరియు ఇన్సూరెన్స్ గురించి మీటింగ్ పెట్టి చెప్పడం జరిగింది మరియు గ్రూప్ సభ్యులకు మామిడి మొక్కలు పంపిణి చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో ఏ పి యం రామకృష్ణ సార్ మరియు సిసి జానబాయి మరియు సిసి ఇందిర మరియు సిఏ సంజీవరెడ్డి మరియు ఓబి లు మరియు గ్రూప్ సభ్యులు పాల్గొనడం జరిగింది.



# అన్నపురెడ్డిపల్లి లో ఘనంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు......

**అన్నపురెడ్డిపల్లి డిసెంబర్ 21 (తెలుగు వెలుగు ప్రతినిధి)**

అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ నందు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకొని జన్మదిన వేడుకలను జరిపారు ....ఈ కార్యక్రమంలో అన్నపురెడ్డిపల్లి మండల జగన్ అన్న అభిమానులు మరియు దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు..



# మైలారం పాఠశాలలో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్

## మైలారం పాఠశాలలో ఆహారోత్సవం.

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబరు 21**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ప్రతి నెలలో మూడవ శనివారం నిర్వహించే తల్లిదండ్రుల సమావేశం లో భాగంగా శనివారం రోజున గన్నేరువరం మండలంలోని యు.పి.యస్. మైలారం పాఠశాలలో తెలంగాణ ఆహారోత్సవం నిర్వహించుకోవడం జరిగింది. పౌష్టికాహార విలువలు, స్థానికంగా దొరికే పండ్లు, ఆహార పదార్థాలను వాడడం వాటి లాభాల గురించి తెలియపరుస్తూ పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు విరివిగా వాడాలని మంచి ఆహారపు అలవాట్లను గురించి తల్లిదండ్రులకు తెలియజేయడం జరిగింది. పిల్లలు రకరకాల ఆహార పదార్థాలను ప్రదర్శించడం విశేషం. ఆహార పదార్థం పేరు, దాని తయారీ, దాని వల్ల లాభాలు మొదలగు అంశాలు తెలియజేయడం తో పాటుగా రకరకాల ఆహార పదార్థాలను తీసుకొచ్చిన పిల్లలను మరియు తల్లిదండ్రులను అభినందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ ప్రేమలత, ఇన్ చార్జ్ ప్రధానోపాధ్యాయులు అమర్నాథ్, ఉపాధ్యాయ సిబ్బంది రాం.రాజయ్య, ప్రణీత, మహేష్, సునీత మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ సదాశివపేట లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

**(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )**

ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్రాంత జిల్లా ఉప విద్యాధికారి రుక్మారెడ్డి సార్ మరియు గవర్నమెంట్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుమలత మేడం గారు విచ్చేసినారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటుచేసిన గణిత నమూనా ప్రదర్శనలను వీక్షించి ప్రథమ మరియు ద్వితీయ గణిత ప్రాజెక్టులను ఎంపిక చేసినారు. జాతీయ గణిత దినోత్సవం పురస్కరించుకొని వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కూడా శ్రీనివాస రామానుజన్ గారిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలకు చేరవలసిందిగా సూచించారు మరియు విజేతలకు బహుమతులు మరియు ప్రశంస పత్రాలను అందజేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో స్కూల్ వైస్ చైర్మన్ కూచి శ్రీనివాస్ ,కరస్పాండెంట్ రఘు వర్ధన్ రెడ్డి, డైరెక్టర్ అమరేందర్ రెడ్డి, ప్రిన్సిపల్ శ్రీమతి ప్రణీత రెడ్డి ,స్కూల్ టీచర్లు మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది







# అపన్న హస్తం కొరకు ఎదురు చూపు

**తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్ రూరల్ డిసెంబర్ 21**

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ కేంద్రానికి చెందిన జంగిలి సుదర్శన్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై తన కాలు మోకాలు చిప్ప చితిలిపోగా, శస్త్ర చికిత్స చేశారు. మళ్లీ రెండు నుండి మూడుసార్లు ఆపరేషన్ చేయవలసి ఉందని, చేసినప్పుడల్లా లక్షకు పైగా డబ్బులు ఖర్చు అవుతాయని సుదర్శన్ వాపోయాడు. డ్రైవర్ పనిచేసుకొని కుటుంబాన్ని సాదే సుదర్శన్ మంచం మీద నుంచి లేవలేని స్థితిలో ఉన్నాడు. రెక్కాడితే గాని డొక్కాడని స్థితిలో ఆయన పరిస్థితి ఉంది. ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న ఈ కుటుంబం దాతల సహాయం కోసం ఎదురుచూస్తోంది. సహాయం చేయదలచిన వారు %ఫ్రాష్ట్రశీఅవూవ% ద్వారా 9573967770 నంబర్‌కు ఆర్థిక సహాయం అందించవచ్చు. సహృదయులైన దాతలు ముందుకు వచ్చి, సుదర్శన్ కు సహాయం చేయగలరు.



# రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య గారిని ఘనంగా సన్మానించిన

**కాంటెస్టెంట్ ఎమ్మెల్యే,ఎంపీ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్.**

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

హైదరాబాద్, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య గారి కార్యాలయంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆర్ కృష్ణయ్య గారిని, జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ గారిని శాలువాతో ఘనంగా సన్మానించిన కాంటెస్టెంట్ ఎమ్మెల్యే,ఎంపీ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ఆర్ కృష్ణయ్య గారి ఉద్యమ బాటను స్ఫూర్తిగా తీసుకొని ప్రజాస్వామాన్ని కాపాడడంలో విద్యా సంఘాల నేతలు, కుల సంఘాల నేతలు, మహిళా సంఘాల నాయకురాలు, బీసీ సంఘాల నాయకులు అందరూ కలిసికట్టుగా ఏకతాటిపై నడుస్తూ ప్రజా హక్కులను కాపాడుతూ ఉద్యమాలను విజయవంతం చేయాలని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని అందరికీ పేరుపేరునా తెలియజేశారు. ఈ యొక్క సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు నందగోపాల్ గారు, రామకృష్ణ, ఉదయ్ కుమార్ నేత, భూపేష్ సాగర్, నీలం వెంకటేష్, రవి, అంజి మరియు అధిక సంఖ్యలో వివిధ జిల్లాల నాయకులు పాల్గొన్నారు



**కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా**

# రాజీనామా చేయాలి.

**అంగిరేకుల నరసయ్య. తిమ్మిడి హనుమంతరావు డిమాండ్**

**తెలుగు వెలుగు కూసుమంచి డిసెంబర్ 21**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అవమానకరంగా మాట్లాడిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలి. అంగిరేకుల నరసయ్య. తిమ్మిడి హనుమంతరావు డిమాండ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై పార్లమెంట్లో బిజెపి నేత హెూం మంత్రి అమీషా చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ ఖమ్మం జిల్లా తిరుమల పాలెం మండలం, బచ్చోడు గ్రామంలో అఖిలపక్షం పార్టీల ఆధ్వర్యంలో ఈరోజు కేంద్ర హెూం మంత్రి అమిత్ కేంద్ర మంత్రివర్గం నుండి భర్త రఫ్ చేయాలని అంబేద్కర్ సెంటర్లో హెూం మంత్రి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది.సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, సిపిఎం, కాంగ్రెస్. టిఆర్ఎస్. ఎమ్మార్పీఎస్ తదితరుల పార్టీల నాయకులు పాల్గొని మాట్లాడినారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని పదేపదే అవహేళన చేస్తూ మాట్లాడిన అమిత్ షా అని కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు తిమ్మిడి హనుమంతరావు. సిపిఎం జిల్లా నాయకులు అంగిరేకుల నరసయ్య మాట్లాడుతూ పై విధంగా అన్నారు.జైశ్రీరామ్ అంటే అందరూ స్వర్గానికి పోతారని మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్న బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని వారన్నారు.ఈ కార్యక్రమంలో జక్కుల యాదగిరి. పల్లె మల్లయ్య. గుజ్జ రామకృష్ణ. పులిపలుపుల సుధాకర్. అంగిరేకుల రమణ గుజ్జ రాంబాబు. గొర్రెపాటి దర్గయ్య. బింగి రమేష్. ఎన్నబోయిన వెంకటరమణ. అంగిరేకుల మల్లయ్య.తాటికొండ అనంత చారి. గొర్రెపాటి. సైదులు. తదితరులు.



# సిపిఎం తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలను జయప్రదం చేయండి.

**ఎల్లారం గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్.**

**సేవా కార్యక్రమంలో సిపిఎం పార్టీ ముందంజ**

**సిపిఎం సంగారెడ్డి జిల్లా కార్యదర్శి జి జయరాజు**

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

ప్రజల తరపున నిరంతరం పోరాడుతున్న సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలు సంగారెడ్డి పట్టణంలో నిర్వహిస్తున్నామని ఈ మహాసభలను జయప్రదం చేయాలని ఈ మహాసభల సందర్భంగా ఎల్లారం ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని %జూవీ% సంగారెడ్డి జిల్లా కార్యదర్శి జి జయరాజ్ అన్నారు.సిపిఎం పార్టీ మహాసభల సందర్భంగా ఎల్లారం గ్రామంలో ఈరోజు సంగారెడ్డి పట్టణంలో ఉన్న సన్రైజ్ హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా జి జయరాజు మాట్లాడుతూ జనవరి నెలలో సిపిఎం తెలంగాణ రాష్ట్ర మహాసభలు సంగారెడ్డి పట్టణంలో జరుగుతున్నాయని అన్నారు. ఈ మహాసభల సందర్భంగా సేవా కార్యక్రమాలను బహుముఖ కార్యక్రమాలను ఆటల పోటీలను నిర్వహించడం జరుగుతుంది అన్నారు. సిపిఎం పార్టీ ఇప్పటికే సంగారెడ్డి జిల్లాలో కార్మిక కర్షక రైతు సమస్యలపై అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తుంది. పాలకవర్గాల అవలంబించే ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుంది అన్నారు. సింగూరు జలాలు జిల్లా ప్రజలకు సాగుకు త్రాగుకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు సింగూరు జలాలు సంగారెడ్డి జిల్లా ప్రజల హక్కు అని అన్నారు సిపిఎం పార్టీ పోరాటాలు నిర్వహిస్తూనే సేవా కార్యక్రమాల్లో కూడా ముందంజలో ఉంది అన్నారు కరోనా సమయంలో ప్రజలకు నిత్యవసర సరుకులు అందించడంలో ముందు ఉంది అన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని ఆయన అన్నారు ఈ ఉచిత మెడికల్ క్యాంపు కార్యక్రమం నిర్వహించిన సన్రైజ్ హాస్పిటల్స్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్ సిపిఎం పార్టీ నాయకులు నీలం మల్లేశం ,బసప్ప ,బాలయ్య బసవరాజు, మోహన్. సన్రైజ్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు





# కూనూరు జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల గోల్డెన్ జూబ్లీ వేడుకలలో పాల్గొన్న



**పాఠశాల పూర్వ విద్యార్థి, వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్**

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గం జఫర్ గడ్ మండలం కూనూరు జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల గోల్డెన్ జూబ్లీ వేడుకలలో పాల్గొన్న పాఠశాల పూర్వ విద్యార్థి, వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సంధ్బంగా మొదటగా మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం విగ్రహానికి పూల మాలలు వేసి అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కునూరు జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల గోల్డెన్ జూబ్లీ వేడుకలను పురస్కరించుకుని మీ అందరినీ కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. 50ఏళ్ళ పూర్వ విద్యార్థులను అందరినీ ఏకం చేసి ఇంత గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించిన కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు. 1982-83వ సంవత్సరములో ఇదే పాఠశాలలో 10వ తరగతి పూర్తి చేసుకున్నానని తెలిపారు. ఈ వేడుకలతో మళ్ళీ ఒకసారి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడం చాలా సంతోషంగా ఉంది. ఈ గ్రామంతో,పాఠశాలతో విడదీయలేని అనుబంధం ఉంది, వినయం, విధేయత, బంధాలు, అనుబంధాలు నేర్పిన పాఠశాలను ఎన్నటికీ మర్చిపోలేను. ఇంత గొప్ప మధుర స్మృతులను నెమరు వేసుకోవడం చెప్పలేని అనుభూతి. ఈ పాఠశాలలో చదువుకొని వ్యాపారంలో, రాజకీయంలో స్థిరపడిన తర్వాత పేద విద్యార్థులకు అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ (ఈ జి ఎఫ్) ద్వారా అనేక కార్యక్రమాలను నిర్వహించాను. ఎమ్మెల్యే గా 10ఏళ్ళు ఉన్న సమయంలో మనబడి- మన బాధ్యత పేరుతో ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి



విద్యార్థులకు ఎగ్జామ్ కిట్స్, అల్పాహారం అందించడం జరిగింది. ఉపాధ్యాయ దినోత్సవం సందర్బంగా. ఉపాధ్యాయులను సన్మానించుకోవడం, యువతకు ఉచిత కోచింగ్ ఇవ్వడం తో పాటు జాబ్ మేళాలు నిర్వహించినట్లు తెలిపారు. ఎక్కడ కూడా చేయని విధంగా ఇంత పెద్ద ఎత్తున చక్కటి కార్యక్రమం నిర్వహించిన నా సోదరులు, మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్ గంకిడి వెంకటేశ్వర రెడ్డి, చిన్ననాటి మిత్రులు, పూర్వ విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# నాడు కార్పొరేషన్లో విలీనం చేసుకున్న 8 గ్రామాలే అభివృద్ధికి నోచుకోలేదు..

**కొత్తగా 6 గ్రామాలను కార్పొరేషన్లో కలపడం ఎందుకు..?**

**ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాము..**

**బిజెపి కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్..**

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 21**



కరీంనగర్ నగరపాలక సంస్థలో గతంలో విలీనం చేసుకున్న 8 గ్రామాలు నేటికీ ఎలాంటి అభివృద్ధికి నోచుకోవడం లేదని, కనీసం తాగునీటి సదుపాయం కూడా కల్పించలేని దుస్థితిలో మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నప్పుడు, కొత్తగా ఆరు గ్రామాలను కార్పొరేషన్ లో విలీనం చేయడం అన్యాయమని, ఈ విషయంలోప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తున్నామని బిజెపి కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ అన్నారు. శనివారం రోజున కరీంనగర్ నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశంలో కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ కొత్తగా 6 విలీన గ్రామాలను కరీంనగర్ కార్పొరేషన్ లో విలీనం చేస్తూ నిన్న రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకిస్తూ మున్సిపల్ కార్పొరేషన్ తీర్మానం పెట్టాలని మాట్లాడారు. గతంలో కార్పొరేషన్ లో విలీనమైన గ్రామాలు పూర్తిస్థాయిలో నేటికీ అభివృద్ధికి నోచుకోవడం లేదని, కనీసం స్ట్రీట్ లైట్స్, మురికి కాలువలు, సీసీ రోడ్ల నిర్మాణం జరగలేదన్నారు. గతంలో విలీనమైన గ్రామాల్లో ప్రస్తుత డివిజన్లో ప్రత్యేక నిధులు కేటాయించి , ఆ ప్రాంతాలు అభివృద్ధి చేసిన తర్వాతే కొత్తగా గ్రామాల విలీనం చేయాలన్నారు.

# పొంగులేటి రాఘవరెడ్డి ఏడవ వర్ధంతి నివాళులర్పించిన

**సమాచార సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**తెలుగు వెలుగు ఖమ్మం డిసెంబర్ 21**

కల్లూరు మండలం నారాయణపురంలో పొంగులేటి రాఘవ రెడ్డి 7వ వర్ధంతి కార్యక్రమంరాఘవ రెడ్డి ఘాట్ వద్ద నివాళులు అర్పించిన రాఘవ రెడ్డి తనయుడు , తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆయన సోదరుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి నివాళులు అర్పించిన వారిలో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి, సత్తుపల్లి ఎంఎల్ఏ మట్టా రాగమయి, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ తదితరులు ఉన్నారు.



# మద్యం మత్తులో వాహనం నడిపిన వ్యక్తికి శిక్ష

**తెలుగు వెలుగు శంకరపల్లి**



మద్యం మత్తులో వాహనం నడిపి ఒక మహిళ మరణానికి కారణమైన కావలి అనిల్ కుమార్ వయసు 24 సంవత్సరాలు నవపేట్ మండలం మాదారం గ్రామస్తుడు అనే వ్యక్తికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు 10 వేల రూపాయల నగదు జరిమానా విధించడం జరిగింది. 2021లో చేవెళ్ల మండలం కందవాడ గ్రామస్తుడైన ఫిరంగి రవి అనే వ్యక్తి తన భార్య అయిన ఫిరంగి లక్ష్మీతో శంకర్ పల్లికి వచ్చి ఆసుపత్రికి చూయించుకొని తిరిగి చేవెళ్ల వెళ్తుండగా నిందితుడు మద్యం సేవించి రామంతపూర్ శివారులో తన బైక్ ని అతివేగంగా మరియు అజాగ్రత్తగా నడుపుతూ ముందుగా వెళుతున్న ఫిర్యాదు యొక్క బైక్ ని యాక్సిడెంట్ చేయడం వల్ల ఫిర్యాది భార్య అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది, ఇట్టి కేసు విచారణ అనంతరం ఎల్బీనగర్ 9వ జిల్లా సెషన్స్ కోర్టు జడ్జ్ శ్రీమతి గౌరవ హరీష గారు నిందితుడికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు పదివేల రూపాయల జరిమానా విధించడం జరిగింది.ఈ కేసు విచారణ మరియు దర్యాప్తులో బాగా పనిచేసిన సిబ్బందిని అభినందిస్తూ వారికి రివార్డు ప్రకటించడం జరిగిందని శంకర్పల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడపరాదని మరియు మద్యం మత్తులో వాహనం నడిపి ఇతరుల ప్రాణాలకి హాని కలిగించినచో చట్ట ప్రకారం చాలా కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే: శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్

**తెలుగు వెలుగు డిసెంబర్ 21 శంకర్‌పల్లి**

ఇందిరమ్మ ఇండ్ల సర్వే పారదర్శకంగా నిర్వహించాలని శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. పట్టణ పరిధి 2,15 వార్డులలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ సర్వేయర్లు ఇంటింటికీ తిరుగుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం కోసం ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్న అర్జీదారుల వివరాలను సేకరిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ, పొరపాట్లకు తావులేకుండా దరఖాస్తుదారుల వివరాలను ఆన్లైన్ మొబైల్ యాప్ లో జాగ్రత్తగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ నెలాఖరులోగా ప్రణాళికాబద్ధంగా సర్వే పూర్తి చేయాలని అన్నారు. అర్హత కలిగిన కుటుంబాలకు ప్రభుత్వం ప్రాధాన్యత క్రమంలో నిరంతర ప్రక్రియగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయ నుందన్నారు. మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## మాదరక ద్రవ్యాల

# అక్రమ రవాణా పై ఉక్కు పాదం..

**%ఒ+-చీూదీ%, సంగారెడ్డి జిల్లా పోలీసుల సంయుక్త దాడులు..**

**సుమారు రూ: 1 కోటి విలువ గల 1-కిలో %వీణవీూ% డ్రగ్ సీజ్...**

**వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్ ఐపియస్. %ఒ+-చీూదీ% ఎస్పీ శ్రీ సాయి చైతన్య ఐపియస్.**

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

ఈ సందర్భంగా పటాన్ చెర్వు పోలీసు స్టేషన్ నందు ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్.లో జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ.. నమ్మదగిన సమాచారం మేరకు నిన్న తేది: 20.12.2024 నాడు సాయంత్రం అందాజ 5 గంటల సమయంలో ఇస్నాపూర్ గ్రామ శివారులో ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుచుండగా, వారిని పట్టుకొని విచారించగా వారి పేర్లు 1. మహ్మద్ సలీం అబ్దుల్ హమీద్ షైక్, 2. ముఖేష్ దూబే అని తెలిపినారని, అట్టి వ్యక్తులను సోదా చేయగా వారి వద్ద 1000 గ్రాముల ప్రభుత్వ నిషేదిత %వీణవీూ% (డ్రగ్స్) గుర్తించడం జరిగిందన్నారు. ఇట్టి డ్రగ్ ను ఢిల్లీ లో ఉంటున్న జేమ్మి, జీన్ని అనే ఇద్దరు నైజీరియన్ల వద్ద కొనుగోలు చేసి, హైదరాబాద్ లో నూతన సంవత్సర వేడుకల కోసం కస్టమర్లకు అమ్మేందుకు గాను హైదరాబాద్లో ఉంటున్న షైక్ అమీర్ అనే వ్యక్తికి అమ్మేందుకు తీసుకొనివచ్చినట్లు తెలియజేశారు అన్నారు. వీరితో పాటు రయిజ్ ఖాన్, (నివాసం ముంబై) అనే వ్యక్తి కూడా ఇదే విధంగా నిషేదిత డ్రగ్ ను తెచ్చి అమ్ముతుంటాడని నేరస్తుల విచారణలో తెలిసింది. ఇట్టి కేసులో పట్టుబడిన పై ఇద్దరి వ్యక్తుల నుండి స్వాదీనపరుచుకున్న (1000 గ్రాముల నిషేదిత %వీణవీూ%) డ్రగ్స్ విలువ సుమారు 1- కోటి రూపాయల విలువ ఉంటుందన్నారు. పట్టుబడిన డ్రగ్ తో సహా నిందితులిద్దరిని పటాన్చెరు పోలీసు స్టేషన్ కు తీసుకొని వచ్చి క్రైమ్ నెంబర్ 1212/2024 సెక్షన్ 8(%ఎ), 22(ఎ%), 29 ఆఫ్ %చీణూూ ూజు%-1985 ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ గారు వివరించారు.స్వాధీనం చేసుకున్న సొత్తు: 1000 గ్రాముల నిషేదిత




%వీణవీూ%) డ్రగ్స్, 04 సెల్ ఫోనులు స్వాదీనం చేసుకోవడం జరిగినది.

**నిందితుల వివరాలు:** 1. మహమ్మద్ సలీం అద్బుల్ హమీద్ షేక్ ఏ సలీం %వా/శీ% అద్బుల్ హమీద్ షేక్, వయస్సు: 30 సంవత్సరాలు, వృత్తి: హమాలీ, నివాసం, ఇస్లాంపుర, ముంబై, మహారాష్ట్ర. 2. ముఖేష్ దూబే %వా/శీ% కమలేష్ దూబే, వయస్సు 30 సంవత్సరాలు నివాసం: ముంబై, మహారాష్ట్ర.జిల్లా ప్రజలకు విజ్ఞప్తి: జిల్లా ప్రజలకు తెలియజేయునది ఏమనగా మీ పరిసర ప్రాంతాలలో ఏదైనా అనుమానిత, రహస్య కార్యకలాపాలు జరుగుతున్నట్లు గుర్తించినట్లైతే వెంటనే జిల్లా నార్కోటిక్ బ్రాంచ్ నెంబర్: 8712656777 కు సమాచారం అందించవలసిందిగా సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి. సంఘవ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసి, డ్రగ్ ఫ్రీ జిల్లాగా మార్చడంలో మీవంతు పాత్ర ఉండాలని ఎస్పీ గారు జిల్లా ప్రజలకు సూచించారు.

# విద్యార్థులు గణితంపై ఆసక్తిని పెంపొందించుకోవాలి:

**డిప్యూటీ మేయర్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు**

**నిజాంపేట్ ( తెలుగు వెలుగు ప్రతినిధి నరేష్) డిసెంబర్ 21**

ఈరోజు డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ గారు, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్ ముఖ్య అతిధులుగా నిజాంపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత శాస్త్ర వేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని పాఠశాలలో విద్యార్థులు నిర్వహించిన మ్యాథ్స్ మేళాలో పాల్గొనడం జరిగింది. మొదటిగా విద్యార్థులు గణిత శాస్త్రనికి సంబంధించిన వివిధ పరికరాలను తయారు చేసి మేళాలో ప్రదర్శించారు. అనంతరం డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చిన్నప్పటి నుంచే గణితంపై ఆసక్తి కలిగి ఉండాలని అన్నారు.విద్యార్థి దశ నుంచే గణితంపై దృష్టి సారించి బాలమేధావులుగా ఎదగాలని కోరారు,గణిత శాస్త్రం మానవ, సామాజిక అభివృద్ధిలో ఎంతో ప్రాముఖ్యత కలదని, గణితం లేకుండా మానవ ప్రగతిని, అభివృద్ధిని ఊహించలేమని తెలుపుతూ...విద్యార్థినులు తయారు చేసిన కృత్యాలను తిలకించి, అనంతరం క్విజ్ , రంగోలి, గణిత నమూనాలా ప్రదర్శన వంటి నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు రఘునాథ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా పాడి కౌశిక్ రెడ్డి జన్మదిన వేడుకలు.

**హుజురాబాద్ బల్దియా చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్...**

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 21**

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని శనివారం హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్,అధ్యక్షతన స్థానిక అంబేద్కర్ చౌరస్తా లో ఎమ్మెల్యే కౌశిక్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.. కేక్ కటింగ్ చేసి సంబరాలు జరుపుకున్నారు,ముఖ్యఅతిథిగా ఎస్సీ కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు బండ శ్రీనివాస్,కౌన్సిలర్ ప్రతాప తిరుమల్ రెడ్డి,అపరాజ ముత్యం రాజు,కొండ్ర జీవిత నరేష్,తొగరు సదానందం మొలుగూరి సృజన,పూర్ణ మక్కపెల్లి కుమార్, లావణ్య సుశీల, ముక్క రమేష్,ఉజ్మా,ఇమ్రాన్, ఉమామహేశ్వర్ ,ప్రతాప కృష్ణ,మంజుల ,బీ ఆర్ ఎస్ నాయకులు సంగెం అయిలయ్య,సంగం ఐలయ్య, చింత శ్రీనివాస్,అమ్జద్దుల్లా,ఖాన్ కోహెడ కమలాకర్ శ్రీదేవి,తొగరు బిక్షపతి ,తొగరు శివ , పంజాల సదానందం గౌడ్, దిల్ శీను, కేసరి మధు,అఖిల్ గౌడ్, రేఖ, ప్రభావతి రెడ్డి ,మోరె మధు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు..





# కరీంనగర్ స్మార్ట్ సిటీ గా కనిపిస్తుందా..!? గుండె మీద చేయి వేసుకుని చెప్పండి..?

**అధికారుల నిర్లక్ష్యం తో స్మార్ట్ సిటీ పథకం పూర్తిగా అక్రమాలపరమైంది... పనులు ఎక్కడికక్కడ ఆగిపోయాయి...**

**స్మార్ట్ సిటీ పనుల పురోగతిపై ఎప్పుడైనా కార్పొరేటర్లతో సమావేశం నిర్వహించారా..?**

**మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో ప్రశ్నించిన కార్పొరేటర్ వంగల శ్రీదేవి పవన్...**

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 2**

కేంద్ర ప్రభుత్వం మంచి ఆలోచనతో కరీంనగర్ ను స్మార్ట్ సిటీగా ఎంపిక చేస్తే... పనులన్నీ ఎక్కడికక్కడ ఆగిపోయాయి? అసలు కరీంనగర్ స్మార్ట్ సిటీగా కన్పిస్తోందా? మీ గుండె మీద చేయి వేసుకుని చెప్పండని కార్పొరేటర్ వంగల శ్రీదేవి పవన్ శనివారం జరిగిన మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో ప్రశ్నించారు.. సమావేశంలో కార్పొరేటర్ శ్రీదేవి అనేక అంశాలను లేవనెత్తి మాట్లాడారు.అధికారుల నిర్లక్ష్యం వల్ల స్మార్ట్ సిటీ పథకం పూర్తిగా అక్రమాల పరమైందని, స్మార్ట్ సిటీ పనులన్నీ ఎక్కడిక్కడ ఆగిపోయాయన్నారు. కరీంనగర్లో జరుగుతున్న అభివృద్ధి పనుల నిధులు ఒకరేమో సీడీఎఫ్ నిధులంటారు. ఇంకొకరేమో స్మార్ట్ సిటీ ఫండ్స్ అంటారని, అసలు స్మార్ట్ సిటీ స్కీం కింద ఎన్ని నిధులు కేటాయించారు? ఏయే పనులకు ఎంతెంత ఖర్చు చేశారు? వాటి పురోగతి ఏమిటి? పూర్తి రిపోర్ట్ ఇవ్వాలన్నారు. స్మార్ట్ సిటీ పనుల్లో అక్రమాలు జరిగినట్లు అనేక వార్తలొచ్చాయని, బాధ్యులపై ఏం చర్యలు తీసుకున్నారన్నారు.అలాగే సీడీఎఫ్ నిధులు ఎన్ని మంజూరయ్యాయి? వాటిని ఏయే పనులకు వినియోగించారు? ఎంత ఖర్చు చేశారు?.. పూర్తి వివరాలు ఇవ్వాలన్నారు. ముఖ్యంగా స్మార్ట్ సిటీ పనుల పురోగతిపై ఎన్నడైనా కరీంనగర్ కార్పొరేటర్లతో సమావేశం నిర్వహించారా అని ప్రశ్నించారు.ఇకనైనకార్పొరేటర్లకు బ్యాచ్ ల వారీగా స్మార్ట్ సిటీ, సీడీఎఫ్ నిధులు, పనుల పురోగతిపై ప్రత్యేక అవగాహన శిబిరం నిర్వహించాలని ఆమె ఈ సందర్భంగా కోరారు.



# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే పాలేరు నియోజకవర్గం కేంద్రం కూసుమంచిలో సెమీ క్రిస్మస్ వేడుకలు...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వంచే నిర్వహించబడుతున్న సెమీ క్రిస్మస్ వేడుకలలో తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహనిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారి ఖమ్మం జిల్లా వ్యక్తిగత సహాయకులు తుంబూరు దయాకర్ రెడ్డి గారు కార్యక్రమంలో పాల్గొని పాలేరు నియోజకవర్గం నాలుగు మండలాల దైవజనులు మరియు క్రైస్తవ సోదరులు సోదరీమణులకు క్రిస్మస్ సందర్భంగా... క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం కేక్ కట్ చేయటం జరిగింది. అలాగే తెలంగాణ ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన విందులో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ రమేష్ నాయక్ గారు కూసుమంచి నేలకొండపల్లి ఖమ్మం రూరల్ తిరుమలయపాలెం మండలాల తాసిల్దార్ లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# శంకర్పల్లి రేవతి హై స్కూల్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**తెలుగు వెలుగు డిసెంబర్ 21 శంకర్పల్లి**

క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని రేవతి హైస్కూల్లో శనివారం ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరిగాయి. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను కరస్పాండెంట్ శ్రీనివాస్ అభినందించారు. అకాడమిక్ డైరెక్టర్ పావని మాట్లాడుతూ ఏసుక్రీస్తు అందరివాడన్నారు. సమాజ శ్రేయస్సు కోసమే ఏసుక్రీస్తు కృషి చేశాడని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజు, జ్యోత్స్నశ్రీ, ఇన్చార్జ్ అర్చన, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.







# అమిత్ షా ని మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలి

**దళిత సంఘాల రాస్తా రోకో**

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

వరంగల్ జిల్లా ఖీలా వరంగల్ మండలంలో దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ మరియుడిహెచ్పిఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు సంఘీ ఏలేందర్ ల ఆధ్వర్యంలో ఖీల వరంగల్ పెట్రోల్ పంపు వద్ద కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ పై అవమానకర వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా భారీ రాస్తారోక నిర్వహించడం జరిగింది ఈ కార్యక్ర మంలో చుంచు రాజేందర్ మరియు ఎలేందర్ గార్లు మాట్లాడుతూ ఒక ఉన్నతమైన పదవిలో ఉండి రాజ్యాంగాన్ని అంబేద్కర్ ని పలుమార్లు అవమానించడం సరైన పద్ధతి కాదని రాబోయే రోజులలో తగిన గుణపాఠం చెప్తామని బిజెపి నాయకులను హెచ్చరించారు. హోం మంత్రిగా ఉండి అంబే ద్కర్ ని అవమానించినందుకు దేశ ప్రజలకుఅంబేద్కర్ కి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఈ పోరాటాలు ఈ తెలంగాణ రాష్ట్రాల్లో ఉధృతం చేస్తామని హెచ్చ రించారు బిజెపి మతోన్మాద రాజకీయ నాయ కుల్లారా ఇప్పటికైనా కళ్లు తెరిచి మత పిచ్చిలో ఉండకుండా ప్రపంచ దేశాలలో గౌరవించబ డుతున్న మన భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని అవమానించడం సరికాదని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మంద నవీన్ రాము, మల్లేష్, నలిగంటి విజయ్ తదితరులు పాల్గొన్నారు




# మన్మర్రి పాఠశాలలో తెలంగాణ ఆహార మహోత్సవం

**తెలుగు వెలుగు డిసెంబర్ 21 శంకర్పల్లి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలనుసారం శనివారం షాబాద్ మండల ప్రాథమిక పాఠశాల మన్మరిలో తెలంగాణ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు వారి తల్లిదండ్రుల భాగస్వామ్యంతో ఇంటి దగ్గర తయారు చేసుకొని తెచ్చిన వివిధ రకాల పిండి పదార్థాల, మాంసకృతుల, పీచు పదార్థాల, విటమిన్ల పోషక విలువలు గల ఆహార పదార్థాలు, కూరగాయలు ఆకుకూరలు, పండ్లు, పాలు,పెరుగు తదితర తినుబండారాలను పాఠశాలలో ప్రదర్శించడం జరిగింది. ప్రధానోపాధ్యాయురాలు అనురాధ ఉపాధ్యాయుడు మర్పల్లి అశోక్ మాట్లాడుతూ విద్యార్థుల శారీరక మరియు మానసిక అభివృద్ధి కోసం ప్రతిరోజు పౌష్టికాహారాన్ని తల్లిదండ్రులు అందించాలని, అందులో ముఖ్యంగా కూరగాయలు, ఆకుకూరలు, పిండి పదార్థాలు, మాంసకృతులు గల ఆహారాన్ని అందించాలని తెలిపారు. పిల్లల్లో రోగ నిరోధక శక్తి పెరగాలంటే ప్రతి రోజు ఉడికించిన కోడిగుడ్డు, పాలు, పెరుగు, మాంసకుతులకు సంబంధించిన ఆహార పదార్థాలను పెట్టాలని, వీదుల్లో దొరికే లేస్, కుర్కురే, మాగీ, నూడుల్స్, మంచూరియా, ఫిజ్జా, బర్గర్ తదితర జంక్ ఫుడ్ కు దూరంగా ఉంచాలని సూచించారు. పిల్లలు ఆహారాన్ని తీసుకునే ముందు చేతులు శుభ్రంగా సబ్బుతో గాని, డెటాల్ తో గాని కడుకోవాలని కోరారు. విద్యార్థులు ఫుడ్ పాయిజన్ కి గురి కాకుండా వంట చేసేటప్పుడు ఇంటిదగ్గర గాని, పాఠశాలల్లో గాని వంట పాత్రలు శుభ్రంగా కడగాలని, అదే విధంగా కూరగాయలు మంచి నీటితో శుభ్రం చేయాలని, వండిన ఆహారంపై సరిపడా మూతలు పెట్టాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు శంకర్, రవి, మల్లేష్, యాదయ్య, నరసింహులు, మమత, వెంకటేశ్వరి, యాదమ్మ, నాజియా, నూరిన్ పాల్గొన్నారు.





# ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే అన్నట్టే ఉంది ఇల్లందు శ్రీ గాయత్రి సూపర్ మార్కెట్ తీరు

## సత్వరమే అధికారులు స్పందించి సూపర్ మార్కెట్లు సీజ్ చేయాలి

**అమ్మేవి అన్ని నాశిరకం,ఎక్స్‌పైరి, నిత్యావసర వస్తువులు, తిను బండరాలు వాస్తవాలను ప్రచురించిన పత్రిక విలేకరి పై చిందులు**

**చేసెదంతా చేసి కేసు వేస్తామని బెదిరింపులు**

**గాయత్రి సూపర్ మార్కెట్ కు సంబంధించిన పర్మిషన్ ఉందా?**

**ట్రేడ్ రిజిస్ట్రేషన్ ఉందా!**

**జీఎస్టీ ప్రాపర్ గా ఉందా లేకపోతే జిఎస్టి అధికారులు రైడ్ చేయాలి!**

**ఎక్స్పైరి డేట్ నాసిరకం వస్తువులు అమ్ముతూ ప్రజల జీవితాలతో చెలగాటం!**

**గ్రామీణ ప్రాంత అమాయక ప్రజలకు ఆఫర్లు పెట్టి నాసిరకం వస్తువులు అంట కట్టడం వాళ్ళ జీవితాలతో చెలగలాడటం**

**ఇది కేవలం శాంపిల్ మాత్రమే ఇలాంటి అరాచకాలు మరెన్నో ఉన్నాయి**

**తస్మాన్ జాగ్రత్త ప్రజలారా**

**గతంలో వినియోగదారులు ఎక్స్పైరిడేట్ అయిపోయిన వస్తువులు అమ్మిన సందర్భాల్లో గొడవలైన సంఘటనలు ఉన్నాయి**

**భద్రాద్రి కొత్తగూడెం ఇల్లందు తెలుగు వెలుగు ప్రతినిధి**

అమ్మేవన్ని నాసిరకం, ఎక్సపైరి నిత్యావసర వస్తువులు, తిను బండరాలు, చిరు ధాన్యాలు వాస్తవల్ని ప్రజలకు చెప్పాలని వార్త రాసిన విలేకరి పై కేసులు వేస్తామని బెదిరింపులు. గాయత్రి యాజమాన్యం వారు మీరు నాసిరకం వస్తువులు అమ్మితే చూసుకుంటా ఊరుకోవాలా...?ప్రజల్ని వారి ఆరోగ్యన్ని దృష్టిలో పెట్టుకొని ప్రశ్నించడం నేరమా..? వాస్తవాలు ప్రజలకు చెబితే భయ పెడతారా...?ఒక విలేకరి పై మీరు ఇంతటి బ్లాక్మెయిల్ చర్యలకు దిగితే సామాన్య జనాల పరిస్థితి ఏంటి...?మీరు అమ్మిన పచ్చి బఠాణిలాలలో పురుగులు ఉన్నా మాట వాస్తవమా కాదా..? ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంట అన్నట్టు చేసిన అరాచకాలు అన్ని సూపర్ మార్కెట్ ముసుగులో చేసుకుంటూ ప్రశ్నిస్తే సరి చేసుకుంటామనో లేకపోతే ఎక్సపైరి అయిపోయిన విషయాన్నీ గ్రహించలేదనో, మరోసారి ఇలాంటి తప్పు దొర్లకుండా చేసుకుంటామనో జరిగిన తప్పుని సరి దిద్దుకోవాలి కానీ ప్రశ్నించిన విలేకరి పై కేసులు పెడతామని బ్లాక్మెయిల్కు దిగితే ఏమన్నట్టు ఒక విలేకరి పై ఇలాంటి బ్లాక్మెయిల్కు దిగితే ఈ ఏజెన్సీ ప్రాంతంలో చదువుకొని, మరియు వెనుకబడిన వర్గాల వ్యక్తులకు మిరిచ్చే మర్యాద ఏంటో తెలుస్తుంది. కొనుగోలు దారుడు భగవంతుడి తో సమానం అని వ్యాపారస్తులు పోల్చే దేశం మనది. అలాంటిది తక్కువ ధరలకు నాసిరకం, ఎక్సపైరి అయినా వస్తువులను కొనుగోలు చేసి కోట్లు అన్యాయంగా సమాకుర్చుకున్నాం కాబట్టి మమ్మల్ని ప్రశ్నించే దమ్ము ఎవడికి ఉంది అన్నట్టు వ్యవహరించిన తీరు ప్రజలు గమనిస్తున్నారు. అస్సలు తప్పు చేయనప్పుడు నాసిరకం నిత్యావసర వస్తువులు మీరు అస్సలు అమ్మక పొతే జంకు ఎందుకు...? మీరు నీతి న్యాయంగా వ్యాపారం చేస్తే భయం ఎందుకు..? ఎటువంటి వార్తలు రాసిన మీకు ఉలిక్కి పాటు ఎందుకు..? మీరు నీతి న్యాయంగా వ్యాపారం చేస్తే మి దగ్గర వచ్చే కొనుగోలు దారుడు ఆగడు కదా. మి ఉలిక్కి పాటు మీరు భయపడుతున్నా తీరు చుస్తే అస్సలు మి సూపర్ మార్కెట్ కు పర్మిషన్ ఉందా..? ట్రేడ్ రిజిస్ట్రేషన్ ఉందా...? జిఎస్టి ప్రభుత్వానికి చెల్లిస్తున్నారా...?జిఎస్టి ప్రాపర్ గా మెయింటైన్ చేస్తున్నారా...?నాసిరకం వస్తువులు,




ఎక్సపైరి వస్తువులు అమ్మాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది...?వెనుకబడిన మారుమూల ప్రాంత ప్రజల అమాయకత్వాన్ని అదును చేసుకొని సూపర్ మార్కెట్ పేరుతో బిజినెస్ స్టార్ట్ చేసి తక్కువ ధరలు అని బోర్డ్ పెట్టుకొని ఇష్టారాజ్యాంగ నిత్యావసర వస్తువులు, చిరు ధాన్యాలు,చిన్న పిల్లలు తినే చిరు తిండ్లు అన్ని ఎవరు ఎలా పొతే మాకెందుకు అని మి లాభాలు చూసుకొని చేయి దులుపుకోవడం ఎంత వరకు సబబు.ఇలాంటి పురుగులు పట్టిన నాసిరకం వస్తువులు ఎందుకు అమ్ముతున్నారు అని అడిగిన కస్టమర్స్ కి చలి కాలం పురుగులు ఉంటాయి ఎం చేస్తాం అని బదులు ఇవ్వడం కొస మెరుపు.ఇల్లందులో ఇలాంటి సందర్భాలు ఎన్నోఈ రకంగా నాసిరకం, ఎక్సపైరి అయిపోయిన వస్తువులు అమ్మడం ఇది ఇల్లందులో మొదటి సారి కాదు ఎన్నో సందర్భాల్లో ఇలాంటి పరిస్థితిలు ఎదురైనవి అడిగితే బెదిరింపులు కొంచం చదువుకున్న వారి తెలివితేటలూ గలవారు ప్రభుత్వ ఉద్యోగులు ఉంటె వారికి రిక్వెస్ట్ చేసుకోవడం, బతిమాలో, బామాలో సమాజాయించడం ఇల్లందు సూపర్ మార్కెట్ నిర్వాహకులకు పరి పాటిగా మారింది. తిమ్మిని బొమ్మిని చెయ్యడం వీరికి వెన్నతో పెట్టిన విద్య నాసిరకం, ఎక్సపైరి వస్తువులు అమ్మితే కఠిన చర్యలు తప్పవు ఆర్ కిరణ్ కుమార్ ఫుడ్ ఇన్స్పెక్టర్ ఖమ్మం ప్రజలు కొనే నిత్యావసర వస్తువులు, చిరు ధాన్యాలు, పిల్లలకు పెట్టే చిరు తిండికి సంబదించిన వస్తువులు కల్తీ చేసి అమ్మడం, ఎక్సపైరి అయినా వస్తువులు అమ్మితే చర్యలు తప్పవు.మేము ఎప్పుడు ఏ సూపర్ మార్కెట్, బేకరీ, మాంస దుకాణం పై తనిఖీలు చేస్తామో చెప్పం తనిఖీలు చేపట్టాక ఎటువంటి ప్రజల్ని అనారోగ్యం గురి చేసే ఏ వస్తువు దొరికినా చట్ట పరంగా కఠిన చర్యలు తప్పవు,ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడితే వారి వ్యాపార పర్మిషన్ రద్దు చెయ్యడమే కాకుండా జైలు శిక్ష పడటం ఖాయం.చర్యలు చేపట్టాలని ప్రజల డిమాండ్ ఇలా వారి సొంత లాభం కోసం నాసిరకం వస్తువులు, ఎక్సపైరి అయిపోయిన వస్తువులు అమ్మడమే కాకుండా డబ్బుల సంపాదన కోసం అసలు చిన్న పిల్లలు తింటున్నారు అనే సోయి లేకుండా ఇష్టారాజ్యాంగ వ్యవహరిస్తు ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న ఇలాంటి వ్యాపారాస్తుల పై ప్రభుత్వ అధికారులు తక్షణమే చర్యలకు పునుకోవాలి. ఇలాంటి వారి లైసెన్స్ రద్దు చేసి షాపులని ముయించాల్సిన బాధ్యత కంజుమర్ కోర్ట్ మరియు ఫుడ్ సేఫ్టీ అధికారుల పై ఎంతైనా ఉన్నది అని ప్రజల నుండి వస్తున్న డిమాండ్.

# భాగ్యనగర్ తండా శ్రీ ఆంజనేయ స్వామి సన్నిధిలో అంగ రంగా వైభోగంగా ఇరుముడి కార్యక్రమం

**ఖమ్మం కారేపల్లి తెలుగు వెలుగు ప్రతినిధి**

హరిదాసు గురు స్వామి కిషన్ గురు స్వామి ఆధ్వర్యంలో ఇరుముడి కార్యక్రమం జరిగినది ఈరోజు అన్నదానం కార్యక్రమానికి కేటీకే భూపాల్ పల్లి స్వాములు గుగులోత్ శంకర్ అన్న ప్రసాద వితరణ చేశారు. శబరి యాత్ర బస్సు బయలుదేరు 9 రోజులు యాత్రకు గాను దాతలు సహకరించారు పచ్చిపాల వెంకట్ మరియు యుగంధర్ ఇడ్లీ పాత్ర ప్లేట్లు గ్లాసులు మరియు హాట్ బాక్స్ 21,300 ఇచ్చారు మరియు లకావత్ వంశి తొమ్మిది రోజులు యాత్రకు పిండి వంట సరిపోను ఇచ్చినారు 11500 మరియు గోగినేని రవి మంచుకొండ 8000 రూపాయల స్వీట్ ఇచ్చినారు మరియు హెడ్ కానిస్టేబుల్ దత్తురాం రెండు బాక్సులు యాపీలు 6000 ఇచ్చినారు నిత్యం పాలదాత సాయి ప్రసన్న మరియు బోరు శీను 4000 ఇచ్చారు మరియు గుగులోత్ పది లీటర్ ఆయిల్ ఇచ్చినారు మరియు మరియు వీరభద్ర సింగ్ తిరుమల సింగ్ ముత్తయ్య వినయ్ రమేష్ హిమాన్షు ఆరుగురు కలిసి 50 కేసులు మినరల్ వాటర్ ఇప్పించినారుభాగ్యనగర్ తండా శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం నందు అయ్యప్ప స్వాములు నిష్ట నియమాలతో పూజలు చేసి నిత్య అన్నదాన కార్యక్రమానికి గుగులోత్ కుమార్ స్వామి, నాగేశ్ స్వామి , గుగులోత్ నారాయణ వారి ఆధ్వర్యంలో 41 దినముల నిత్యాన్న కార్యక్రమము దిగ్విజయంగా పూర్తి అయినది



### హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

# జన్మదిన వేడుకలు

## వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో

## బీఆర్ఎస్ నేతల ప్రత్యేక పూజలు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 21**

శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం వేములవాడ ఆలయంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జన్మదినం సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ హుజరాబాద్ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నిండు నూరేళ్లు జన్మించాలని ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించి ప్రజలకు సేవలు అందించాలని ఆ రాజరాజేశ్వర స్వామిని వేడుకున్నారు. ముందుగా ఆలయం బయట జన్మదిన కేక్ కట్ చేసి స్థానికులకు కేకులు స్వీట్లు పంపిణీ చేశారు అనంతరం లాంగ్ లైవ్ కౌశిక్ రెడ్డి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పార్టీ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ కొలిపాక నిర్మల, కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్ మరియు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తాళ్లపల్లి రజిత, నాయకులు కృష్ణమూర్తి, పి లింగారెడ్డి, విగ్నేష్, వర్షిని, మేఘన, దీపిక, రాధిక తదితరులు పాల్గొన్నారు.





# లిటిల్ స్టార్ హై స్కూల్ లో ఘనంగా జాతీయ మ్యాథ్స్ డే వేడుకలు

**తెలుగు వెలుగు డిసెంబర్ 21 శంకర్‌పల్లి**

శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని లిటిల్ స్టార్స్ హై స్కూల్ లో జాతీయ మ్యాథ్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎస్సై తుకారాం హాజరై మాట్లాడుతూ ఉద్దండులే పరిష్కరించలేని గణిత సమస్యలను తన అపార మేధా సంపత్తితో చిటికెలోనే పరిష్కరించి వారి నుంచి ప్రశంసలుందుకున్నారు శ్రీనివాస్ రామానుజన్ అని కొనియాడారు. కరస్పాండెంట్ సంజీత్ కుమార్ మాట్లాడుతూ అందుకే ఆయన పుట్టిన రోజును జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకుంటున్నాం అని తెలియజేశారు. నిరుపేద కుటుంబంలో జన్మించిన రామానుజన్ గణితంపై ఎక్కువ శ్రద్ధ పెట్టడంతో ఎఫ్ఏ పరీక్షల్లో తప్పారు. తన మేధతో క్లిష్టమైన గణిత సూత్రాలను అవలీలగా చేసి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు దక్కించుకున్నారు. రామానుజన్‌లోని ప్రతిభను బయటకు తీసింది మాత్రం జీఎస్ కార్ రచించిన గణిత పుస్తకం.సర్వశాస్త్రాలకు తల్లివంటిది గణితం, అటువంటి గణితశాస్త్రానికి పుట్టిల్లు భారతదేశము. మిగిలిన ప్రపంచములో విజ్ఞానశాస్త్రము ఉదయించకముందే ఇక్కడ మహాపురుషులు ఖగోళశాస్త్రాన్ని అత్యున్నత స్థాయికి తీసుకు వెళ్ళారు. కాల గమనము, గ్రహణాల అంచనాలు, పంచాంగ నిర్మాణము వంటివన్నీ వారి ప్రతిభకు నిదర్శనము. అంకెలు కనుగొన్నది, గణితంలో కీలకమైన సున్నాని కనుగొన్నది భారతీయులే అని, భారతీయుల గణిత వేత్తల ఘనతను పిల్లలకు గుర్తు చేశారు. అనంతరం మాథ్స్ ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ సంజిత్ కుమార్ గారు, ప్రిన్సిపాల్ స్వర్ణలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.






# ధ్యానం మనోశాంతికి దివ్య ఔషధం

**డిసెంబర్ 21 అంతర్జాతీయ మొట్ట మొదటి ధ్యాన దినోత్సవం సందర్భంగా ఒత్తిడి నుండి విముక్తి కోసం ధ్యానం**

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

మానవులు ఆధునిక హైటెక్ యుగములో ఉరుకుల పరుగుల జీవితంలో చిక్కుకొని ఆందోళనకు ఒత్తిడికి గురవుతున్నారు. ఇలాంటి స్థితిలో మనిషికి ప్రశాంతతను చేకూర్చే ఆయుధం ధ్యానం.

**ధ్యానం నైపుణ్యం**

ధ్యానం మనసును శాంత పరిచి మనలో దాగివున్న అనంతమైన శక్తిని యుక్తిని గుర్తించడంలో సహాయపడే నైపుణ్యం. ధ్యానం చేయడం వల్ల మనసు ఆరోగ్యంగా ఉంటుంది. చిన్న పిల్లలకు ఇష్టం లేకపోయినా తల్లి వారికి పళ్లు తోముకోవడం నేర్పుతుంది. అలాగే ధ్యానం చేయడం మొదట్లోకష్ట మనిపించిన తర్వాత ధ్యాన సాధన సులభమవుతుంది.

**ధ్యానం సామర్థ్యం**

ధ్యానం చేయడం వల్ల గతాన్ని మరిచిపోయి వర్ధమానంలో జీవించడానికి' జీవితంలో ముందుకు సాగడానికి కావలిసిన సామర్థ్యాన్ని చేకూరుస్తుంది.

నాకు ధ్యానం చేయడానికి సమయం లేదు చేయాలని వుంది. వీలుకావడం లేదు. ధ్యానం నేను చేయలేను అని సాకులు చెబుతారు. ఇక్కడ "చెల్లని రూపాయికి గీత లెక్కువ .చాతగానోనికి మాటలెక్కువ" .అనే సామెత గుర్తుకొస్తుంది. నాకు శ్వాస తీసుకోవడానికి సమయం లేదని ఎవరు చెప్పరు.సంపూర్ణ ఆరోగ్యానికి యోగ' ధ్యానం 'ప్రాణాయామం ముఖ్యమైనవి. ఈ మూడు మానవున్ని అన్ని రకాల ఒత్తిడిల నుండి దూరంగా ఉంచుతాయి.

**ధ్యానం యుద్ధాల నివారణ**

ధ్యానం ప్రపంచ దేశాల మధ్య సామరస్యం పెంచి యుద్ధాలు ప్రకృతి సంక్షోభాలనివారణలో బహుముఖ పాత్ర పోషిస్తుంది. ధ్యానం శాంతి ధ్యానం 'శాంతి 'కరుణ 'ఐక్యత పరోపకారం సహకారం 'సహనం పెంచి పోషించడంలో శక్తివంతమైన సాధనం.ధ్యానం ఒక మతం కాదు. ప్రతి మతం లో ధ్యానం మూలాలు ఉన్నాయి.ప్రతి మతం ప్రేమ 'కరుణ శాంతి' సేవలనుఅందిస్తాయి. కాని కాలక్రమేణా వాటిని మరిచిపోయి మత సంఘర్షణలకు హింస కు పాల్పడడం శోచనీయం.

**జీవితం ఆధ్యాత్మికత**

జీవితాన్ని నిలబెట్టేవి నిజమైన ఆధ్యాత్మిక విలువలే ధ్యానం వల్ల ఆధ్యాత్మిక ధార్మిక మానవీయ విలువలు ఇనుమడిస్తాయి. ధ్యానం వల్ల వ్యక్తిలోసమాజంలోఉత్సాహం ఉల్లాసం కలుగుతుంది.

ధ్యానం గొప్ప ఆయుధం సమాజంలో సామరస్యం సంఘీభావం ఐక్యత సమతా మమత మానవ చైతన్యం కలిగించి స్థిరమైన ప్రపంచాన్ని నిర్మించడానికి ధ్యానం గొప్పఆయుధం.

**ధ్యానం గుణాత్మక మార్పులు**

ధ్యానం మనిషి శారీరక మానసిక ఆరోగ్యంలో గుణాత్మక మార్పులు తెస్తుంది. ధ్యానం వల్ల సమయ నిర్వహణ సామర్థ్యాన్ని పెంచి అలసిన మనసుకు తక్షణమే శక్తిని అందిస్తుంది. ధ్యానం మానవులను ఆరోగ్యంగా ఉంచుతుంది. రోగనిరోధక శక్తిని రెట్టింపు చేస్తుంది.ఐ'రా'స బిఅంతర్జాతీయ మొదటి ధ్యాన దినోత్సవం డిసెంబర్21' 2024 ఐక్య రాజ్య సమితి సర్వప్రతినిధి సభ డిసెంబర్21న మొట్టమొదటి ప్రపంచ ధ్యాన దినోత్సవం నిర్వహిస్తుంది.ఆధునిక ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించే సామర్థ్యం ధ్యానానికి ఉందని గుర్తించింది. మానవ జీవితంలో సమాజంలో పెరుగుతున్న ఒత్తిడి 'హింస ఆందోళన 'క్షీణిస్తున్న సంబంధాలు 'విశ్వాసం నమ్మకం సమాజంలో పెంచుతుంది.ధ్యానం శాంతి సామరస్యం ఆత్మను పరిపోషిస్తుంది . మనసుకు ప్రశాంతతను చేకూరుస్తుంది.ఆధునిక ప్రపంచ సవాళ్లకు పరిష్కారం చూపిస్తుంది.ధ్యానం బిసవాళ్లకు పరిష్కారం ధ్యానం మానసిక ఒత్తిడి హింసను తగ్గిస్తుంది. సంఘర్షణలకు పరిష్కారం చూపిస్తుంది. సమాజంలో క్షీణిస్తున్న మానవీయ విలువలు విశ్వాసం పరస్పర సంబంధాలను మెరుగు పరుస్తుంది.ఆధునిక సాంకేతిక 'సామాజిక సమస్యలకు పరిష్కారం చూపుతుంది. ధ్యానం మనసుకు స్పష్టతను కలిగిస్తుంది. భావావేశాల నియంత్రణ జరిగి ధ్యానంతో ఆటుపోట్లను తట్టుకునేశక్తి పెరుగుతుంది .ధ్యానం దివ్య ఔషధంసామాజిక సామరస్యం ఆత్రుత ఆందోళనకు ధ్యానము దివ్య ఔషధం. మెరుగైన మానసిక ఆరోగ్య జీవనశైలి ఏర్పడుతుంది. ధ్యానంతో సానుకూల మానసిక స్థితి ఆరోగ్యకరమైన నిద్ర శక్తిని పెంచుతుంది. చిత్తవైకల్యం తగ్గిస్తుంది. ధ్యానం ఆధునిక ప్రపంచ సవాళ్ళను పరిష్కరించే ఆయుధం.కఠిన పరిస్థితుల్లో మనిషిలో కరుణ ను సంఘీభావాన్ని పెంచి పరస్పరం ఇచ్చి పుచ్చుకునే మానసిక స్థితిని ధ్యానం వల్ల మెరుగు పడుతుంది. ధ్యానం మానవీయ విలువలు ధ్యానంమనిషి మనసుల్లో పేరుకుపోయిన బేధ భావా లను అధిగమించి మమత' మానవత్వం' శాంతి సహనం 'పరిమళించే విధంగా ధ్యానంఉపయోగపడుతుంది.

**ధ్యానం జాతుల సంస్కృతి బిఅవగాహన గౌరవం**

దేశాల మధ్య భౌగోళిక ప్రాంతీయ సమస్యల పరిష్కారానికి జాతుల మధ్యవున్న సంఘర్షణలు వివాదాలు రాజకీయ విబేధాలు అధిగమించి జాతుల మధ్య సంస్కృతి విశ్వాసాల పట్ల అవగాహన గౌరవం ఏర్పడడానికి కావలిసిన సమగ్రమైన పరిష్కారాన్ని ధ్యానం చూపిస్తుంది.

**ధ్యానం పాఠ్యాంశం**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాఠశాలల్లో కళాశాలల్లో ధ్యానం యోగా ప్రాణాయామం పాఠ్యాంశంగా చేర్చి విద్యార్థుల్లో చదువుల వల్ల కలిగే ఒత్తిడిని తగ్గించే తక్షణ చర్యలు ప్రభుత్వం చేపట్టాలి. యువతలో మనో నిబ్బరం ఆత్మస్థైర్యాన్ని పెంచి పోషించే అధ్యయనం అభ్యసనం ప్రక్రియను ప్రవేశ పెట్టాలి. సంపూర్ణ ఆరోగ్య సంరక్షణ ప్రణాళికలు అమలు చెయ్యాలి.ధ్యానంతో హింసా రహిత సమాజ నిర్మాణంలో పౌర సమాజం.వ్యాపార 'వర్తక సంస్థలు 'కార్పొరేట్ కంపెనీలు సంస్థలు '



కంపెనీలలో పనిచేసే ఉద్యోగులకు యోగ' ధ్యానం' ప్రాణాయామం ప్రాక్టీస్ చేయడానికి ధ్యాన కేంద్రాలను 'కౌన్సిలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రతి రోజు ఒక గంట ధ్యానం చేసే విధంగా పని గంటలు నిర్ణయించే విధి విధానాలు అమలు చేయాలి. సమాజంలో సంపూర్ణ ఆరోగ్య సంరక్షణ కొరకు ఊతంగా నిలిచే ధ్యానాన్ని ఐ'రా'స నిర్దేశించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనకు ఉపకరించేట్లు దీర్ఘకాలిక వ్యూహాన్ని అమలు చెయ్యాలి. ధార్మిక సంస్థలు' స్వచ్ఛంధ సంస్థలు 'సామాజిక సేవా సంస్థలు ' మహిళా సంఘాలు ' యువత మీడియా ధ్యానం యొక్క ప్రాధాన్యతను ఒక సామాజిక ఉద్యమంగా కొనసా గించడంలో క్రియా శీలక ? పాత్ర పోషించాలి. యోగ కు అంతర్జాతీయ గుర్తింపులో ముందున్న భారత్ ధ్యానాన్ని ప్రపంచవ్యాప్తంగా విస్తరించడానికి మార్గదర్శిగా నిలిచి భారత్ విశ్వ గురువుగా ఎదుగాలనిఆశిద్దాం .నేదునూరి కనకయ్య అధ్యక్షులుతెలంగాణ ఎకనామిక్ ఫోరం కరీంనగర్9440245771

# వలస పోలేక... పల్లెలో బ్రతకలేక...!

**గ్రామాలన్నీ నగరాలకు వలసబాట**
**కనుమరుగవుతున్న కులవృత్తులు..**
**దరిద్రాన్ని చవి చూస్తున్న వృత్తిదారులు..**
**విజ్ఞానం పోకడలో కొట్టుమిట్టాడుతున్న జనాలు..**
**ఎక్కడ చూసినా రెడీమేడ్స్ ప్రభావం..**

వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు

అందులో ముఖ్యంగా ఎంతో ప్రాధాన్యత కలిగిన కులవృత్తులు రోజురోజుకు కనుమరుగవుతున్న వైనం. తాతల నుండి వస్తున్న కులవృత్తులో మానుకోలేక ఎటు వెళ్లలేక కొందరి జీవనం అగమ గోచరంగా తయారైంది."కులవృత్తికి సాటి రాదు గువ్వల చెన్న" అనే ఒకప్పుడు సామెత ఉండేది ప్రస్తుతం ఆ సామెతలకు అర్థాలే మారిపోయాయి నమ్ముకుంటే పట్టేడు అన్నం కూడా దొరకదన్న నగ్నసత్యం జిర్నిం చుకోలేక భార్య పిల్లలతో వలస పోలేక పల్లెల్లో బ్రతక లేక కుమ్మరి,కమ్మరి, మేదరి,రజక,పద్మశాలి, ఎరుకలి తదితర వృత్తులకు చెందినవారు నేడు కటిక దరిద్రాన్ని చవిచూస్తున్నారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే కులవృత్తులు కాస్త విజ్ఞాన పకోడాలతో కొట్టుకుపోయే ప్రమాదం ఉందన్నది పెద్ద చెప్పున్నా మాట. కూటికోసం కోటి విద్యలు అన్నట్లు కడుపు నింపుకోవడానికి నేటి కాలం పుష్కలమైన మార్గాలు ఉన్నాయి. అయితే కులవృత్తులు చెందిన కుటుంబాలు రెక్కలు ముక్కలు చేసి కష్టపడిన పిడికెడు అన్నం దొరకడం లేదు. జిల్లా నలుమూలల ఈ కుల వృత్తులు ఇప్పటికే వంశపారపారంగా వృత్తుల్లో కొనసాగిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులు అవసరాలకు దృష్ట్యా వృత్తిని వదులుకోలేక ఈ వృత్తిపై ఆధారపడి జీవన సాగిస్తున్నారు నాటు బళ్ళు తయారు చేసి వడ్రంగులు పరిస్థితి మరియు దయనీయంగా మారింది. పందు చక్రాలు ఎన్ని చేసినా తమ బతుకు చక్రాల ముందుకు నడవక జీవితాన్ని దారిద్రంతో గడుతున్నామని అంటున్నారు. వీరిలో కొంతమంది మాత్రమే నాటు బళ్ళు తయారీలో నైపుణ్యం ఉన్నవారే వీరు రెక్కలు ముక్కలు చేసుకున్నా పూట గడవడం కష్టం కష్టతరం అవుతుంది. వీరు నాటు బళ్ళు నాగళ్ళు తదితర వస్తువులు తయారు చేస్తూ వ్యవసాయానికి పనికివచ్చే పరికరాలు తయారు చేస్తున్నారు. నాటుగొల్ల టయానికి ఐదు నెలల సమయం ఉంటుందని మిగిలిన సమయంలో వ్యవసాయ కూలీలుగా వెళ్లి జీవన సాగిస్తున్నామనితెలిపారు. మరికొంతమంది భవన నిర్మాణం కర్ర పనికి వెళుతున్న బోర్వులు పారలు కొడవళ్ళు వంటి వస్తువులు తయారు చేస్తున్నారు. చేసిన తర్వాత వాటిని గూడూరు, కొత్తగూడ, నెక్కొండ, గంగారం వలస సంతల్లో అమ్ముతున్నారు. ఎన్ని కుండా లమ్మిన తమకు తగ్గ కూలి లభించడం లేదని వారు ఆవేదన చెందుతున్నారు. ఎన్ని గంపలు చేసినా గిట్టుబాటు ధర రాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పల్లెల్లోనికి గ్రామాల్లో ఈ కులవృత్తులు చేసుకునే జీవన యానం చేస్తున్న నాయి





బ్రాహ్మణుల తో పాటు పలు కులవృత్తులు కనుమరుగు అయ్యేట్లు కన పడుతున్నాయి. ప్రస్తుతం ఎంత విజ్ఞానం అభివృద్ధి చెందుతున్న పూర్వకాలం నుండి వస్తున్న కులవృత్తులు ఇలా కనుమరుగవుతున్నాయి. బాధాకరమని పెద్దలు పాతతరంవారే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో కుల వృత్తులకు మళ్ళీ ప్రజల్లో ఆదరణ లభించే చర్యలు చేపట్టాలని వారు అభిప్రాయపడుతున్నారు. అలాగే ప్రభుత్వంరుణం సంవత్సరానికి ఎంతో కొంత ఇస్తున్నప్పటికీ అవి సరిపోవటం లేదని బ్యాంకులోని రుణాలు ఇప్పించాలని ఆ కుల వృత్తుల అంటున్నారు.

# జ్వరం కోసం వెళితే బిపి టాబ్లెట్ ఇచ్చిన రామయ్య గూడా ప్రభుత్వాసుపత్రి

**చిన్నపిల్లలకి సిరప్ ఇవ్వవలసిన టాబ్లెట్లు ఇచ్చిన వైనం**
**డాక్టర్ లేకపోవడంతో అక్కడ ఉన్న నర్సే డాక్టర్**
**వ్యాధిగ్రస్తుల ఆరోపణలు**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 21 తెలుగు వెలుగు :

వికారాబాద్ జిల్లా పరిధిలో మున్సిపాలిటీ పరిధిలో రామయ్య గూడా సమీపంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో అక్కడున్న నర్స్ జ్వరానికి ఇవ్వవలసిన మాత్రలు మర్చిపోయి బీపీ మాత్రలు ఇవ్వడం జరిగిందని కొంతమంది వ్యాధిగ్రస్తుల బాధితులు ఆరోపించారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్యం కోసం వెళ్ళిన తలారి తేజస్విని నాలుగు సంవత్సరాలు రాజీవ్ గృహకల్ప బాధితులు తెలిపిన వివరాల ప్రకారం... రాజ గృహకల్ప 11 గంటలకు జ్వరం వచ్చిందని ఐదు సంవత్సరాలు పాపను ఇంటికి దగ్గరగా ఉందని రామాయగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళితే సర్ది జ్వరానికి ఇవ్వవలసిన మాత్రలు ఇవ్వకుండా బిపి మాత్రలు ఐదు సంవత్సరాల పిల్లలకు ఇవ్వటం ఎంతవరకు సరి అయిందో ఉన్నతాధికారులు ఆలోచించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్యులు అందుబాటులో లేకపోతే జిల్లా ఆరోగ్య కేంద్రం నుంచి ఒక డాక్టర్ ఏర్పాటు చేయాలని కోరారు. వైద్యుడు చేయవలసిన పనిని స్థానిక నరుసు చేయడం ద్వారా ప్రణాపస్థితి ఏర్పడితే దానికి బాధ్యులు ఎవరు అని ప్రశ్నించారు...? దేవుని తర్వాత నమ్మేది ఒక డాక్టర్ను మాత్రమే అని పేర్కొన్నారు. అలాంటి వైద్య వృత్తిలో ఇవ్వవలసిన వ్యాధికి మాత్రలు ఇవ్వకుండా మరో వ్యాధికి మాత్రలు ఇస్తే ప్రభుత్వ ఆసుపత్రి పై ఉన్న నమ్మకం కూడా ప్రజలలో పోతుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఇప్పుడిప్పుడే ప్రజలు వైద్యం కోసం వస్తూ ఉంటే ఇలాంటి సంఘటనలు జరిగితే సాధారణ ప్రజలు వైద్యం కోసం ఎక్కడికి వెళ్లాలని ఆరోపించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పట్ల ఉన్నత అధికారులు తనిఖీలు లేకపోవడం ద్వారానే ఇలా జరుగుతుందని ఆరోపించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ ఆసుపత్రిలపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు.






# ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను మున్సిపల్ సిబ్బందితో కలిసి సేకరించిన

## కార్పొరేటర్ రోజా దేవి

తెలుగు వెలుగు ప్రతినిధి, శేర్లింగంపల్లి

శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్లోని వీకర్ సెక్షన్ కాలనీ వెంకటేశ్వర్ నగర్ లో ఇందిరమ్మ ఇండ్లు పథకం కొరకు అప్లై చేసుకున్న వారిని గుర్తించడం కోసం సిఓ పాపయ్య గౌడ్ తో కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజాపాలన అని దరఖాస్తుల స్వీకరించడం జరిగిందని తెలిపారు. దానిలో ముఖ్యంగా ఆరు గ్యారెంటీలు 420 అమలు చేస్తామని చెప్పి మహాలక్ష్మి పథకం, గృహలక్ష్మి, ఇందిరమ్మ ఇల్లు, చేయూత, రైతు భరోసా పథకాల కింద అప్లై చేసుకోమని దరఖాస్తులు తీసుకోవడం జరిగిం దన్నారు. ఏదైతే ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా ప్రజాపాలన అప్లికేషన్స్ దారులు అక్కడికి 50మంది వస్తే దాదాపు 30 మంది వరకి ఇందిరమ్మ ఇండ్లు పథకంలో ఆన్లైన్లో ఎంట్రీ లేదని చెప్తా ఉన్నారు. ఇవి 20 మందిలో కూడా వాళ్ళు ఐదు స్కీం లకి అప్లై చేసుకుంటే ఏదో ఒక స్కీం రెండు స్కీములు మాత్రమే ఆన్లైన్లో ఎంటర్ అయ్యి ఉన్నాయి. ఈ విధంగా మా డివిజన్లో అప్లై చేసిన వారిలో 40% కూడా ఎంట్రీ కాలేవు సంవత్సరం అయిపోతా ఉందనీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చి అసలు ఇందిరమ్మ ఇల్లు ఎక్కడ కడుతున్నారు ఎన్ని కడుతున్నారు అన్న క్లారిటీ ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిది అన్నారు. ఇప్పటికే అప్లై చేసిన ఫామ్ లో ఎంట్రీలు చేయక ప్రజలు వార్డ్ ఆఫీస్ చుట్టూ తిరుగుతూ అలాగే మీరు పెట్టిన జ్యోతిరావు పూలే ప్రజా భవన్ కి వెళ్లినా కూడా ఎవరు స్పందించడం లేదని చెప్పి ప్రజలు వాపోతా ఉన్నారు కావున ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గాని మంత్రులు గాని స్పందించి మరి ఎవరైతే ఆన్లైన్ ఎంట్రీ కాలేదు అప్పుడు ఎవరైతే లేనివారు ఉన్నారో వారందరికీ కూడా అవకాశం ఇచ్చి ఈ పథకాలు వాళ్ళందరకి కూడా అందించే విధంగా చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. మీరు కనుక వీలైనంత తొందరగా వీళ్ళకి అవకాశం




ఇవ్వకపోతే వీళ్ళు అందరిని తీసుకొని ముఖ్యమంత్రి నివాసం డిప్యూటీ ముఖ్యమంత్రి నివసిస్తున్నటువంటి ప్రజా దర్బార్ కి వెళ్లి ధర్నా చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వేముల ఆంజనేయులు, జగదీష్ గౌడ్, రాజశేఖర్, రమేష్ రావు, బాబు, రవీందర్రావు, నాగార్జున, భారతి చౌదరి, తానారాం, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# బలిజపల్లి జంగమాయపల్లి జంట గ్రామాలను వేరు,వేరు గ్రామ పంచాయితీలు గా కొనసాగించాలి.

**అభివృద్ధి నినాదంతో సాధించుకున్న హక్కును**
**రాజకీయ లబ్ధికోసం స్వార్థ రాజకీయాల కోసం కొందరి కుట్ర.**

వనపర్తి ప్రతినిధి డిసెంబర్ 21 తెలుగు వెలుగు న్యూస్

ఉమ్మడి గ్రామపంచాయితి గా చేస్తే మరో లగచర్ల ఉద్యమం చేస్తాం 30ఏండ్లుగా పోరాటం చేసి గ్రామాల అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత మా కలను నిరంజన్ రెడ్డి నెరవేర్చి బలిజేపల్లి జంగమాయపల్లి గ్రామాలను ప్రత్యేక గ్రామపంచాయతిలుగా చేశారని వేరు వేరు గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు అయిన తర్వాత గ్రామాలు శరవేగంతో అభివృద్ధి చెందాయని రెండు గ్రామాల ప్రజలం ఐకమత్యంతో మెలుగుతున్నామని ఆటువంటి మామధ్య మనస్పర్థలు,విబేధాలు సృష్టించి మళ్ళీ రెండు గ్రామాలను కలిపి ఉమ్మడి గ్రామ పంచాయితీగా చేసి లబ్ధిపొందాలని స్థానిక ఎంఎల్ఎ మేఘారెడ్డి,మాజీ జడ్పిటిసి రమేష్ గౌడ్ కుట్ర పన్నుతున్నారని విట్ట నరసింహ రెడ్డి రైతు బంధు అధ్యక్షులు గట్టు.నగేష్ మాజీ ఉప సర్పంచ్ విట్టా.సంజీవ్ రెడ్డి గ్రామ అధ్యక్షులు కుమ్మరి. బాలస్వామి ఆరోపించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాభిప్రాయం తీసుకోకుండా ఏకపక్షంగా అధికారం ఉంది కదా అని తమ రాజకీయ లబ్ధికోసం గ్రామాల మధ్య చిచ్చు పెట్టడాన్ని సహించబోమని హెచ్చరించారు. ఎవరికి వారు పంచాయితీ భవనాలు నిర్మించుకొని, రెవెన్యూ రికార్డు ఏర్పాటు చేసుకొని అభివృద్ధి దశలో కొనసాగుతున్న మాపట్ల రాజకీయ కుట్రలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రజా భిప్రాయం తీసుకోకుండా మళ్ళీ ఉమ్మడి గ్రామ పంచాయితీ చేయడానికి నిర్ణయం తీసుకుంటే తీవ్ర స్థాయిలో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. శనివారం కలెక్టర్ ని కలసి వినతిపత్రం సమర్పించారు.మా అభిప్రాయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని డిమాండ్ చేశామని తెలిపారు. ఈ సమావేశంలో రాములు, బోయ.మంగయ్య,బోయ. రాములు, పి.కృష్ణారెడ్డి, జె.జగదీశ్వర్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి నరేందర్ రెడ్డి,నరేష్, హరిజన్.వెంకటేష్,బి.రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన

## మహమ్మద్ అంజాదుల్లా ఖాన్..

తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 21

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ శాసనసభ్యులు జనహృదయనేత పాడి కౌశిక్ రెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం హుజురాబాద్ పట్టణ కేంద్రంలో గల అంబేద్కర్ చౌక్ వద్దా బీ ఆర్ఎస్ మైనార్టీ యువ నేత మహమ్మద్ అంజాదుల్లా ఖాన్,అధ్యక్షతన ఎమ్మెల్యే కౌశిక్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.. కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కౌశిక్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.. కార్యక్రమంలో మోలుగు పూర్ణ చందర్,ఎండీ ఇమ్రాన్, అర్ష ,అఖిల్,మునవర్,షఫీ పార్టీ కార్యకర్తలు పాడి కౌశిక్ రెడ్డి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని సంబరాలు జరుపుకున్నారు..



# సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న

## కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్...

**మహిళలకు చీరల పంపిణీ...**

తెలుగు వెలుగు ప్రతినిధి

క్రిస్మస్ పండుగ సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శంషిగుడా ఆదర్శ్ నగర్ లోని గ్లోరియస్ ప్రార్థన మందిరం పాస్టర్ యం.యం.సురేష్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన సెమి క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిధిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కార్పొరేటర్ చేతులమీదుగా మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ రెవ ఏడివి ప్రసాద్, యం.రాజు, సామ్ జాషువ, జయరాజు, ఏ. గోపి, శైలిస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# పల్లె దవాఖానా'లను ప్రతి ఒక్కరూ సద్వినియోగపరచుకోవాలి...

## కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్..

తెలుగు వెలుగు ప్రతినిధి

పల్లె దవాఖానా'లను ప్రతి ఒక్కరూ సద్వినియోగపరచుకోవాలనీ ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పేర్కొన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ 1వ ఫేస్ లోని పల్లె దవాఖాన ను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ శనివారం తనిఖీ చేసి, వారు అందిస్తున్న వైద్య సేవల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పల్లె, బస్తి దవాఖాన, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల రూపేనా ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకుని రోగాలకు దూరంగా ఉండాలని అన్నారు. పల్లె దవాఖానలో బిపి, షుగర్ కు సంబంధించిన మాత్రలు(టాబ్లెట్స్) కొరత ఉందని డాక్టర్ తో మాట్లాడిన తరువాత తెలిసిందని అన్నారు. వెంటనే ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి మాత్రలు త్వరగా వచ్చే ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, పోశెట్టిగౌడ్, బి.వెంకటేష్ గౌడ్, కుమార చారి, రాంరెడ్డి, రఘు, నరసింహ రెడ్డి, హేమలత, రాజేందర్, డాక్టర్ సాయి కృష్ణ, ఏ.ఎన్.ఎం శశికళ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ ఎస్ ఏ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి సమ్మె విరమింప చేయాలి

**కేజీబీవీ లో విద్యార్థినిలకు సమ్మెతో నష్టం జరగకుండా చూడాలి**

**ఏఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు వై మహేందర్**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 21 తెలుగు వెలుగు :**



సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్టు లో పనిచేస్తున్న ఉద్యోగులు తమను విద్యా శాఖలో విలీనం చేయాలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో సమ్మె చేస్తున్న సందర్భంలో అప్పటి ప్రతిపక్ష నాయకుడిగా రేవంత్ రెడ్డి మద్దతు ఇచ్చి మాట్లాడుతూ చాయ్ తాగినంత సేపట్లో మీ సమస్య పరిష్కారం చేయచ్చని మాట్లాడి అప్పటి ప్రభుత్వాన్ని విమర్శించడం జరిగింది.కానీ ఇప్పుడు అధికారంలోకి వచ్చాక ఎస్ ఎస్ ఏ ఉద్యోగుల సమస్యలను పట్టించుకోకపోవడం వల్ల ఉద్యోగులు మళ్లీ సమ్మెలోకి దిగడం జరిగింది. దీనివల్ల ప్రధానంగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల సిబ్బంది ఈ సమ్మెలో అత్యధికంగా పాల్గొంటున్నారు కేజీబీవీ లల్లో చదువుకునే విద్యార్థినిల యొక్క బోధన పూర్తిగా స్తంభించి పోవడం వల్ల విద్యార్థులు నష్టపోతున్నా ఆర్థికంగా సామాజికంగా వెనుకబడినటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు చెందినటువంటి విద్యార్థులు చదువుకునే కేజీబీవీలకు సేవలందిస్తున్నటువంటి సిబ్బంది చాలీచాలని వేతనాలతో తక్కువ మంది సిబ్బందితో ఎక్కువ పని చేస్తూ నైట్ డ్యూటీ లను చేస్తూ విద్యార్థులతో మంచి ప్రతిభావంతులుగా తీర్చిదిద్దడంలో అశేషంగా కృషి చేస్తున్నటువంటి మహిళా ఉపాధ్యాయునీలు కనీసం వారానికి ఒక సెలవుకు నోచుకోకుండా పిల్లల కోసం పని చేస్తున్నటువంటి నాన్ టీచింగ్ సిబ్బంది నిత్యం సమస్యలతో యుద్ధం చేస్తూ పిల్లల కోసం రాత్రి పగలు తేడా లేకుండా పండగలు వారాంతపు సెలవులు ఎండాకాలం సెలవులు కూడా ఏనాడు ఎరగకుండా సర్వం శక్తినంత ధారపోస్తు కేజీబీవీ సంస్థల బలోపేతానికి కృషి చేస్తున్నారు మండల స్థాయిలో ఆపరేటర్లు ఇలా అనేకమంది సిబ్బంది విద్యాభివృద్ధి కోసం విద్యావ్యవస్థలో పనిచేస్తూ తమకుగౌరవప్రదమైనటువంటి వేతనం ఇవ్వాలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి విద్యా శాఖలో విలీనం చేయాలని చేస్తున్న పోరాటం ఇది.ప్రభుత్వం ఒక సామాజిక బాధ్యతగా చూడాలి వెంటనే ఉద్యోగుల యొక్క డిమాండ్లను పరిష్కారం చేసి సమ్మె విరమింప చేసి విద్యార్థినులకు తరగతులు ప్రారంభమై వారి యొక్క విద్య ముందు కొనసాగేలా చూడాలి ప్రభుత్వం మొండి పట్టుతో పోతే జరిగే నష్టం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సామాజిక వెనుకబడినటువంటి విద్యార్థులకు తీరని నష్టం జరిగే ప్రమాదం ఉంది.

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే పేదవాని సొంతింటి కల సాకారం

**-ఇల్లందలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో అధికారులు, కమిటీ సభ్యులు**

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేర్చే దిశగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తుందని కాంగ్రెస్ పార్టీ ఇల్లంద గ్రామ అధ్యక్షులు తాళ్లపెల్లి శ్రీనివాస్ అన్నారు.శనివారం మండలంలోని ఇల్లంద గ్రామంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రామారావు ఆధ్వర్యంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల ఇంటింటి సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇల్లంద గ్రామ అధ్యక్షులు తాళ్లపెల్లి శ్రీనివాస్ సర్వే లో పాల్గొని అర్జీదారుల స్థలాలను పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహ పథకంలో భాగంగా నిర్వహిస్తున్న సర్వే పూర్తి పారదర్శకంగా జరుగుతుందని, ఎలాంటి అవకతవకలు లేకుండా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.సర్వేకు వచ్చే అధికారులకు గ్రామ ప్రజలు సహకరించి పూర్తి వివరాలను తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు గడ్డం సమ్మయ్య, తాటికాయల మంజుల,ఎద్దు రాజేంద్రప్రసాద్,జోగుల పరుశు రాములు,గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వాలంటే పౌష్టికాహారం తప్పనిసరి

**-అయోడిన్ లోపంతో అనేక రుగ్మతలు ఎదుర్కొంటున్న**

**గర్భిణీ స్త్రీలు,బాలింతలు**

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

అయోడిన్ ఉప్పు లోపం వల్ల,థైరాయిడ్,గాయిటర్ లాంటి వ్యాధులు వస్తాయని,గర్భిణీ స్త్రీ ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వాలంటే పౌష్టికాహారం తప్పక తీసుకోవాలని డిడబ్ల్యూఓ రాజమణి తెలిపారు. శనివారం వర్ధన్నపేట ప్రాజెక్టు పరిధిలోని వర్ధన్నపేట ఐసీడీఎస్ కేంద్రంలో ఐటిసి,ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా సహకారంతో ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల శిక్షణలో భాగంగా అంగన్వాడీ కార్యకర్తలకు అయోడిన్ లోపం,రుగ్మతలు,పౌష్టికాహారం యొక్క ఆవశ్యకత పట్ల అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డిడబ్ల్యూఓ రాజమణి మాట్లాడుతూ అయోడిన్ లోపం వల్ల గర్భిణీ స్త్రీలు,బాలింతలు, కౌమార బాలబాలికలు అనేక రుగ్మతలు ఎదుర్కుంటున్నారని అన్నారు.మన పెరటి తోటలో సీజనల్ గా దొరికే పండ్లు,కూరగాయలు, ఆకుకూరలు క్రమం తప్పకుండా తినాలని సూచించారు.ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి కెఎంసి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్.వి.అనూష పాల్గొని అంగన్వాడీ కార్యకర్తలకు అయోడిన్ ఉప్పు లోపం వల్ల,థైరాయిడ్,గాయిటర్ లాంటి వ్యాధులు వస్తాయని తెలిపారు.ప్రతి తల్లి తను ఆరోగ్యంగా ఉంటూ కుటుంబాన్ని ఆరోగ్యవంతంగా ఉంచాలని కోరారు.బాలింత స్త్రీలు తీసుకునే ఆహారం పైనే బిడ్డకు ఇచ్చే పాలు ఆధారపడి ఉంటాయి.ఈ సమావేశంలో సీడీపీఓ దెబోర,పోషణ అభియాన్ కో ఆర్డినేటర్ కార్తీక్,గ్లోబల్ డెవలప్మెంట్ ఆర్గనైజషన్ జిల్లా కోఆర్డినేటర్ నల్లబెల్లి రాజు,వర్ధన్నపేట ఓఆర్డబ్ల్యూ పంజా నరేష్,గీసుగొండ శివ,సూపర్వైజర్,అంగన్వాడీ టీచర్స్,తదితరులు పాల్గొన్నారు.



# వైష్ణవి హై స్కూల్ లో ఘనంగా జాతీయ మ్యాథ్స్ డే వేడుకలు





**మ్యాథ్స్ డే సెలబ్రేషన్స్ కార్యక్రమానికి**

**ముఖ్య అతిథిగా హాజరైన**

**మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి**

**మంజుల రమేష్**

**ప్రిన్సిపాల్ పద్మ నర్సిములు**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

**డిసెంబర్ 21 తెలుగు వెలుగు:**

వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని వైష్ణవి హై స్కూల్ లో జాతీయ మ్యాథ్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ హాజరై మాట్లాడుతూ గణిత సమస్యలను తన అపార మేధా సంపత్తితో చిటికెలోనే పరిష్కరించి వారి నుంచి ప్రశంసలుందుకున్నారు శ్రీనివాస్ రామానుజన్ అని కొనియాడారు. ప్రిన్సిపాల్ పద్మ నర్సింలు మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ పుట్టిన రోజును జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకుంటున్నాం అని తెలియజేశారు. నిరుపేద కుటుంబంలో జన్మించిన రామానుజన్ గణితంపై ఎక్కువ శ్రద్ధ పెట్టడంతో ఎఫ్ఏ పరీక్షల్లో తప్పారు. తన మేధతో క్లిష్టమైన గణిత సూత్రాలను అవలీలగా చేసి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు దక్కించుకున్నారు. రామానుజన్‌లోని ప్రతిభను బయటకు తీసింది మాత్రం జీఎస్ కార్ రచించిన గణిత పుస్తకం.సర్వశాస్త్రాలకు తల్లివంటిది గణితం, అటువంటి గణితశాస్త్రానికి పుట్టిల్లు భారతదేశము. మిగిలిన ప్రపంచములో విజ్ఞానశాస్త్రము ఉదయించకముందే ఇక్కడ మహాపురుషులు ఖగోళశాస్త్రాన్ని అత్యున్నత స్థాయికి తీసుకు వెళ్ళారు. కాల గమనము, గ్రహణాల అంచనాలు, పంచాంగ నిర్మాణము వంటివన్నీ వారి ప్రతిభకు నిదర్శనము. అంకెలు కనుగొన్నది, గణితంలో కీలకమైన సున్నాని కనుగొన్నది భారతీయులే అని, భారతీయుల గణిత వేత్తల ఘనతను పిల్లలకు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ యాస్కి సునీల్, ప్రిన్సిపాల్ పద్మ నర్సింలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏసిపి చేతులమీదుగా కరాటే మెడల్స్ ప్రదానోత్సవం

**తెలుగు వెలుగు ప్రతినిధి సిద్దిపేట 2024 డిసెంబర్ 21**

ఇటీవల డిసెంబర్ 15 ఆదివారం రోజున హైదరాబాద్ షాపూర్ నగర్ లో 4 వ నేషనల్ లెవెల్ కుంగ్ ఫు మరియు కరాటే టోర్నమెంట్ నిర్వహించారు అందులో భాగంగా సిద్దిపేట కరాటే మాస్టర్ మదు చేతులమీద శిక్షణ పొందిన 32 మంది విద్యార్థులు పాల్గొనగా గోల్డ్, సిల్వర్, బ్రోంస్ మెడల్స్ సాధించారు టోర్నమెంట్ అనంతరం సర్టిఫికెట్స్ మెడల్స్ సిద్దిపేట %ూజ్రూ% మదు గారి చేతులమీదుగా అందచేశారు.




# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**వరంగల్ జిల్లా ప్రతి నిధి తెలుగు వెలుగు**

తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న క్రిస్మస్ పండుగ వేడుకలలో బాగంగా నర్సంపేట సిటిజన్ క్లబ్ శనివారం క్రిస్మస్ వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా అడిషనల్ కలెక్టర్ జి. సంధ్య రాణి మాట్లాడుతూ క్రిస్మస్ వేడుకలు మతాలకు అతీతంగా నిర్వహించుకోవడం మన లౌకిక భారత దేశంలోనే సాధ్యమన్నారు.క్రీస్తు మార్గం అనుసరించి సమాజానికి ఉపయోగపడాలన్నారు. ఈకార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి , నర్సంపేట ఆర్ డివో ఉమారాణి , వరంగల్ జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి టి. రమేష్ , నర్సంపేట మార్కెట్ ఛైర్మన్ పాలాయి శ్రీనివాస్ ,నర్సంపేట తహశీల్ధార్ రాజేష్ , మునిసిపల్ కౌన్సిలర్లు , నర్సంపేట నియోజకవర్గంలోని చర్చిల పాస్టర్లు పాల్గొన్నారు.




# రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ ను కలిసిన

**పర్వతగిరి మండల కాంగ్రెస్ నాయకులు.**

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

తెలంగాణ రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమింపబడిన రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు అన్వేష్ రెడ్డి ని జిల్లా కిసాన్ కాంగ్రెస్ అద్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు ఆధ్వర్యంలో పర్వతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, మండల నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు ,అనంతరం మండలంలో రైతులు పండించే పంటల వివరాలు భూముల స్వభావం గురించి మండల నాయకులు చైర్మన్ కు వివరించారు ,మండలంలో విత్తన అభివృద్ధి పంటల కోసం సహకారం అందించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ నాయకులు భాస్కర్ నాయక్ ,మోహన్ నాయక్ రవి, చిరంజీవి పాల్గొన్నారు



# మర్రి జంగిరెడ్డి కి ఘన నివాళులు అర్పించిన

**మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి డిసెంబర్ 21 తెలుగు సత్తా న్యూస్**

నాగర్ కర్నూలు మాజీ ఎంఎల్ఏ మర్రి జనార్ధన్ రెడ్డి తండ్రి మర్రి జంగిరెడ్డి మరణించాడు. వారి అంత్యక్రియలు తిమ్మాజీపేట్ మండలం జంగిరెడ్డి స్వగ్రామం నేరళ్ళ గ్రామములో జరగనున్నాయి.మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వారి పార్థివదేహాన్ని కి పూలమాలలు సమర్పించిన ఘనంగా నివాళులు అర్పించిన మర్రి జమునా జనార్ధన్ రెడ్డి దంపతులను పరామర్శించారు.





# సంగారెడ్డిలో అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ర్యాలీ

**టి పి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కామెంట్స్**

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

పార్లమెంట్ లో స్పీకర్ సాక్షిగా అమిత్ షా అంబేద్కర్ ని అవమానించారు.అంబేద్కర్ రాసిన రాజ్యాంగం దేశ ప్రజలకు రక్షణ కవచం అమిత్ షా మాటల్ని ప్రధాని మోడీ సమర్థించారు.అందుకే రాహుల్ గాంధీ అమిత్ షా వ్యాఖ్యలపై నిరసనగా పోరాటం చేస్తున్నారు.రాహుల్ గాంధీని పార్లమెంట్ లోపలికి రానివ్వకుండా బీజేపీ కుట్ర పన్ని కేసులు పెట్టారు.రాహుల్ గాంధీకి భయపడే బీజేపీ కేసులు పేడుతుంది.ఈ నిరసన కార్యక్రమం ఆగదు... అమిత్ షా క్షమాపణలు చెప్పేవరకు పోరాటం కొనసాగుతూ వుంటుంది.జవహర్ లాల్ క్యాబినెట్ లో అంబేద్కర్ రాజ్యాంగం రాశారుగాంధీ కుటుంబ చరిత్ర చాలా గొప్పది...వాళ్ళది త్యాగాల కుటుంబందళితుణ్ణి పార్టీ అధ్యక్షున్ని చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అమిత్ షా, మోడీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పేంత వరకు ఈ పోరాటం ఆగదు





# పుష్పా-2 ఘటన ఎంతో కలిచివేసింది...

## కనీసం మానవత్వం చూపని సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు

**సమాజం ఎటువైపు పోతుంది..**

**హీరోలంటే.. తెరపైన కాదు.. నిజజీవితంలో చూపాలి**

**హీరోలను అరెస్టు చేయకుండా ఏమైనా చట్టాలు ఉన్నాయా..? ఉంటే చెప్పండి.. అలా నడుచుకుంటాం :**

**తల్లి చనిపోయి.. కుమారుడు ఆస్పత్రిలో ఉంటే కనీసం ఒక్కరూ చూడలేదు**

**అసెంబ్లీలో భావోద్వేగానికి గురైన సీఎం రేవంత్‌రెడ్డి**

నల్లగొండ, డిసెంబర్ 21
తెలుగు వెలుగు:

కొన్నికొన్ని సంఘటనలు చూస్తే మనసు చలించిపోతుందని, అసలు సమాజం ఎటువైపు పోతుందని బాధేస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి శనివారం జరిగిన అసెంబ్లీలో సమావేశంలో తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. అసెంబ్లీ సమావేశంలో భాగంగా పుష్పా-2 సినిమా బెన్‌ఫిట్ షో సందర్భంగా సంధ్య థియేటర్‌లో జరిగిన ప్రస్తావన సందర్భంగా సీఎం మాట్లాడారు. పుష్పా-2కు సంబంధించి టిక్కెట ధరలు విషయంలో, బెన్‌ఫిట్ షోకు సంబంధించి ప్రభుత్వమే అనుమతి ఇచ్చిందని సీఎం గుర్తు చేశారు. కానీ బెన్‌ఫిట్ షోకు వస్తే జనం కిక్కిరిసి ఉంటారని, కనీసం జ్ఞానం లేకుండా లేకుండా, పోలీసులకు సరైన సమాచారం ఇవ్వకుండా థియేటర్‌కు రావడంతో ఒక మహిళ చనిపోవడంతోపాటు ఆమె కుమారుడు అపస్మార స్థితిలో ఉన్నాడని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరిగినా కనీసం చలనం కూడా లేకుండా అక్కడ ఉండి సినిమా చూస్తా అనడం దేనికి సంకేతమని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఇంకా అక్కడే ఉంటే మరింత ప్రమాదం జరుగుతుందని సినీహీరో అల్లుఅర్జున్‌కు చెప్పిన పోలీసులు ఇప్పటికే ఒకరు చనిపోయారు, ఒకరి పరిస్థితి ప్రమాదకరంగా ఉందని చెప్పినా కూడా వెళ్లకుండా ఉండటంతో మీరు ఇక్కడే ఉంటే అరెస్టు చేయాల్సి వస్తుందని అనడంతో అప్పుడు వెళ్లిపోయారన్నారు. అది కూడా వెళ్లే సమయంలో ఓపెన్‌టాప్ జీపులో చేతులు బయటకు ఊపుతూ కనీసం ఎవరూ చనిపోయారు, ఎవరూ గాయాలు పాలయ్యారు అని చూడకుండా ఉండటం ఎంత వరకు సబబు అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఇప్పటికీ ప్రమాదంలో గాయపడిన బాబు పరిస్థితి ఆందోళన కరంగా ఉందని కనీసం సినీ పెద్దలు కానీ, రాజకీయ ప్రముఖులు కానీ వెళ్ల



లేదని ఇదా అధ్యక్ష మానవత్వం అంటే అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఒక్కరోజు జైలులో ఉన్నందుకు అల్లుఅర్జున్‌కు పదుల సంఖ్యలో పరామర్శలు, ప్రభుత్వంపైన విమర్శలు చేస్తున్నారని, అల్లుఅర్జున్ ఏమైనా గాయపడ్డారా..? ఏమైనా జరిగిందా..? అని నిలదీశారు. ఒక్క రోజు జైలులో ఉంటేనే మీకు అలా ఉంటే అక్కడ ఒకరి ప్రాణం పోవటంతో, ఏమీన తెలియని చిన్నారి కోమాలోకి వెళ్లిపోతే బాధ కలగదా అని అన్నారు. అల్లుఅర్జున్‌ను కావాలనే ప్రభుత్వం అరెస్టు చేసిందని పదేళ్లు పాలించిన ఒక నాయకుడు ట్విటర్‌లో ఇష్టం వచ్చినట్లు కామెంట్లు పెడుతున్నారని, సమాజం ఎటువైపు పోతుందని ఆయనకు కనీస మానవత్వం కూడా లేదా అని ప్రశ్నించారు. అదే మన ఇంట్లో ఇలాంటి ఘటన జరిగితే మనం ఊరుకుంటామా అని అన్నారు. మరీ అలాంటప్పుడు సినీ హీరోలను అరెస్టు చేయవద్దని ఏమైనా చట్టాలు ఉన్నాయా.. లేకపోతే చేయండి అధ్యక్షా.. అలానే చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ఒకింత అసహనానికి లోనయ్యారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చేసిన చట్టం ప్రకారం పోలీసులు నడుచుకుంటారని వారు రాజకీయ నాయకులా.. సినీ హీరోలా అని చూడరని అన్నారు. నిజంగా హీరోలంటే తెరపైన కాదు.. నిజజీవితంలో ఎలా ఉండాలో చూపిస్తే వారిని ప్రేమిస్తే అభిమానులకు మేలు జరుగుతుందని ఆయన హితవు పలికారు. ఇప్పటికైనా అర్ధంపర్ధంలేని కామెంట్లు చేయకుండా కనీస మానవత్వాన్ని చాటుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

# ఘనంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు...

**కెపిహెచ్బి వైఎస్ఆర్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో కేక్ కటింగ్, రక్తదానాలు, అన్నదాన కార్యక్రమాలు...**

**వైయస్ జగన్ పేదల పక్షపాతి, సంక్షేమ సారథి అని కొనియాడిన నేతలు...**

తెలుగు వెలుగు ప్రతినిధి




వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం కేపీహెచ్బీ కాలనీ రమ్య గ్రౌండ్ లో వైఎస్ఆర్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వందలాది మంది వై ఎస్ అభిమానులు తరలి వచ్చి వేడుకల్లో పాల్గొన్నారు. వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథులుగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం నిర్వహించిన వేడుకలలో ఆంధ్రప్రదేశ్ మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీలు సతీష్ రెడ్డి, శివరామిరెడ్డి, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, సాక్షి మీడియా ఫైనాన్స్ డైరెక్టర్ ఈశ్వరప్రసాద్ రెడ్డి, మాజీ చైర్మెన్ చల్లా మధుసూదన్ రెడ్డి వైఎస్ఆర్ సీపీ అధికార ప్రతినిధి శ్యామల లుపాల్గొని ప్రత్యేకంగా తయారు చేసిన కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి పేదల సంక్షేమమే ధ్యేయంగా పథకాలను ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేశారని కొనియాడారు. వైయస్ జగన్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఎంతో గొప్పవని, రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఏపీలో ఎప్పడు ఎన్నికలు వచ్చినా మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ అభిమాన సంఘం నేతలు బండి మధుసూదన్ రెడ్డి, బి.శివారెడ్డి, జి.ఎల్.ఎన్.రెడ్డి, జయ చంద్రారెడ్డి, శేషారెడ్డి, గాలి రెడ్డి, జగదీష్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, రమణారెడ్డి, సుబ్బారెడ్డి, గౌతంరెడ్డి, శేఖర్ రెడ్డి అనిమిరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, కే.శేఖర్ రెడ్డి, డి. శ్రీనివాస్ రెడ్డి, సుబ్బరామిరెడ్డి, తిరుపతి చారి, తులసిరెడ్డి, టీ ఎల్ ఆర్ , గొట్టం కోటి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు టెంపుల్ బస్టాప్ చౌరస్తాలోని స్వర్గీయ వై ఎస్ ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వందలాది మంది వై ఎస్ జగన్ అభిమానులు తరలిరావడంతో రమ్యగ్రౌండ్ ప్రాంతం సందడిగమారింది. అన్న సమారాధన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో స్థానికులు మహిళలు పాల్గొన్నారు.

# కొత్త సంవత్సరం వేళ డ్రగ్స్ కలకలం

**వరుసదాడుల్లో భారీగా మాదకద్రవ్యాల పట్టివేత**

**న్యూ ఇయర్ వేడుకలపై పోలీసుల డేగకన్ను**

హైదరాబాద్,డిసెంబర్21
తెలుగు వెలుగు:

మరికొద్దిరోజుల్లో న్యూఇయర్ రాబోతోండగా హైదరాబాద్‌లో డ్రగ్స్ కలకలం రేపాయి. ఇటీవలి కాలంలో వరుసగా డ్రగ్స్ పట్టివేతలు కలకలం రేపుతున్నాయి. అయితే న్యూఇయరే టా÷-గ్గ÷ట్‌గా కొందరు డ్రగ్ ఫెడ్లర్‌లు.. న్యూఇయర్ వేడుకల్లో డ్రగ్స్ వినియోగానికి ప్రయత్నిస్తుంటారు. ఇప్పటికే వివిధ రాష్ట్రాల నుంచి పలు విధాలుగా డ్రగ్స్‌ను నగరానికి తీసుకువచ్చేందుకు యత్నించారు. అయితే వారి చర్యలను పోలీసులు ఎప్పటికప్పుడు భగ్నం చేస్తూ వచ్చారు. డ్రగ్స్ సరఫరాపై గత కొద్దిరోజులుగా నిఘా పెట్టిన పోలీసులు.. పెద్ద మొత్తంలో డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ సరఫరా చేస్తున్న వారిని అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. డ్రగ్స్‌తో పాటు గంజాయి, హెరాయిన్‌ను పోలీసులు పట్టుకున్నారు. ఇదిలా ఉండగా.. న్యూఇయర్ వేడుకల్లో డ్రగ్స్ వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఈ అంశంపై నార్కోటిక్ బ్యూరో ఎస్పీ సాయి చైతన్య మాట్లాడుతూ.. న్యూ ఇయర్ వేడుకలు సందర్భంగా డ్రగ్స్‌పై పటిష్ట నిఘా ఏర్పాటు చేశామన్నారు. కొత్త సంవత్సరాన్ని ఎంతో ఘనంగా ఆహ్వానించేందుకు ఎన్నో ఈవెంట్లు చేస్తుంటారు. న్యూఇయర్ వేడుకలను ఎంతో గ్రాండ్‌గా నిర్వహిస్తుంటారు. పెద్ద పెద్ద ఈవెంట్లను ఏర్పాటు చేస్తుంటారు.లోకల్ పోలీసులతో కోఆర్డినేట్ చేసుకుంటూ ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. గత 15 రోజుల్లో నాలుగున్నర కోట్ల డ్రగ్స్‌ను పట్టుకున్నామని.. 266 డాగ్స్‌తో రాష్ట్ర వ్యాప్తంగా తనిఖీలు చేశామని చెప్పారు. 100 మీటర్ల దూరంలో ఓ ఇంటిపై పెంచుతున్న గంజాయి మొక్కలను కూడా డాగ్స్ గుర్తించాయన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి డ్రగ్స్‌ను మన రాష్ట్రంలోకి రావడానికి ముందే అడ్డుకోగలుగుతున్నామని తెలిపారు. గత 15 రోజుల కాలంలో 641 కిలోల గంజాయి, 15 కిలోల గంజాయి చా÷-లకెట్లు, 1600 గ్రాముల హాష్ ఆయిల్, 1383 గ్రాముల ఎండిఎంఏ, 1000 గ్రాముల ఓపీఎం చరాస్, 53 గ్రాముల పాపిష్ట ను పట్టుకున్నామని తెలిపారు. 44 గ్రాముల హెరాయిన్‌తో పాటు 148 కేసులను రిజిస్టర్ చేసి 315 మంది నేరస్తులను అరెస్ట్ చేశామని చెప్పారు. అలాగే ఈవెంట్ ఆర్గనైజర్లు డీజే ప్లేయర్ల ట్రాక్ రికార్డు చెక్ చేసుకోవాలన్నారు. ఈవెంట్లలో



డ్రగ్స్ వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నార్కోటిక్ బ్యూరో ఎస్పీ సాయి చైతన్య హెచ్చరించారు. మరోవైపు సంగారెడ్డి జిల్లాలో భారీగా నిషేధిత ఎండీఎంఏ డ్రగ్స్‌ను పోలీసులు పట్టుకున్నారు. దీనిపై సంగారెడ్డి జిల్లా ఎస్పీ రూపేష్ మీడియాతో మాట్లాడుతూ.. టీజీఎన్ఏబీ, సంగారెడ్డి పోలీసుల జాయింట్ ఆపరేషన్ నిర్వహించారని.. సుమారు 70 లక్షల విలువచేసే నిషేధిత ఎండీఎంఏ డ్రగ్స్‌ను పట్టుకున్నారని తెలిపారు. మహమ్మద్ సలీం, ముఖేష్ దుబే అనే ఇద్దరు డ్రగ్ ఫెడ్లర్స్‌ను అరెస్ట్ చేశారన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా కస్టమర్లకు డ్రగ్స్ సప్లై చేయడానికి నిందితులు వచ్చారని.. షేక్ అమీర్ అనే వ్యక్తికి 1000 గ్రాముల డ్రగ్స్‌ను అమ్మేందుకు ప్రయత్నం చేశారన్నారు. పక్కా సమాచారంతో ఇస్నాపూర్ వద్ద నిందితులను అరెస్టు చేశామన్నారు. ఢిల్లీలో ఉంటున్న నైజీరియన్‌లు జెమ్మి జెన్నీ అనే వ్యక్తులు వద్ద నుంచి నిందుతులు డ్రగ్స్ కొనుగోలు చేశారన్నారు. ముంబైకి చెందిన మరో వ్యక్తి రైస్ కాన్ అనే వ్యక్తి కూడా డ్రగ్స్‌ను నగరానికి తీసుకొచ్చి అమ్ముతున్నాడని నేరస్తులు తెలిపారన్నారు. నిందితులు వద్ద నుంచి కిలో ఎండిఎంఏ డ్రగ్స్‌తో పాటు నాలుగు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులపై ఎన్‌డీపీఎస్ ఆక్ట్ కింద కేసు నమోదు చేశామన్నారు. పట్టుబడ్డ నిందితులపై గతంలో డ్రగ్స్ కేసులు ఉన్నాయన్నారు. ప్రజారవాణా మార్గం ద్వారా నిందితులు డ్రగ్స్‌ను హైదరాబాద్‌కు తీసుకువచ్చారని తెలిపారు. ఢిల్లీలో కిలో వెయ్యి రూపాయలకు కొనుగోలు చేసి హైదరాబాద్‌లో అత్యధిక ధరకు అమ్ముతున్నారన్నారు. వినియోగదారులను గుర్తించి వారిని కూడా అదుపులోకి తీసుకుంటామని సంగారెడ్డి జిల్లా ఎస్పీ రూపేష్ స్పష్టంచేశారు.

## ఘనంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జన్మదిన వేడుకలు...

**పాడి కౌశిక్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రంగారావు...**

తెలుగు వెలుగు ప్రతినిధి

హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి జన్మదిన సందర్భంగా మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు శనివారం శేర్లింగంపల్లి నియోజకవర్గ ముఖ్య నాయకులతో కలసి కొండాపూర్ లోని కౌశిక్ రెడ్డి నివాసంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి పూల బొకే అందజేసి ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఘనంగా మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు...

తెలుగు వెలుగు ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం కూకట్ పల్లి లో ఘనంగా నిర్వహించారు. బాలాజీ నగర్ లోని వైయస్సార్ విగ్రహం వద్ద ఎన్టీఆర్ జిల్లా జెసిఎస్ కోఆర్డినేటర్ ఐస్ క్రీమ్ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకలకు మేధావుల ఫోరం అధ్యక్షులు ఈశ్వర్ ప్రసాద్ రెడ్డి, వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి శ్యామల, ఐ టి వింగ్ అధ్యక్షుడు సునీల్ రెడ్డిలు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శ్యామల మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు. అర్హులైన పేద ప్రజలకు సంక్షేమ పథకాలు, రైతులకు అండగా నిలిచి రైతు భరోసాని అందించిన గొప్ప నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని ఆమె అన్నారు. విద్యా వ్యవస్థలో రూపురేఖలు మార్చి విద్యార్థులకు అమ్మ ఒడి, విద్యా దీవెన, ఫీజు రియంబర్స్మెంట్ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలుపరిచిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. కూకట్పల్లి బాలాజీ నగర్ లో ఇంత పెద్ద ఎత్తున అధినేత జన్మదిన వేడుకలు జరుపుకోవడం నిజంగా తనకు ఎంతో గర్వంగా ఉందన్నారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా వైయస్సార్సీపి ట్రేడ్ యూనియన్ ఉపాధ్యక్షుడు పెసర్లంక రమణ, వైఎస్ఆర్సిపి అభిమానులు కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను మున్సిపల్ సిబ్బందితో కలిసి సేకరించిన కార్పొరేటర్ రోజా దేవి

తెలుగు వెలుగు ప్రతినిధి

శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్లోని వీకర్ సెక్షన్ కాలనీ వెంకటేశ్వర్ నగర్ లో ఇందిరమ్మ ఇండ్లు పథకం కొరకు అప్లై చేసుకున్న వారిని గుర్తించడం కోసం సిఓ పాపయ్య గౌడ్ తో కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజాపాలన అని దరఖాస్తుల స్వీకరించడం జరిగిందని తెలిపారు. దానిలో ముఖ్యంగా ఆరు గ్యారెంటీలు 420 అమలు చేస్తామని చెప్పి మహాలక్ష్మి పథకం, గృహలక్ష్మి, ఇందిరమ్మ ఇల్లు, చేయూత, రైతు భరోసా పథకాల కింద అప్లై చేసుకోమని దరఖాస్తులు తీసుకోవడం జరిగిం దన్నారు. ఏదైతే ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా ప్రజాపాలన అప్లికేషన్స్ దారులు అక్కడికి 50మంది వస్తే దాదాపు 30 మంది వరకి ఇందిరమ్మ ఇండ్లు పథకంలో ఆన్లైన్లో ఎంట్రీ లేదని చెప్తా ఉన్నారు. ఇవి 20 మందిలో కూడా వాళ్ళు ఐదు స్కీం లకి అప్లై చేసుకుంటే ఏదో ఒక స్కీం రెండు స్కీములు మాత్రమే ఆన్లైన్లో ఎంటర్ అయ్యి ఉన్నాయి. ఈ విధంగా మా డివిజన్లో అప్లై చేసిన వారిలో 40% కూడా ఎంట్రీ కాలేవు సంవత్సరం అయిపోతా ఉందనీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చి అసలు ఇందిరమ్మ ఇల్లు ఎక్కడ కడుతున్నారు ఎన్ని కడుతున్నారు అన్న క్లారిటీ ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిది అన్నారు. ఇప్పటికే అప్లై చేసిన ఫామ్ లో ఎంట్రీలు చేయక ప్రజలు వార్డ్ ఆఫీస్ చుట్టూ తిరుగుతూ అలాగే మీరు పెట్టిన జ్యోతిరావు పూలే ప్రజా భవన్ కి వెళ్లినా కూడా ఎవరు స్పందించడం లేదని చెప్పి ప్రజలు వాపోతా ఉన్నారు కావున ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గాని మంత్రులు గాని స్పందించి మరి ఎవరైతే ఆన్లైన్ ఎంట్రీ కాలేదు అప్పుడు ఎవరైతే లేనివారు ఉన్నారో వారందరికీ కూడా అవకాశం ఇచ్చి ఈ పథకాలు వాళ్ళందరికి కూడా అందించే విధంగా చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. మీరు కనుక వీలైనంత తొందరగా వీళ్ళకి అవకాశం ఇవ్వకపోతే వీళ్ళు అందరిని తీసుకొని ముఖ్యమంత్రి నివాసం డిప్యూటీ ముఖ్యమంత్రి నివసిస్తున్నటువంటి ప్రజా దర్బార్ కి వెళ్లి ధర్నా చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వేముల ఆంజనేయులు, జగదీష్ గౌడ్, రాజశేఖర్, రమేష్ రావు, బాబు, రవీందర్రావు, నాగార్జున, భారతి చౌదరి, తానారాం, కిషన్ తదితరులు పాల్గొన్నారు.



# రాబిన్ ఊతప్పకు అరెస్ట్ వారెంట్

## పీఎఫ్ అంశంపై మోసానికి పాల్పడినట్లు ఆరోపణలు

**బెంగుళూరు,డిసెంబర్ 21 తెలుగు వెలుగు:**

మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్పకు అరెస్టు వారెంట్ జారీ చేశారు. ఉద్యోగులకు పీఎఫ్ ఇచ్చే అంశంలో అతను మోసానికి పాల్పడినట్లు తేలింది. అతనికి చెందిన బట్టల కంపెనీలో పనిచేస్తున్న ఉద్యోగుల ఖాతాల్లోకి పీఎఫ్ జమ చేయలేదు. అయితే 27వ తేదీ వరకు అతని టైం కల్పించారు. ఒకవేళ 24 లక్షల బకాయి చెల్లించకుంటే అతన్ని అరెస్టు చేసే అవకాశాలు ఉన్నాయి. బెంగుళూరుకు చెందిన సెంటౌరస్ లైఫ్ స్టయిల్ బ్రాండ్స్ కంపెనీలో డైరెక్టర్‌గా ఉన్నాడు. ఆ కంపెనీ సుమారు 24 లక్షలు చెల్లించాల్సి ఉంది. కానీ ఆ డబ్బులు అతను చెల్లించలేదని ప్రాంతీయ పీఎఫ్ కమీషనర్ సదాక్షరి గోపాల్ రెడ్డి తన అరెస్టు వారెంట్‌లో పేర్కొన్నారు. డిసెంబర్ నాలుగవ తేదీన ఆ వారెంట్ జారీ చేశారు. ఉద్యోగులకు చెందిన పీఎఫ్ అమౌంట్‌ను విత్‌డ్రా చేసినట్లు ఊతప్పపై ఆరోపణలు ఉన్నాయి. అయితే అతను ఉద్యోగుల అకౌంట్లలోకి నిధులను డిపాజిట్ చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. పేద కార్మికుల పీఎఫ్ అకౌంట్లను సెటిల్ చేయని ఊతప్పను అరెస్టు చేయాలని లేఖలో కోరారు. భారత జట్టు తరపున 59 అంతర్జాతీయ మ్యాచ్‌లను ఆడాడు. ఐపీఎల్‌లో అతను పాపులర్ ప్లేయర్. ఇంటర్నేషనల్ కెరీర్‌లో ఊతప్ప 1183 రన్స్ చేశాడు. దాంట్లో ఏడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి.




# ఇకముందు బెనిఫిట్ షోలు రద్దు

## టిక్కెట్ల పెంపు ప్రతిపాదనలు ఉపసంహరణ

## రేవతి కుటుంబాన్ని ఆదుకోని అల్లు అర్జున్

## ఆ కుటుంబానికి 25 ఆర్థిక సాయం ప్రకటించిన ప్రభుత్వం

**హైదరాబాద్,డిసెంబర్21తెలుగు వెలుగు:**

సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో మృతి చెందిన రేవతి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.25 లక్షలు అందించనున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అసెంబ్లీలో ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో ఇకపై సినిమా విడుదలకు ముందు రోజు ఎలాంటి బెనిఫిట్ షోలు ఉండవని స్పష్టం చేశారు. అలాంటివాటికి అనుమతులు ఇవ్వబోమని అన్నారు. టికెట్ల రేట్ల పెంపునకూ అనుమతివ్వబోమని పేర్కొన్నారు. తొక్కిసలాట ఘటనలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడి కుటుంబానికి పరిహారం ఇస్తామన్న హామీని అల్లు అర్జున్ నిలబెట్టుకోలేదన్నారు. శ్రీతేజ్ వైద్య చికిత్స కోసం అయ్యే ఖర్చును ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనపై విపక్ష ఎంఐఎం సభ్యుడు అక్బరుద్దీన్ ప్రస్తావించగా సిఎం రేవంత్ తీవ్రంగా స్పందించారు.

# రెండు రోజులపాటు ప్రధాని మోదీ కువైట్ పర్యటన

**న్యూఢిల్లీ, డిసెంబర్ 21 తెలుగు వెలుగు:**

ప్రధాని మోదీ రెండు రోజుల కువైట్ పర్యటనకు వెళ్లారు. భారత్, గల్ఫ్ దేశాల మధ్య శాంతి, భద్రత, స్థిరత్వం ముఖ్యమన్నారు. సిరియాలో అసద్ బాషర్ ప్రభుత్వం నిర్వీర్యం కావడం, గాజాలో ఇజ్రాయిల్ దాడులు పెంచిన నేపథ్యంలో.. ప్రధాని మోదీ గల్ఫ్ పర్యటన చేపట్టడం ఆసక్తిని పెంచింది. కువైట్ టాప్ నేతలతో చర్చలు జరపనున్నామని, రెండు దేశాల మధ్య భాగస్వామ్యాన్ని పెంచుకోనున్నట్లు వెల్లడించారు. సుమారు 43 ఏళ్ల తర్వాత భారత ప్రధాని కువైట్ పర్యటనకు వెళ్తున్నారు. రెండు దేశాల మధ్య ఉన్న చరిత్రాత్మక సంబంధాలను గౌరవిస్తున్నట్లు చెప్పారు. వాణిజ్యం అంశంలో రెండు దేశాల మధ్య బంధం బలంగా ఉందన్నారు.



# హైవేపై 8సార్లు పల్టీలు కొట్టిన కారు

**జైపూర్, డిసెంబర్ 21 తెలుగు వెలుగు:**

హైవేపై వేగంగా వెళ్లిన కారు అదుపుతప్పింది. రోడ్డుపై 8 సార్లు పల్టీలు కొట్టింది. అయితే అదృష్టవశాత్తు ఆ కారులో ప్రయాణించిన ఐదుగురు వ్యక్తులకు చిన్నగాయమైనా కాలేదు. పైగా అక్కడున్న వారిని టీ అడిగారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. రాజస్థాన్‌లోని నాగౌర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శుక్రవారం కొందరు వ్యక్తులు నాగౌర్ నుంచి బికనీర్ వెళ్లేందుకు ఎస్‌యూవీలో ప్రయాణించారు. అయితే హైవేపై వేగంగా వెళ్తున్న ఆ కారు ఒక మలుపు వద్ద అదుపుతప్పింది. డ్రైవర్ స్టీరింగ్‌పై కంట్రోల్ తప్పడంతో ఆ కారు రోడ్డుపై ఎనిమిది సార్లు పల్టీలు కొట్టింది. రహదారి పక్కన ఉన్న కారు షోరూమ్ గేట్‌ను బలంగా ఢీకొట్టి ఆగింది. కాగా, కారు పల్టీలు కొడుతుండగా డ్రైవర్ కిందకు దూకేశాడు. కారులోని మిగతా నలుగురు వ్యక్తులు ప్రమాదం తర్వాత కిందకు దిగారు. అయితే అదృష్టవశాత్తు ఎవరికీ కూడా చిన్న గాయమైనా కాలేదు. ఈ సంఘటన తర్వాత కారు షోరూమ్‌లోకి వెళ్లిన ఆ వ్యక్తులు తమకు టీ ఇవ్వాలని అడిగినట్లు అక్కడున్న ఆ ఏజెన్సీ అధికారి తెలిపారు. కారు ఎనిమిది సార్లు పల్టీలు కొట్టినప్పటికీ అందులో ప్రయాణించిన వ్యక్తులు అద్భుతంగా ప్రమాదం నుంచి తప్పించుకున్నట్లు చెప్పారు. మరోవైపు ఆ ప్రాంతంలోని సీసీటీవీలో రికార్డైన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.





# ఉజ్జయిని మహాకాళేశ్వర దేవాలయంలో విషాదం

**భువనేశ్వర్, డిసెంబర్ 21 తెలుగు వెలుగు:**

మధ్యప్రదేశ్ రాష్ట్రంలో గల ఉజ్జయిని మహాకాళేశ్వర దేవాలయంలో విషాదం చోటు చేసుకుంది. ఆలయంలోని ఫుడ్ సెంటర్ లో గల యంత్రంలో దుపట్టా చిక్కుకుని మహిళ మృతి చెందింది. శనివారం ఉదయం ఈ ఘటన చోటు చేసుకున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. రజనీ ఖత్రీ అనే 30 ఏళ్ల మహిళ శనివారం ఉదయం ఆలయంలోని అన్న క్షేత్రంలోగల వంటగదిలో పనిచేస్తోంది. ఆ సమయంలో ఆమె మెడకు ఉన్న దుపట్టా బంగాళాదుంపలు కట్ చేసే యంత్రంలో చిక్కుకుపోయింది. అనంతరం దుపట్టా ఆమె మెడకు బిగుసుకుపోవడంతో ఊపిరాడక ప్రాణాలు కోల్పోయింది. గమనించిన సిబ్బంది రజనీ ఖత్రీని ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే ఆమె చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. నివేదిక తర్వాత ఆమె మృతికి గల కచ్చితమైన కారణాలు వెల్లడవుతాయని అధికారులు పేర్కొన్నారు.



# మాజీ సీఎం జగన్‌కు సీఎం చంద్రబాబునాయుడు జన్మదినోత్సవ శుభాకాంక్షలు

**అమరావతి,డిసెంబర్ 21 తెలుగు వెలుగు:**

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిపక్షనేత, వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఎప్పుడూ ఆరోగ్యంగా, దీర్ఘాయుషుతో ఉండాలని కోరుకుంటున్నట్లు ట్విటర్‌లో పోస్టు చేశారు. అదేవిధంగా ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ కూడా జగన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. దేవుడు మీకు మంచి ఆరోగ్యం, సంతోషం, దీర్ఘాయుష ఇవ్వాలని, ప్రజాసేవలో సుదీర్ఘకాలం ఉండాలని ఆకాంక్షించారు. వైసీపీకి చెందిన మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు , ప్రముఖ దర్శకుడు రాంగోపాల్‌వర్మ జగన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# కానిస్టేబుల్ ఇంట్లో 40 కేజీల వెండి లభ్యం

**న్యూఢిల్లీ,డిసెంబర్ 21 తెలుగు వెలుగు:**

మధ్యప్రదేశ్‌లోని భూపాల్‌లో భారీగా వెండి స్వాధీనం చేసుకున్నారు. లోకాయుక్త జరిపిన తనిఖీల్లో సుమారు 40 కిలోల వెండి లభ్యమైంది. రవాణా శాఖలో కానిస్టేబుల్‌గా చేసిన వ్యక్తి ఇంట్లో లోకాయుక్త తనిఖీలు చేపట్టింది. అయితే ఆ సెర్చ్‌లో వెండి చిక్కింది. దీంతో పాటు కొంత నగదును కూడా సీజ్ చేశారు.



# ఓట్ల కోసం తాము పనిచేయడంలేదు

## మాకు ఓట్లు వేయని వాళ్ల కోసం కూడా పనిచేస్తాం

## ప్రజా సంక్షేమమే మాకు ముఖ్యం

## ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

**అమరావతి,డిసెంబర్ 21తెలుగు వెలుగు:**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అల్లూరి సీతారామరాజు జిల్లా బల్లగరువులో పర్యటించారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ... పంచాయతీరాజ్ శాఖ తీసుకున్నందుకు తాను ప్రజలకు ఏదైనా చేయగలుగుతున్నాను అంటే అందుకు కారణం ప్రజలు ఓట్లేసి కూటమి ప్రభుత్వాన్ని గెలిపించడమేనని అన్నారు. అధికారంలో ఉండడం వల్లే ప్రజలకు మేలు చేయగలుగుతున్నానని వివరించారు. ఒకటి కాదు, రెండు కాదు... 164 అసెంబ్లీ సీట్లు, 21 ఎంపీ స్థానాలు ఇచ్చారని వ్యాఖ్యానించారు. "ఇందాక పాత్రికేయ సోదరులు అడుగుతున్నారు.... ఈ పార్లమెంటు స్థానం మీ కూటమికి దక్కలేదు కదా అన్నారు. వాళ్లకి నేను ఒకటే చెప్పాను... మాకు ఓట్లు వేయని ప్రజల కోసం కూడా మేం పనిచేస్తాం... మేం ఓట్ల కోసం ఇలా చేయడం లేదు... ప్రజా సంక్షేమమే మాకు ముఖ్యం. ఇక్కడ అభివృద్ధి కార్యక్రమాల కోసం రూ.105 కోట్లు ఖర్చు పెడితే లబ్ధి పొందేది 4,500 మంది గిరిజనులు మాత్రమే... పైగా వాళ్లు మాకు ఓట్లు కూడా వేయలేదు... అభివృద్ధే మాకు ముఖ్యం అని చెప్పడానికి ఇదే నిదర్శనం" అని స్పష్టం చేశారు.



# విరాట్ కోహ్లీకి చెందిన ఓ పబ్‌కు నోటీసులు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 21 తెలుగు వెలుగు:**

టీమ్ ఇండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీకి చెందిన ఓ పబ్‌కు అధికారులు నోటీసులు జారీ చేశారు. బెంగళూరులోని ఎమ్‌జీ రోడ్డులో ఉన్న కోహ్లీకి చెందిన వన్ 8 కమ్యూన్ పబ్ నిర్వాహకులు ఫైర్ సేఫ్టీ ఉల్లంఘనకు పాల్పడినట్లు బెంగళూరు బృహత్ మహానగర పాలిక అధికారులు గుర్తించారు. ఈ మేరకు నోటీసులు జారీ చేశారు. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం సమీపంలోని ఎమ్‌జీ రోడ్డులో గల రత్నం కాంప్లెక్స్‌లో ఆరవ అంతస్తులో ఉన్న ఈ రెస్టారెంట్ అగ్నిమాపక శాఖ నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ సహా ఎలాంటి అనుమతులూ లేకుండానే నిర్వహిస్తున్నారని సామాజిక కార్యకర్త వెంటకేష్ బెంగళూరు సివిల్ బాడీకి ఫిర్యాదు చేశారు. ఫైర్ సేఫ్టీ చర్యలు లేకపోవడం వల్ల ప్రమాదం పొంచి ఉందంటూ ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై విచారణ జరిపిన బీబీఎంపీ అధికారులు.. ఆ ఫిర్యాదు నిజమేనని తేల్చారు. ఈ మేరకు నవంబర్ 29న కోహ్లీకి చెందిన ఆ పబ్‌కు నోటీసులు జారీ చేశారు. అయితే, పబ్ యాజమాన్యం నోటీసులకు స్పందించకపోగా దిద్దుబాటు చర్యలు చేపట్టడంలో విఫలమైంది. దీంతో అధికారులు కోహ్లీ పబ్‌పై మరోసారి చర్యలకు పూనుకున్నారు. ఈ మేరకు తాజాగా నోటీసులు జారీ చేశారు. వారం రోజుల్లోగా ఫైర్ సేఫ్టీకి సంబంధించిన ఎన్‌వోసీని సమర్పించాలని ఆదేశించారు. లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాగా, ఈ ఏడాది జులైలో కోహ్లీ వన్ 8 కమ్యూన్ పబ్‌పై ఎఫ్ఐఆర్ నమోదైన విషయం తెలిసిందే. పబ్ నిర్ణీత సమయానికి మించి తెరిచి అర్ధరాత్రి 1:30 గంటల వరకూ తెరిచి ఉంచడాన్ని గుర్తించిన పోలీసులు కేసు నమోదు చేశారు.





# మద్యం ప్రియులకు లిక్కర్ కంపెనీలు శుభవార్త

## ఏపీలో భారీగా తగ్గిన మద్యం ధరలు

## 11 కంపెనీలు ధరలు తగ్గిస్తూ నిర్ణయం

**అమరావతి,డిసెంబర్ 21తెలుగు వెలుగు:**

ఆంధ్రప్రదేశ్‌లోని మద్యం ప్రియులకు లిక్కర్ కంపెనీలు బ్రహ్మాండమైన శుభవార్త చెప్పాయి. మద్యం బేసిక్ ధరలను గణనీయంగా తగ్గించాయి. ఫలితంగా క్వార్టర్‌పై దాదాపు రూ. 30 తగ్గింది. మొత్తం 11 కంపెనీలు ధరలు తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ప్రభుత్వంలో మాయమైన బ్రాండెడ్ కంపెనీల మద్యం మళ్లీ అందుబాటులోకి వచ్చింది. ఇటీవల ప్రభుత్వం నూతన మద్యం విధానాన్ని ప్రకటించింది. దీంతో కొంత తగ్గిన ధరలు ఇప్పుడు మరింత తగ్గాయి. కంపెనీల నిర్ణయంతో ఆయా తయారీ సంస్థల నుంచి రాష్ట్ర బేవరేజస్ సంస్థ కొనుగోలు చేసే మద్యం ధర తగ్గడంతో ఆ మేరకు వినియోగదారులకు ఊరట కలగనుంది.



# ఆమ్‌ఆద్మీ పార్టీకి భారీ షాక్

## బీజేపీలోకి కీలక నేతలు

**న్యూఢిల్లీ,డిసెంబర్ 21 తెలుగు వెలుగు:**

అసెంబ్లీ ఎన్నికల ముందు దేశ రాజధాని ఢిల్లీలో అధికార ఆమ్ ఆద్మీ పార్టీకి షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన ఇద్దరు కీలక నేతలు బల్బీర్ సింగ్, సుఖ్‌బీర్ దలాల్ రాజీనామా చేసి బీజేపీలో చేరారు. ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ, పార్టీ జనరల్ సెక్రెటరీ ఆశీశ్ సూద్, కేంద్ర మంత్రి హర్ష మల్హోత్ర సమక్షంలో ఆ ఇద్దరు బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. బల్బీర్ సింగ్ ఏకంగా ఆరు పర్యాయాలు ఢిల్లీ సిక్ గురుద్వారా మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యుడిగా పనిచేశారు. బీజేపీ ప్రభుత్వం తన సూచనను పరిగణలోకి తీసుకోవడం లేదని, ఢిల్లీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే స్కూళ్లలో పంజాబీ టీచర్‌లను నియమించడం లేదని ఆయన ఆరోపించారు. ఢిల్లీ సర్కారు ఏ పనీ సరిగా చేయడం లేదని సుఖ్‌బీర్ దలాల్ విమర్శించారు. కాగా, ఢిల్లీలో వచ్చే ఫిబ్రవరిలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఆమ్ ఆద్మీ పార్టీ ఇప్పటికే అన్ని స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. బీజేపీ కూడా త్వరలో తమ జాబితాను వెల్లడించే అవకాశం ఉంది. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్ న్యూఢిల్లీ నుంచి, ముఖ్యమంత్రి అతిషి కల్కాజీ నుంచి, మంత్రులు సౌరభ్ భరద్వాజ్ గ్రేటర్ కైలాస్ నుంచి, గోపాల్ రాయ్ బాబర్‌పూర్ నుంచి బరిలో దిగనున్నారు.



# టెక్నాలజీ బంధాలను దూరం చేస్తోందా?

**తెలుగు వెలుగు ప్రతినిధి**

టెక్నాలజీ బంధాలను బలోపేతం చేస్తోందా, మనుషులను దూరం చేస్తోందా అనేది మిలియన్ డాలర్ ప్రశ్న. ఆధునిక టెక్నాలజీ ప్రపంచాన్ని అరచేతిలో పెట్టేస్తోంది. కానీ, మన చిన్న ప్రపంచాన్ని మాత్రం కొన్ని మైళ్ల దూరానికి తీసుకుపోతోంది. మునపటి తరానికి ప్రస్తుత తరానికి ఆలోచనలు, ఆచరణలో చాలా తేడా వుంది. దీనికి ప్రధాన కారణం టెక్నాలజీ అని చెప్పవచ్చు. తరానికి తరానికి మధ్య ఈ తేడా ఉండటం సహజమే కానీ. కానీ ఈ సహస్రాబ్ది జనరేషన్ స్పీడ్ మామూలుగా లేదు. పాతిక, ముప్పయ్ ఏళ్ల క్రితం మొబైల్ ఫోన్లు లేవు, స్కూలు, కాలేజీ నుంచి ఇంటికి వచ్చి అమ్మా నాన్నలతోనే గడిపేవారు. ఇప్పటిలా ఇంట్లో వేర్వేరు గదులు లేవు. హాల్‌లోనే చదువులు ఉండేవి. పిల్లలు రహస్యంగా ఏ పని చేయాలన్నా కష్టంగానే ఉండేది. తల్లిదండ్రులు, ఇంట్లో పెద్దవాళ్లు ఓ కంట కనిపెట్టేవారు. పిల్లలు తల్లిదండ్రుల మాటకు చాలా విలువ ఇచ్చేవాళ్లు. కానీ ఇప్పుడు, 13, 14 ఏళ్లకే పిల్లల చేతికి మొబైల్ ఫోన్ వస్తోంది. స్కూలులో పాఠాలు నేర్చుకోవడానికి, రీసెర్చ్‌కి మొబైల్ ఫోన్ లేకపోతే ఎలా అని అడగడంతో, తోటి పిల్లల దగ్గర ఎక్కడ తక్కువైపోతారో, చదువులో ఎక్కడ వెనకబడిపోతారో అనే భయంతో తల్లిదండ్రులు పిల్లల చేతిలో స్మార్ట్ ఫోన్ పెట్టక తప్పట్లేదు. మొబైల్ చేతిలోకొచ్చాక వాళ్ల స్నేహాలు ఎవరితో ఎలా ఉంటున్నాయో అంచనా వేయలేరు. సైబర్ నేరాలు, సైబర్ మోసాలు, ఆడపిల్లలను మోసం చేయడం, అపరిచితులతో స్నేహాలు, డేటింగ్ ఇవన్నీ మొబైల్ ఫోన్ల వల్ల పెరుగుతున్నాయి. టెక్నాలజీ చేతుల్లోకి రాగానే, ప్రపంచం చేతుల్లోకి వచ్చేసింది. గత తరంలో పిల్లలు తమకు తెలియని విషయాల గురించి పెద్దవాళ్లను ప్రశ్నలు అడిగేవారు. ఇప్పుడు గూగుల్ తల్లిని అడుగుతున్నారు. ఫోన్లు, టీవీలు పిల్లలకు ఫ్రెండ్స్‌గా మారిపోయాయి. ఇంటికి చుట్టాలు, స్నేహితులు వస్తే, వాళ్లతో గడపడానికి, కనీసం ఐదు నిమిషాలు పలకరించేందుకు కూడా ఈ తరం పిల్లలకు ఓపిక ఉండటం లేదు. అవతలి వ్యక్తులు మాట్లాడుతుంటే, వీళ్లు ఫోన్లు చూసుకుంటూ, ఇంటికొచ్చిన వారి పట్ల నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారు. ఇది పేరెంట్స్ పెంపకం తప్పో, టెక్నాలజీ తప్పో అర్థం కాని పరిస్థితి. ఇక, ఇంట్లో అందరూ కలిసి భోజనం చేసే సంస్కృతి ఎప్పుడో పోయింది. దీంతో, కుటుంబ సభ్యుల మధ్య మాటలే కరువయ్యాయి. డబ్బులు కావాలంటే మాత్రం ప్రేమగా ఓ ఐదు నిమిషాలు మాట్లాడతారు. ప్రతి బంధాన్నీ ఓ డీల్‌లా చూడటం అలవాటైపోయింది. మానవ సంబంధాలు యాంత్రికంగా మారిపోయాయి. అసాధారణ ప్రవర్తనను ఈ జనరేషన్ సాధారణం చేశారు. ఐతే, ఈ తరం వారు దీర్ఘ కాలంలో ఒత్తిడికి, అసహనానికి లోనయ్యే అవకాశాలు



ఎక్కువగా కనిపిస్తున్నాయి. క్షణకాలపు ఆకర్షణలో ఏర్పడే పరిచయాలకు శాశ్వతత్వం ఉండదు. ఆన్‌లైన్ చాట్‌లు, కొన్ని రోజులు గడిపిన తర్వాత గొడవలు సాధారణం అయ్యాయి. సైబర్ సైకాలజీ, బిహేవియర్ అండ్ సోషల్ నెట్ వర్కింగ్‌లో ప్రచురితమైన ఒక అధ్యయనంలో ఆన్‌లైన్‌లో కలిసిన జంటల సంబంధాలు ఆఫ్‌లైన్‌లో కలిసిన వారి కంటే భిన్నంగా ఎలా ఉంటాయనే అంశాలను పరిశీలించింది. ఈ అధ్యయనంలో ఆన్‌లైన్ డేటింగ్‌లో ఏర్పడే సంబంధాలు విఫలమవుతాయని, బలహీనంగా ఉంటాయని చెప్పడం తప్పు అని అధ్యయనకారులు పేర్కొన్నారు. నేటి యువత సంబంధాలను ఏర్పరచుకోవడంలో, నిర్వహించడంలో టెక్నాలజీ కీలకమైన మార్పులు తీసుకువచ్చింది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ లాంటి సోషల్ మీడియా ఎ÷-లాట్ ఫారాలు వాట్సాప్, సిగ్నల్ లాంటి మెసేజింగ్ అప్లికేషన్లు తక్షణ కనెక్టివిటీని అందిస్తున్నాయి. దూరంతో సంబంధం లేకుండా సులువుగా కమ్యూనికేట్ చేయడానికి, కొత్త స్నేహాలను ఏర్పరచుకోవడానికి సహాయపడుతున్నాయి. మరోవైపు ఈ కనెక్టివిటీని అధికంగా ఉపయోగించడం నిజమైన బంధాలకు ఆటంకంగా మారవచ్చు. ఒంటరితనం, అసంతృప్తికి కారణం కావచ్చు. మితిమీరిన స్క్రీన్ టైం వంటి అంశాలు ముఖాముఖి సంబంధాలను తగ్గిస్తాయి. దీనివల్ల సోషల్ స్కిల్స్, ఎమోషనల్ స్కిల్స్ మందగించవచ్చు. కాబట్టి, టెక్నాలజీని బ్యాలెన్స్‌గా వాడుకోవాలని యువత గుర్తించాలని అంటున్నారు సైకాలజిస్టులు.

## శాసన సభ పదినిమిషాల ఆలష్యాన్ని తప్పుబట్టిన హరీశ్‌రావు

### గత ప్రభుత్వంలో ఏనాడూ ఇలా జరగలేదు

**హైదరాబాద్,డిసెంబర్ 21 తెలుగు వెలుగు:**

గత ప్రభుత్వం హయాంలో ఏనాడూ శాసన సమావేశాలు ఆలస్యంగా ప్రారంభం కాలేదని, ప్రజాప్రతినిధులే సభా నిబంధనలు పాటించకుంటే ఎలా అని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సభ ప్రారంభమైన వెంటనే స్పీకర్ అనుమతితో మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మాట్లాడారు. సమయం 10:10 కావొచ్చింది. ఈ సెషన్‌లో ఏ ఒక్క రోజు కూడా అసెంబ్లీ పది అంటే పది గంటలకు ప్రారంభం కాలేదు. మీరు లాస్ట్ సెషన్ చూడండి.. పదేండ్లు సభ నడిపితే.. పది అంటే పది గంటలకు కచ్చితంగా ఠంచన్‌గా సభ నడిపాం. సభ సమయ పాలన పాటించడం ముఖ్యం. ప్రతి రోజు ఈ సెషన్‌లో 5, 10, 15 నిమిషాలు ఆలస్యంగా సభ ప్రారంభం కావడం కరెక్ట్ కాదు. సభ అందరికీ ఆదర్శంగా ఉండాలి. మనమే ఇలా ఆలస్యంగా నడపడం కరెక్ట్ కాదని మనవి చేస్తున్నానని హరీశ్‌రావు పేర్కొన్నారు. అనంతరం స్పీకర్ అనుమతితో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు రైతు భరోసాపై స్వల్పకాలిక చర్చ ప్రారంభించారు. రైతు భరోసా విధివిధానాలపై సూచనలు ఇవ్వాలని మంత్రి తుమ్మల సభ్యులను కోరారు. సంక్రాంతి పండుగ నాటికి రైతు భరోసాపై విధివిధానాలను ఖరారు చేసి, ఆ తర్వాత రైతు భరోసా చెల్లింపులు చేస్తామని మంత్రి ప్రకటించారు.



## స్వీట్ షాపులోకి దూసుకెళ్లిన డీసీఎం వ్యాన్

### ముగ్గురు మృతి

**నల్లగొండ, డిసెంబర్ 21 తెలుగు వెలుగు:**

నల్లగొండ జిల్లా దేవరకొండలో రోడ్డు ప్రమాదం జరిగింది. శనివారం తెల్లవారుజామున దేవరకొండ శివార్లలోని పెద్ద దర్గా వద్ద వేగంగా దూసుకొచ్చిన డీసీఎం అదుపుతప్పి స్వీట్ షాప్‌లోకి దూసుకెళ్లింది. దీంతో ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను దేవరకొండ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతులను అబ్దుల్ ఖాదర్, హాజీ, నబీనగా గుర్తించారు. అతివేగం, డ్రైవర్ నిద్రమత్తే ప్రమాదానికి కారణంగా తెలుస్తున్నది. కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.సత్యసాయి జిల్లాలో..ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీ సత్యసాయి జిల్లాలో శనివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే నలుగురు ప్రాణాలు కోల్పోగా, మరో పది మంది తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. గుడిబండ, అమరాపురం మండలాలకు చెందిన 14 మంది మినీ వ్యాన్‌లో ఇటీవలే తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లారు. మళ్లీ తమ స్వగ్రామాలకు తిరిగి వస్తున్న క్రమంలో శనివారం తెల్లవారుజామున.. మడకశిర మండలం బుళ్లసముద్రం వద్ద ఆగి ఉన్న లారీని వారి వాహనం ఢీకొట్టింది. దీంతో మినీ వ్యాన్‌లో ప్రయాణిస్తున్న 14 మందిలో నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మరో 10 మంది తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. క్షతగాత్రులను బెంగళూరులోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. మృతుల నివాసాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. క్షతగాత్రుల కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. క్షతగాత్రుల్లో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.




## మర్రి జనార్దన్‌రెడ్డి ఇంట్లో విషాదం

**నాగర్‌కర్నూల్, డిసెంబర్ 21 తెలుగు వెలుగు:**

నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ఇంట్లో విషాదం నెలకొన్నది. ఆయన తండ్రి మర్రి జంగిరెడ్డి (80) తుది శ్వాస విడిచారు. గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన జూబ్లీహిల్స్‌లోని అపోలో దవాఖానలో చికిత్స పొందుతున్నారు. పరిస్థితి విషమించడంతో శనివారం తెల్లవారుజామున మృతిచెందారు. దీంతో ఆయన భౌతికకాయాన్ని హైదరాబాద్ నుంచి వారి స్వగ్రామం తిమ్మాజీపేట మండలం నేరేళ్లపల్లికి తీసువెళ్లనున్నారు. మధ్యాహ్నం 2 గంటల తర్వాత అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు.



## ఉన్నత విద్యామండలి ఛైర్మన్‌గా మధుమూర్తి

**అమరావతి,డిసెంబర్21తెలుగు వెలుగు:**

ఏపీ ఉన్నత విద్యామండలి ఛైర్మన్‌గా మధుమూర్తి నియమితులు అయ్యారు. ఆయనను నియమించినట్లు విద్యా శాఖ కార్యదర్శి కోన శశిధర్ ఉత్తర్వులు జారీ చేశారు. మూడేళ్లపాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. ప్రస్తుతం వరంగల్ నిట్ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ సభ్యుడిగా ప్రొఫెసర్ మధుమూర్తి ఉన్నారు. ప్రభుత్వం ఆయన సేవలను గుర్తించి ఉన్నత విద్యామండలికి ఛైర్మన్‌గా నియమించింది.



## జగన్ కటౌట్ చూసినా బయపడుతున్న కూటమి నాయకులు

### ఈవీఎంల వల్లే కూటమి గెలుపు : మాజీ మంత్రి రోజా

**అమరావతి,డిసెంబర్ 21 తెలుగు వెలుగు:**

ఇన్నాళ్లు జగన్‌మోహన్ రెడ్డిని చూస్తే భయపడ్డారు.. ఇప్పుడు జగన్ మోహన్ రెడ్డి కటౌట్ చూసినా కూడా కూటమి నాయకులకు భయం పట్టుకుంటుందని మాజీ మంత్రి ఆర్కే రోజా వ్యాఖ్యానించారు. అధికారులను అడ్డం పెట్టుకుని మరీ జగన్ బర్త్ డే వేడుకలను అడ్డుకుంటున్నారని విమర్శించారు. తిరుపతి నియోజకవర్గంలో శనివారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో రోజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోజా మాట్లాడుతూ.. ఈవీఎంలను మేనేజ్ చేయడం వల్లే కూటమి నేతలు గెలిచారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వంపై నెల రోజుల్లోనే ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని రోజా ఆరోపించారు. జగన్ అన్న నాయకత్వంలో ఆయనకు తోడుగా, అండగా ప్రజల పక్షాన పోరాటం చేద్దామని వైసీపీ నాయకులు, కార్యకర్తలకు ఆమె పిలుపునిచ్చారు. అబద్ధపు హామీలతో కూటమి అధికారంలోకి వచ్చిందని అన్నారు. జగన్ మళ్లీ ముఖ్యమంత్రి ఎప్పుడు అవుతారా అని ప్రజలు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. తనపై కూటమి నాయకులు చేస్తున్న అవినీతి ఆరోపణలపైనా రోజా స్పందించారు. తాను అవినీతి చేసినట్లు నిరూపించాలని కూటమి నాయకులకు సవాలు విసిరారు. ఫైల్స్ అన్నీ మీ దగ్గరే ఉన్నాయి కదా.. నేను చేసిన తప్పు ఏంటో నిరూపించండని అన్నారు. వైసీపీ నాయకుల ఆస్తులను కూలదోచినా, వేధించినా.. వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తామని హెచ్చరించారు.



## అరబిష్ భాషలో రామాయణం, మహాభారతం

### కువైట్‌లో బుక్ రిలీజ్

**న్యూఢిల్లీ,డిసెంబర్ 21 తెలుగు వెలుగు:**

భారతీయ ఇతిహాస గ్రంథాలు రామాయణం, మహాభారతం పుస్తకాలను అరబిష్ భాషలో తర్జుమా చేశారు. ఆ ట్రాన్స్‌లేట్ చేసిన పుస్తకాలను కువైట్‌లో ఇవాళ ప్రచురణకర్తలు ప్రదర్శించారు. ప్రధాని మోదీ కువైట్‌లో పర్యటిస్తున్న నేపథ్యంలో.. ఆ రెండు బుక్స్‌ను పబ్లిషర్స్ మీడియాకు ప్రజెంట్ చేశారు. రామాయణం, మహాభారత గ్రంథాలను అరబిక్ భాషలో రాసేందుకు రెండు ఏళ్లు పట్టినట్లు బుక్ పబ్లిషర్స్ పేర్కొన్నారు. రెండు పుస్తకాల నుంచి భారతీయ సంస్కృతిని అర్థం చేసుకున్నట్లు ట్రాన్స్‌లేటర్ తెలిపారు.



## రైతుబంధుపై అసత్య ప్రచారాలు

### రైతులు పచ్చబడుతుంటే.. కొందరి కళ్లు ఎర్రబారుతున్నయ్ :

### మాజీ మంత్రి కేటీఆర్

**హైదరాబాద్,డిసెంబర్ 21 తెలుగు వెలుగు:**

రైతులు సంతోషంగా ఉండటం ప్రస్తుత ప్రభుత్వానికి ఇష్టం లేదని, రైతుబంధుపై అబద్ధాలు ప్రచారం చేశారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రైతు పచ్చబడితే కొందరికి కళ్లు ఎర్రబడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నదాత బాగుపడితే కొందరు ఓర్వలేకపోయారని మండిపడ్డారు. వందల ఎకరాలున్న రైతులకు, పెద్ద రైతులకు పెట్టుబడి సాయం ఇచ్చామని దుష్ప్రచారం చేశారన్నారు. అసెంబ్లీలో రైతుభరోసాపై స్వల్పకాలిక చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ బుడుగు, బలహీన వర్గాల రాష్ట్రం. నూటికి 95 శాతం మంది చిన్న సన్నకారు రైతులే ఉన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం తెలంగాణలో 91.33 శాతం మంది లబ్ధిదారులు 5 ఎకరాలు అంతకంటే తక్కువ ఉన్నవారే ఉన్నారు. 7.28 శాతం మంది 5 నుంచి 10 ఎకరాల మధ్య ఉన్నవారు ఉన్నారని, పదెకరాల పైన ఉన్నవారు కేవలం 1.39 శాతమని, 25 ఎకరాలున్నవారు 0.9 శాతం అని చెప్పారు. రూ.72 వేల కోట్ల రైతుబంధులో పెద్ద రైతులకు ఇచ్చింది 1.39 శాతం మాత్రమేనని వెల్లడించారు. 80 శాతం మంది లబ్ధిదారులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఉన్నారు. అందులో బీసీలు 54 శాతం, ఎస్సీలు 13 శాతం, ఎస్టీలు 13 శాతం ఉన్నారు. 70 శాతం రైతుబంధు పైసలు ఎస్సీ, ఎస్టీ, బీసీ రైతుల ఖాతాల్లో పడ్డాయన్నారు. 4.5 లక్షల ఎకరాల ఆర్వోఎఫ్ఆర్ భూములను గిరిజనులకు ఇచ్చామని, ఆ భూముల్లో ఒక్క పంట మాత్రమే పండుతుందని, వారికిచ్చే పంటసాయంలో కోత పెట్టొద్దని సూచించారు. మట్టిని నమ్ముకున్న రైతుకు ఎంత చేసినా, ఎంతిచ్చినా తక్కువనన్నారు. కానీ అన్నదాత విషయంలో కోతలు పెడుదామనుకుంటున్నారని చెప్పారు. రైతుకు చేసే సాయాన్ని దానధర్మంగా చూసే ప్రయత్నం చేస్తున్నారు. రైతు భరోసాను భారంగా చూడొద్దన్నారు. బాధ్యతగా చూడాలన్నారు. రాష్ట్రంలో 47 శాతం మందికి వ్యవసాయం ప్రత్యక్షంగా ఉపాధి కల్పిస్తున్నదని, పరోక్షంగా కలుపుకుంటే 65 శాతం మంది వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలపై ఆధారపడి ఉన్నారు. పరిశ్రమలకేమో పెద్దపెద్ద ప్రోత్సాహకాలు ఇస్తున్నామని, రైతుల విషయానికి వచ్చేసరికి కటింగులు పెట్టేందుకు చూడటం మంచిదికాదన్నారు.



## కార్గిల్‌లో చొరబాట్లు గుర్తించిన గొర్రెల కాపరి

### పాక్ సైన్యానికి గుర్తించి ఆర్మీకి ఉప్పందించిన దేశభక్తుడు

### హఠాన్మరణం చెందిన తాషి నామ్‌గ్యాల్

**శ్రీనగర్,డిసెంబర్21తెలుగు వెలుగు:**

కార్గిల్ యుద్ధానికి కారణమైన పాక్ చొరబాట్లను గుర్తించిన ఓ సామాన్య గొర్రెల కాపరి మృతి చెందాడు. సరిగ్గా పాతికేళ్ల క్రితం భారత్, పాకిస్థాన్ మధ్య భీకర యుద్ధం జరిగిన సంగతి తెలిసిందే. 1999లో జమ్మూకశ్మీర్‌లోని కార్గిల్ ఆక్రమణ కోసం పాక్ పన్నిన కుట్రను భారత సైన్యం భగ్నం చేసింది. మన దేశంలోకి చొచ్చుకొచ్చిన పాక్ బలగాలను చిత్తుగా ఓడించి తరిమికొట్టింది. ఈ యుద్ధంలో శత్రువుల చొరబాటును ముందుగా పసిగట్టి మన జవాన్లను అప్రమత్తం చేసిన సామాన్య గొర్రెల కాపారి తాషి నామ్‌గ్యాల్ కన్నుమూశారు. ఈ విషయాన్ని లేహ్‌లోని ఫైర్ అండ్ ఫ్యూరీ కార్ప్స్ వెల్లడించింది. 58 ఏళ్ల తాషి నామ్‌గ్యాల్ లద్దాఖ్‌లోని ఆర్యన్ వ్యాలీలో హఠాన్మరణం చెందినట్లు తెలిపింది. ఆయన మృతికి గల కారణాలు తెలియరాలేదు. ఈ ఏడాది ఆరంభంలో కార్గిల్ విజయ్ దివస్‌కు 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ద్రాస్‌లో నిర్వహించిన వేడుకలకు తాషి హాజరయ్యారు. ఆయన మృతిపై సైన్యం దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. 'ఓ దేశ భక్తుడిని కోల్పోయాం. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలి. 1999 ఆపరేషన్ విజయ్ సమయంలో ఆయన అందించిన సహకారం చరిత్ర పుటల్లో సువర్ణాక్షరాలతో లిఖించి ఉంటుంది. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం' అన్ని ÷ర్ అండ్ ఫ్యూరీ కార్ప్స్ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. 1999 మే 3వ తేదీన తాషి నామ్‌గ్యాల్ గొర్రెలు కాస్తుండగా ఓ గొర్రె తప్పిపోయింది. దాన్ని వెతుక్కుంటూ వెళ్లగా బటాలిక్ పర్వత ప్రాంతాల్లో చొరబాటుదారులు కన్పించారు. దీంతో వెంటనే ఆయన భారత సైన్యానికి ఉప్పందించారు. దీంతో అసలు వాళ్ళెవరో తెలుసుకొనేందుకు భారత్ సైన్యం కెప్టెన్ సౌరభ్ కాలియా నేతృత్వంలోని ఓ పెట్రోలింగ్ పార్టీని మే5న అక్కడికి పంపింది. ఆ తర్వాత వేర్వేరు మార్గాల నుంచి ఆక్రమణదారులకు సమాచారం అందడం మొదలైంది. తొలుత భారత సైన్యం వారిని ఉగ్రవాదులుగా భావించింది. కానీ, వారు వాడుతున్న ఆయుధాలు, పోరాడుతున్న తీరు చూసి పాక్ సైనికులేనని ధ్రువీకరించుకున్నారు. అలా యుద్ధం మొదలైంది. కొన్ని నెలల పాటు కొనసాగిన ఈ యుద్ధంలో దాయాది చిత్తుగా ఓడిపోయింది. జులై 26న పాక్ సైన్యాన్ని తరిమికొట్టినట్లు ఇండియన్ ఆర్మీ ప్రకటించింది. దీంతో ఆ రోజును కార్గిల్ విజయ్ దివస్‌గా చేసుకుంటున్నాం.

